



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 27 నవంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 36

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల పౌర్ణమి మ.2.10, కృత్తిక మ.1.49 వర్జ్యం. తె.5.52 నుంచి రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.08 నుంచి 12.53 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

# ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

- ఉగ్రవాదం అణచివేతకు ఏమాత్రం వెనుకాడడం లేదు
- మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ
- విదేశాల్లో పెళ్లిళ్ల ట్రెండ్‌పై మోడీ ఆవేదన
- భారత్‌లోనే పెళ్లి వేడుకలు జరుపుకోవాలి
- దేశంలోని సొమ్ము పరాయి ప్రాంతానికి వెళ్లరాదు
- పెళ్లి షాపింగ్ సమయంలో దేశవాళీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలి ప్రధాని మోడీ పిలుపు

*ముంబయి ఉగ్ర వాడి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తన 'మన్ కీ బాత్'లో ఉగ్రవాదం గురించి ప్రస్తావించారు. ఇదే రోజు (నవంబర్ 26న) భారత్ అత్యంత కిరాతక దాడి ఎదుర్కొన్నదని, కాని ఆ మారణకాండ ప్రభావం నుంచి దేశం కోలుకున్నదంటే అది దేశ సత్తాకు నిదర్శనమని మోడీ పేర్కొన్నారు. దేశం ధైర్యంగా 'ఉగ్రవానాన్ని అణచివేస్తోంది' అని ప్రధాని మోడీ చెప్పారు. ముంబయి దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మోడీ శ్రద్ధాంజలి ఘటించారు. దేశం ఆ సాహస అమరవీరులను స్మరించుకుంటున్నదని ఆయన చెప్పారు. నవంబర్ 26 మరొక కారణంగా కూడా ముఖ్యమైనదని, 1949లో రాజ్యాంగ సభ ఇదే రోజు భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. '2015లో బిఆర్ అంబేద్కర్ 125వ జయంతిని మనం జరుపుకుంటున్నప్పుడు నవంబర్ 26ను రాజ్యాంగా దినోత్సవంగా పాటించాలనే ఆలోచన వచ్చిందని నాకు గుర్తు.*



6లో

## బీఆర్ఎస్, బీజేపీ అబద్ధపు ప్రచారం



6లో

- కర్నాటకలో కాంగ్రెస్ హామీలు, కురిసిన ఓట్ల వర్షం
- అదే ఫార్ములా తెలంగాణలోనూ పని చేస్తుందని భావిస్తున్న కాంగ్రెస్ నేతలు
- ఇప్పటి వరకు హామీలు అమలు చేయడం లేదంటున్న బీఆర్ఎస్ నేతలు

# పదేళ్ల కష్టం నిష్ఫలం



3లో

- కాంగ్రెస్‌కు ఓటేస్తే నా శ్రమ వృథా
- భారత రాష్ట్ర సమితికి పట్టం కట్టండి
- చీడ పురుగులకు బుద్ధి చెప్పండి
- ఇందిరమ్మ రాజ్యంలో జనం కడగండ్లు
- కళ్ల ముందే మా అభివృద్ధి
- తెలంగాణపై ఎంతో చిత్తశుద్ధి
- మేముండగా అండగా- ఆ పార్టీలు ఎందుకు దండగ
- ఒక దిక్కు కాంగ్రెస్ - మరొక దిక్కు బిజెపిల సతాయింపు
- ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్

## తెలంగాణ భవిష్యత్తు
# నిర్ణయించే ఎన్నికలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు భూకబ్జాలకు పాల్పడ్డారు
- ప్రజాప్రతినిధులు ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే పార్టీ విధానంగా మారింది
- కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చింది
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఢిల్లీకి పయనమైన
# టీడీపీ అధినేత

- చంద్రబాబు కేసులు వాదిస్తున్న సుప్రీం న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా
- లూథ్రా ఇంట పెళ్లి బాజాలు
- ఢిల్లీలో తనయుడి వివాహం
- నేడు పెళ్లి రిసెప్షన్
- హాజరుకానున్న చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి



2లో

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీ వెళ్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది సిదార్థ లూథ్రా కుమారుని వివాహం ఆదివారం, రిసెప్షన్ సోమవారం జరగనుంది.

## భారత రాజ్యాంగం
# సజీవ పత్రం




2లో

- 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా గవర్నర్
- రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలు, అవసరాలను ప్రతిబింబించే పత్రం

## జనసేనను తెలంగాణలో
# పటిష్టం చేస్తాం



3లో

- జన్మనిచ్చిన భరతమాతకు జేజేలు
- నిజాంతో పోరాటం చేసిన శోయబ్ ఉల్లాఖాన్ ఆదర్శం
- ఎందరో తెలంగాణ అమరవీరుల తల్లులకు సలాం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

## అంతా ఇంతే!




జగన్‌ను అరెస్ట్ చేయించడానికా సార్

# నేటి నుండి లోకేష్ యువగళం

## పాదలాడ నుంచే తిరిగి ప్రారంభం

- తాత్కాలిక విరామం
- పి.గన్నవరంలో గెయిల్, ఓఎన్‌జీసీ బాధితులతో ముఖాముఖి
- ఏర్పాట్లు చేస్తున్న టీడీపి శ్రేణులు
- స్కిల్ కేసులో చంద్రబాబు విడుదల
- టీడీపీ కార్యకలాపాల్లో జోరు
- పాదయాత్ర పునఃప్రారంభానికి సర్వం సిద్ధం

*టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సోమవారం ఉదయం 10.19 గంటలకు పునఃప్రారంభం కానుంది. పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించిన పొదలాడ నుంచే తిరిగి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం తాటిపాక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పి.గన్నవరంలో గెయిల్, ఓఎన్‌జీసీ బాధితులతో ముఖాముఖి నిర్వహిస్తారు. మామిడికుదురులో స్థానికులతో భేటీ అవుతారు. సోమవారం దాదాపు 16 కిలోమీటర్ల మేర లోకేశ్ పాదయాత్ర సాగనుంది. పాదయాత్ర కోసం ఇప్పటికే టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి.*



2లో

## రాజ్యాంగ ఫలాలు పేదలకు
# అందడం లేదు



2లో

- ఖాళీగా ఉన్న 50 వేల ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ ఏదీ?
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

సూర్య
విజయవాడ
సోమవారం
27 నవంబర్ 2023


# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశ చరిత్రలో అణగారిన వర్గాలను ముందుకు తీసుకు రావడంలో రాజ్యాంగం ప్రధాన పాత్ర వహించింది. భారతదేశంలో ప్రజాస్వామ్యం విరాజిల్లుతుందంటే దానికి అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే ప్రధాన కారణం. ప్రపంచ దేశాలలో భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తిప్రతిష్టలు పొందగలిగిందంటే రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు కీలకభూమిక పోషిస్తున్నాయి అని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి మేరుగ నాగార్జున అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి మేరుగ నాగార్జున, శాసన మండలిలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి తోపాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్ రెడ్డి,పార్టీ అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్, ఎస్సి కార్పోరేషన్ ఛైర్మన్ కనకారావు మాదిగ, ఎస్సి కమీషన్ సభ్యుడు కాలే వుల్లారావు, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, దివ్యాం గుల కార్పోరేషన్ ఛైర్మన్ ముంతాజ్ పఠాన్, దివ్యాంగుల విభాగం పార్టీ అధ్యక్షుడు బందెల కిరణ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లా డుతూ నేడు ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగంలో ఏవైతే సూచించారో వాటిని తూచతప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ముఖ్య మంత్రి వైయస్ జగన్ అన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని రూపుమాపి సమానత్వం అందరికి సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో జగన్ పనిచేస్తున్నారన్నారు.

# రాజ్యాంగ ఫలాలు
# పేదలకు అందడం లేదు



- ఖాళీగా ఉన్న 50 వేల ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ ఏదీ?
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజ్యాంగం ద్వారా డా. అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు రాష్ట్రంలో పేదలకు అందడం లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. రాజ్యాంగం ఎంత చెడ్డదైనా పాలకుడు మంచివాడైతే అది మంచి ఫలితాలు ఇస్తుంది. రాజ్యాంగం ఎంతమంచిదైనా పాలకుడు చెడ్డవాడైతే అది చెడ్డ ఫలితాలు ఇస్తుందని డా. అంబేద్కర్ చెప్పారు. ఈ మాట వింటుంటే జగన్ మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గులు ఉంటారని నాడే అంబేద్కర్ ఊహించారు. దేశంలోని ప్రతీ వ్యక్తి కుల, మత బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల కల్పించాలని నాడు అంబేద్కర్ తలచారు. నాడు అంబేద్కర్ కలలు కన్న రాజ్యాంగ ఫలాలు నేడు రాష్ట్రంలో కాలరాయబడు తున్నాయని, దళిత-గిరిజనులపై దాడులు అరికట్టాలని నాడు తెలుగుదేశం ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమీషన్ ఏర్పాటు చేసి అనేక రక్షణ చర్యలకు చట్టాలు తీసుకొచ్చిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో పేదలకు అంబేద్కర్ ఫలాలు అందకపోవడమే కాకుండా వారిపై దుర్మార్గమైన దమనకాండ కొనసాగుతున్నది. వైసీపీ పాలనలో 28 మంది ఎస్సీలను పొట్టన పెట్టుకున్నారు. భారత రాజ్యాంగం రాష్ట్రంలో అమలు జరగాలంటే హరిజన, గిరిజన, బడుగు వర్గాలు ఈ రాష్ట్రంలో తలెత్తుకు తిరగాలంటే జగన్ మోహన్ రెడ్డిని అధికారం నుంచి దింపాలి. తెలుగుదేశం పార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను త్రికరణశుద్ధిగా అమలు చేస్తే దాన్ని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. జగన్ రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం దళితులు ఇచ్చిన భూములను సైతం జగన్ రెడ్డి లాక్కున్నాడు. రాజ్యాంగం ప్రసాదించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలంటే పేదల పార్టీయైన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

***ప్రపంచ దేశాల్లన్నింటిలో భారత రాజ్యాంగం అత్యుత్తమమైనది : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య***

డా. అంబేద్కర్ అన్ని దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రపంచ దేశాల్లోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని దేశానికి ఇచ్చారు. అటువంటి రాజ్యాంగానికి రాష్ట్రంలో విలువ లేదు. జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా మారి రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్నాడు. వేల కోట్ల రూపాయలు దోపిడీ చేసి 16 నెలలు జైల్లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు అవుతారని ఊహించి ఉండరు. ఇలాంటి వ్యక్తులు అధికార పగ్గాలు చేపడతారని నాడు అంబేద్కర్ ఊహించి ఉంటే ఇలాంటి వారు అధికారంలోకి రాకుండా రాజ్యాంగంలోనే ఏదో ఒక మెలికపెట్టేవారు. జగన్ మోహన్ రెడ్డి లాంటి అవినీతిపరులు అవినీతి సొమ్ముతో ఎన్నికల ఫలితాలను కూడా తారుమారు చేస్తున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే జగన్ మోహన్ రెడ్డి లాంటి నేరచరితులు అధికారం చేపట్టకుండా రాజ్యాంగాన్ని సవరించుకోవాలి. అవినీతిపరులకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. జగన్ మోహన్ రెడ్డి లాంటి అవినీతిపరుడు పదేళ్ల నుంచి బెయిల్ ఎలా బయట ఉండగలిగారు అని అత్యున్నత న్యాయస్థానం కూడా సమీక్షించుకోవాలి. అత్యున్నత న్యాయస్థానం సిబిఐ పాత్రపై కూడా సమీక్ష చేయాలి. జగన్ మోహన్ రెడ్డి అవినీతిపరుడు జైలుకు పోవడం ఖాయమన్నారు.

***అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి కాలరాస్తున్నాడు : టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్ రాజు***

డా. అంబేద్కర్ భారత రాజ్యాంగంతో అందరికీ సమాన హక్కుల కల్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి కాలరాస్తున్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ రాజ్యాంగేతర శక్తిగా ఎదిగాడు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలపై జగన్ రెడ్డి ప్రభుత్వం దాడులు చేయిస్తోంది. జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను రద్దు చేస్తున్నారు. దిశ చట్ట ప్రచార సభ నిర్వహించిన రాజమండ్రిలోనే దళిత బిడ్డ అత్యంత కిరాతకంగా అత్యాచారానికి గురయ్యింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి వాటిని అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. జగన్ రెడ్డి నియంతలను తరిమికొట్టాలంటే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు.

***జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు : మాజీ మంత్రి పీతల సుజాత***

డా.అంబేద్కర్ మహిళా హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకురావడం కోసం ఎంతో శ్రమించారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు. మహిళలకు రక్షణ కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు. జగన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందడం లేదు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గతంలో అమలు చేసిన పథకాలు మరలా అమలు కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే చంద్రబాబు నాయుడి పాలన రావాలన్నారు.

***చంద్రబాబు పాలన రాష్ట్రంలో తెచ్చుకోవాలి : టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాల రావు***

అధికారం ఎవరి చేతుల్లో ఉన్న రాజ్యాంగాన్ని అనుసరించే పాలన చేయాలి. రాజ్యాంగం లేని రోజుల్లో దళితులపై జరిగిన దాడులు నేడు జగన్ రెడ్డి పాలనలో జరుగుతున్నాయి. ఏపీలో దళితులపై జరుగుతున్న దాడులు 29 రాష్ట్రాలలో ఎక్కడా జరగడం లేదు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే చంద్రబాబు నాయుడి పాలన రాష్ట్రంలో తెచ్చుకోవాలి. కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు అఖిల్, గొట్టిముక్కల కోటేశ్వర్ రావు, దేవతోటి నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి టీడీపీ అధినేత చంద్రబాబు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీ వెళ్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది సిదార్థ లూథ్రా కుమారుని వివాహం ఆదివారం, రిసెప్షన్ సోమవారం జరగనుంది. హోటల్ రీజెన్సీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. లూథ్రా గత కొన్నేళ్లుగా చంద్రబాబుకు సన్నిహితులు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆహ్వానం మేరకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు ఈ రిసెప్షన్‌కు హాజరు కానన్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు. మంగళవారం (28వ తేదీ) వరకు ఆయన ఢిల్లీలోనే ఉంటారు. కాగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై ఈ నెల 28న (మంగళవారం) సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారించనుంది. స్కిల్ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబుకు ఇటీవల రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయగా, ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో సీఐడీ సవాల్ చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో హైకోర్టు తన పరిధి దాటిందని పిటిషన్‌లో సీఐడీ పేర్కొంది.

# భారత రాజ్యాంగం సజీవ పత్రం




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని భారతరత్న డాక్టర్ బి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివారం రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని భారత రాజ్యాంగం ఆమోదించిన జ్ఞాపకార్థం మాత్రమే కాకుండా పౌరులలో రాజ్యాంగ విలువలను పెంపొందించేందుకే జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగం మన దేశ పాలనకు పునాది వేసినందున ఇది దేశానికి మూలస్తంభమని, రాజ్యాంగాన్ని రాజ్యాంగం ఒక దృఢమైన ఫ్రేమ్‌వర్క్‌గా కాకుండా అనువర్తన పత్రంగా ఉండాలని వ్యవస్థాపక పితామహులు కోరుకున్నారని గవర్నర్ అన్నారు. రాజ్యాంగం కేవలం చట్టబద్ధమైన పత్రం కాదని, మారుతున్న ప్రజల ఆకాంక్షలు, అవసరాలను ప్రతిబింబించే సామాజిక, రాజకీయ పత్రమని, ఇది నిరంతరం అభివృద్ధి చెందుతూ, మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా, సజీవ పత్రంగా మారుతోందని అన్నారు. అంతకు ముందు, గవర్నర్ అబ్దుల్ నజీర్ రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు, కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పలువురు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి, , అడ్వకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఏపీ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ మహబూబ్ బాషా, విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# డబ్బు, వారసత్వ రాజకీయాలకు చెక్




మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఎన్నికల్లో కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థిని గెలిపించి, భారత రాజ్యాంగానికి వన్నె తేవాలని జేడీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను పక్కకు తప్పించి, బర్రెలక్కకు మద్దతుగా నిలవాలన్నారు. మంగళగిరిలో ఆదివారం వి.జె. కాలేజీలో రాజ్యాంగ దినోత్సవంలో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజలకు చేసిన హెచ్చరికలను ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంలో కుటుంబ పాలన, వ్యక్తి పూజలు రాచరికానికి దారితీస్తాయని తెలిపారు. మనకోసం మనం రాసుకున్న రాజ్యాన్ని పరిరక్షించాలంటే, ఎన్నికల్లో డబ్బున్న వారికి కాదు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సామాన్య యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందుకే తాను కొల్లాపూర్ బర్రెలక్క కోసం ప్రచారం చేసానని చెప్పారు. ఎన్నికలు సమీపించిన దృష్ట్యా ఇప్పటికైనా ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులతో బర్రెలక్క విజయానికి కృషి చేయాలని జేడీ పిలుపునిచ్చారు.

కొత్త పంథాలో వచ్చే ఎన్నికల్లో రాజకీయ బరిలోకి : ఏపీలో వచ్చే ఎన్నికల్లో తాను కొత్త పంథాలో రాజకీయ బరిలో దిగుతానని సి.బి.ఐ. మాజీ జేడీ లక్ష్మీనారాయణ చెప్పారు. ప్రతిసారి పాత వారే ఎన్నికల బరిలో నిలబడితే ఎందుకు వారికి ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. డబ్బు, వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టడానికి యువత ముందుకు రావాలని ఆయన కోరారు.

# వెంకన్న సాక్షిగా మాట తప్పిన ప్రధాని



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తిరుపతి వెంకటేశ్వరస్వామి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన మాటను ప్రధాని మోదీ తప్పి ఎంతో అన్యాయం చేశారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో, రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రధాని మోదీ రెండు రోజుల తిరుపతి పర్యటన సందర్భంగా గత దశాబ్ధకాలంగా ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తూ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు బహిరంగ లేఖను విడుదల చేశారు. అనంతరం గిడుగు రుద్రరాజు మీడియాతో మాట్లాడతూ.. గత పదేళ్లుగా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని, ప్రధాని మోదీ వ్యవహార శైలిని దుయ్య బట్టారు. 2014లో ప్రధాని అభ్యర్థిగా తిరుపతి వచ్చిన మోదీ.. బీజేపీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కేంద్ర విద్యా సంస్థలు, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక నిధులతో కూడిన ప్యాకేజీ, విభజన చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చి, మాట తప్పిన విష యాన్ని పీసీసీ అధ్యక్షులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తయినా ఆంధ్రప్రదేశ్‌కు ఒరిగిందేమీ లేకపోగా, ఇంకా అన్యాయం జరిగిందని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. డిసెంబర్ మొదటి వారంలో.. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ కేంద్ర ప్రభుత్వానికి చివరివి అని తెలిపిన ఆయన, రాజ్యాంగం రాష్ట్రానికి కల్పించిన హక్కును కూడా ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు దూరం చేసిందన్నారు. భగవంతుని సాక్షిగా ఇచ్చిన వాగ్ధానాలు కూడా శుష్క వాగ్ధానాలుగానే మిగిలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ప్రత్యేక హోదా, పోలవరం, కేంద్ర నిధులు, ఢిల్లీని తలదన్నే రాజధాని అంటూ మాటలు చెప్పి... మట్టి, నీళ్లు తప్ప రాష్ట్రానికి ఇచ్చిందేమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల విశ్వాసం కోల్పోయిన నరేంద్ర మోదీ, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తూ ఈడీ, ఐటీ, సీబీఐ వంటి రాజ్యాంగ సంస్థలతో కేంద్రమే దాడులు చేయిస్తూ రాజకీయంగా భయానక వాతావరణం సృష్టిస్తున్నారని తెలిపారు. ఇంత జరిగినా మళ్లా ఏ ముఖం పెట్టుకుని రాష్ట్రానికి వస్తున్నారో, ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరుపున తాము ప్రధాని నరేంద్ర మోదీని బహిరంగ లేఖ రూపంలో ప్రశ్నిస్తున్నామని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు.

# రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం



గన్నవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు ఈ ప్రభుత్వం చేసినంత అన్యాయం ఇంతకుముందే ప్రభుత్వం చేయలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయంపై ఆదివారం ఆయన పత్రికా ప్రకటనలో వివరిస్తూ రూ.75,760 కోట్ల రూపాయల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఆదరణ లాంటి 35 పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారని వివరించారు. రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం ద్వారా 16,800 మంది బీసీ లు రాజ్యాంగ పదవులకు దూరం అయ్యారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయలేదని, 13 బీసీ భవనాలు, 118 కమిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేశారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన వారికి అన్యాయం చేస్తూ తన సొంత సామాజిక వర్గానికి జగన్ న్యాయం చేస్తున్నారని సీనియార్టీలో 5వ స్థానంలో ఉన్న బీసీ వర్గానికి చెందిన ద్వారకా తిరుమలరావుకు ఇవ్వాల్సిన డీజీపీ పోస్టును 16వ స్థానంలో ఉన్న రాజేందర్ రెడ్డిని నియమించటమే ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. పదవులు బర్తీ లోనూ సొంతకులానికే ప్రాధాన్యమిస్తూ బీసీలను అణగదొక్కుతున్నారని విమర్శించారు. టీటీడీ ఛైర్మన్ గా బీసీలు పనికిరారా అని సూటిగా ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 74 మంది బీసీలును హత్య చేశారని, కొన్ని వేల మంది పై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలకు చెందిన బీసీ నేతలపై అక్రమపోలీసు కేసులు పెడుతూ వారిని నిరంతరం వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. టిడిపి ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం జరిగిందని ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత ఎంతో మంది బీసీలు నాయకులుగా వెలుగులోకి వచ్చారని గుర్తుచేశారు. టిడిపి ప్రభుత్వంలో అన్ని పదవుల్లోనూ బీసీలకు తగిన స్థానం కల్పించారని వెంకట్రావ్ గుర్తు చేశారు. 2014- 2019 మద్య కాలంలో బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 9224 మంది విద్యార్థులు రూ. 2.30 కోట్లు లబ్ది పొందగా, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో కేవలం 150 విద్యార్థులకు రూ.4.42 లక్షలు మాత్రమే ప్రభుత్వం ఖర్చుచేయటం దారుణమన్నారు.

### మాదంతా డైరెక్టే
# మీలాగా చీకటి రాజకీయం చేయం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ర్యాలీలో టీడీపీ వాళ్లు జెండాలు పట్టుకుని పాల్గొనడానికి సిగ్గుండాలి అంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. అరేయ్ బ్రోకర్ సాయిరెడ్డీ అంటూ విరుచుకుపడ్డారు. మద్దతు ఇవ్వాలి అనుకుంటే డైరెక్ట్ గానే ఇస్తాం, మీలాగా అందితే జుట్టు, అందకపోతే కాళ్లు మా సిద్ధాంతం కాదు అని స్పష్టం చేశారు. టీడీపీ తెలంగాణలో పోటీ చేయడం లేదు అని ప్రకటించింది. టీడీపీ సానుభూతిపరుల ఓట్లు కావాలి అనుకున్న అన్ని పార్టీ నాయకులు చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ, కండువా కప్పుకుని మరీ ప్రచారం చేస్తున్నారు. మీ దొంగ నాయకుడిలా చెల్లితో ఒక పార్టీ పెట్టించి కాంగ్రెస్ కు మద్దతు తెలిపే చీకటి రాజకీయం మేం ఎప్పుడూ చేయం అంటూ అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటించారు.

# నేటి నుండి లోకేష్ యువగళం



- తాత్కాలిక విరామం ప్రకటించిన పొదలాడ నుంచే తిరిగి ప్రారంభం
- పి.గన్నవరంలో గెయిల్, ఓఎన్‌జీసీ బాధితులతో ముఖాముఖి
- ఏర్పాట్లు చేస్తున్న టీడీపీ శ్రేణులు
- స్కిల్ కేసులో చంద్రబాబు విడుదల
- టీడీపీ కార్యకలాపాల్లో జోరు
- పాదయాత్ర పునఃప్రారంభానికి సర్వం సిద్ధం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సోమవారం ఉదయం 10.19 గంటలకు పునఃప్రారంభం కానుంది. పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించిన పొదలాడ నుంచే తిరిగి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం తాటిపాక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పి.గన్నవరంలో గెయిల్, ఓఎన్‌జీసీ బాధితులతో ముఖాముఖి నిర్వహిస్తారు. మామిడికుదురులో స్థానికులతో భేటీ అవుతారు. సోమవారం దాదాపు 16 కిలోమీటర్ల మేర లోకేశ్ పాదయాత్ర సాగనుంది. పాదయాత్ర కోసం ఇప్పటికే టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబును సెప్టెంబరు 9న సీఐడీ పోలీసులు అరెస్టు చేయడంతో లోకేశ్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేసులో చంద్రబాబుకు పూర్తిస్థాయి బెయిలు లభించడంతో పాదయాత్ర కొనసాగించాలని లోకేశ్ నిర్ణయించారు. సెప్టెంబరు 9న కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని పొదలాడలో లోకేశ్ పాదయాత్రకు విరామం ప్రకటించారు. అక్కడి నుంచే తిరిగి ప్రారంభించనున్నారు. రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ పట్టణ, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర అనకాపల్లి జిల్లాలో ప్రవేశిస్తుంది. అనకాపల్లి, విశాఖ జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల మీదుగా విశాఖపట్నం చేరుకుని అక్కడ పాదయాత్ర ముగిస్తారు. లోకేశ్ పాదయాత్ర ఈ ఏడాది జనవరి 27న కుప్పంలో మొదలైంది. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజుల్లో 4 వేల కి.మీ.లు పాదయాత్ర చేయాలన్నది లోకేశ్ మొదట అనుకున్న లక్ష్యం. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పార్టీ వ్యవహారాల పర్యవేక్షణ, దిల్లీలో న్యాయనిపుణులతో సంప్రదింపులు, జగన్ ప్రభుత్వ అరాచకాలు, కక్షసాధింపుపై జాతీయ స్థాయిలో వివిధ పార్టీల నాయకుల్ని కలిసి వివరించడం వంటి వ్యవహారాల్లో ఇన్నాళ్లూ ఆయన తీరిక లేకుండా ఉన్నారు. దీంతో రెండున్నర నెలలపాటు పాదయాత్రకు విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఎన్నికలు మరింత దగ్గరపడుతుండటంతో... ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేయాలన్న లక్ష్యాన్ని కుదించుకుని, విశాఖపట్నంలో ముగించనున్నారు. గతంలో చంద్రబాబు చేపట్టిన వస్తున్నా మీకోసం పాదయాత్ర కూడా విశాఖలోనే ముగించారు. ఆ సెంటిమెంటు కూడా కలిసి వచ్చేలా లోకేశ్ విశాఖలో పాదయాత్ర ముగించే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. దీనికి తగ్గట్టుగా రూట్‌మ్యాప్‌ను రూపొందిస్తున్నారు.

వైసీపీ నేతల భూదాహమే యువ వైద్యుడిని బలితీసుకుంది : వైసీపీ నేతల భూదాహమే యువ వైద్యుడిని బలి తీసుకుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు తమ్ముడు కల్యాణ్ భూదందాలు, దౌర్జన్యాలు భరించలేక కాకినాడకు చెందిన యువ వైద్యుడు నున్న శ్రీకిరణ్ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. శ్రీకిరణ్‌కి చెందిన 5 ఎకరాలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా, ఒరిజినల్ డాక్యుమెంట్లు తనవద్దే ఉంచుకుని కల్యాణ్ వేధిస్తుండటం వల్లే యువ డాక్టర్ బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆక్షేపించారు. ఇది ముమ్మాటికీ వైసీపీ భూ బకాసురులు చేసిన హత్యేనని లోకేశ్ ఆరోపించారు. డాక్టర్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకి పరిష్కారం కాదని, బాధితులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ దందాలు, క్షాలు ఎదురించాలన్నారు.

అధినేత చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల కావడంతో టీడీపీ తన కార్యకలాపాలు ముమ్మరం చేయాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్రను మళ్లీ పట్టాలెక్కిస్తున్నారు. స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్టయిన తర్వాత యువగళం నిలిచిపోయింది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడడంతో యువగళం పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. రేపు (నవంబరు 27) కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్ర చేపట్టనున్నారు. తద్వారా మళ్లీ ప్రజల్లోకి రానున్నారు. యువగళం పాదయాత్ర మళ్లీ మొదలవుతోందన్న వార్తతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

లోకేశ్ యువగళం పాదయాత్ర జనవరి 27న కుప్పంలో ప్రారంభమైంది. 400 రోజుల్లో 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని లోకేశ్ సంకల్పించారు. ఇప్పటివరకు లోకేశ్ 209 రోజుల పాటు పాదయాత్ర చేశారు. 2852.4 కి.మీ. దూరం నడిచారు.





# తెలంగాణ ఎన్నికల పర్వం








# పదేళ్ల కష్టం నిష్ఫలం

**● కాంగ్రెస్‌కు ఓటేస్తే నా శ్రమ వృథా ● భారత రాష్ట్ర సమితికి పట్టం కట్టండి ● చీడపురుగులకు బుద్ధి చెప్పండి ● ఇందిరమ్మ రాజ్యంలో జనం కడగండ్లు ● కళ్ల ముందే మా అభివృద్ధి ● తెలంగాణపై ఎంతో చిత్తశుద్ధి● మేముండగా అండగ- ఆ పార్టీలు ఎందుకు దండగ ● ఒక దిక్కు కాంగ్రెస్ -మరొక దిక్కు బిజెపిల సతాయింపు ● ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి పట్టం కట్టాలని ముఖ్యమంత్రి, బి. ఆర్. ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పి. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా చీడవురుగులకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని గుర్తు చేశారు .ఆదివారం ఆయన జగిత్యాల, వేములవాడ ,దుబ్బాక ,ఖానాపూర్ లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పది సంవత్సరాలు కష్టపడ్డానని చెప్పారు. కాంగ్రెస్ కు ఓటేస్తే తాను తెలంగాణ రాష్ట్ర కోసం పడ్డ శ్రమ అంతా వృథా అవుతుందనీ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపిలు ఎందుకు దండగ అంటూ పేర్కొన్నారు. ఆ రెండు పార్టీలు కూడా తెలంగాణ రాష్ట్ర ద్రోహులేనని నిందించారు .అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో 12 మంది ముఖ్యమంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో 400 మందిని కాల్చి చంపారని ఆరోపణ చేశారు .ఇందిరమ్మ రాజ్యంలోనే అత్యవసర పరిస్థితి విధించి ప్రజలను ఇబ్బంది పెట్టారని సీఎం ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మీ ముందే వుందని, ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో ఘోరమైన పరిస్థితులు వుండేవని,ఆ సమయంలో ఏ వర్గంలోని ప్రజలు కూడా బాగుపడలేదని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తెస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని కేసీఆర్ చురకలంటించారు. రూ.200 వున్న పింఛన్ను రూ.2 వేలకు పెంచామని తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే పింఛన్ రూ.5 వేలకు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం రైతు రాజ్యం వుందని. మూడేళ్ల కష్టపడి ధరణి పోర్టల్ తీసుకొచ్చామని సీఎం తెలిపారు. కౌలుదారుడు రెండు, మూడేళ్లు సాగు చేస్తే రైతు భూమి గోల్ మాల్ అవుతుందని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే ఇబ్బందులు కొని తెచ్చుకున్నట్లేనని,ఆ పార్టీలో సీఎంలు ఎక్కువగా వున్నారని కేసీఆర్ సెటైర్లు వేశారు. ఆలోచించి ఓట్లు వేయకపోతే ఐదేళ్లు నష్టపోతారని కేసీఆర్ చెప్పారు.గ్రామాల్లో ప్రజలు చర్చించి ఓట్లు వేయాలని ఆయన కోరారు.గత పదేళ్లకు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా మారిందనే విషయాన్ని ఆలోచించాలని కేసీఆర్ ప్రజలను కోరారు. గతంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమం ఎలా ఉంది, తమ పాలనలో సంక్షేమం ఎలా ఉందో ఆలోచించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పాలనలో కనీసం మంచినీళ్లు కూడ ఇవ్వలేని పరిస్థితి ఉండేదని కేసీఆర్ విమర్శించారు. తాము ప్రతి రోజూ ఇంటింటికి సురక్షిత మంచినీరు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్ర సంపద పెంచి పెన్షన్ ను అందిస్తున్నామని చెప్పారు. రైతు బంధు దుబారా అని కాంగ్రెస్ పార్టీ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారన్నారు.రైతు బంధు దుబారానా అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ మూడు గంటలు సరిపోతుందని రేవంత్ రెడ్డి చెబుతున్నాడన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందా అని ఆయన అడిగారు. ధరణిని కూడ ఎత్తివేస్తామని కాంగ్రెస్ ప్రచారం చేస్తుందన్నారు. ధరణి ఎత్తివేస్తే రైతు బంధు ఎలా ఇస్తామని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే రైతు బంధు, ఉచిత విద్యుత్ పోతాయని ఆయన చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ను గెలిపిస్తే ఐదు గంటల కంటే ఎక్కువ విద్యుత్ ను అందించడం లేదన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమారే ఈ విషయాన్ని చెప్పారన్నారు. తెలంగాణలో మాత్రం 24 గంటల విద్యుత్ ను అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వంత రాష్ట్రం గుజరాత్ లో కూడ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడం లేదన్నారు.

ధరణిని తీసివేసి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చే భూమాత పోర్టల్ పై కేసీఆర్ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ తెచ్చేది భూమాతనా, భూమేతనా అని ఆయన ప్రశ్నించారు. దేశంలో రైతు బంధు అనే పదాన్ని వుట్టించిందే కేసీఆర్ అని ఆయన గర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్న ప్రభుత్వం తమదేన్నారు. రాహుల్ గాంధీకి వ్యవసాయం, ఎద్దుల గురించి ఏం తెలుసునని ప్రశ్నించారు. వ్యవసాయం తెలియని రాహుల్ గాంధీ ధరణిని ఎత్తివేస్తామని చెబుతున్నారన్నారు.

# 29న దీక్షా దినం




**● ఉద్యోగాల మాట నీటి మూట ● కర్నాటక కాంగ్రెస్ నేతల తీరు విడ్డూరం ● రాహుల్ గాంధీకి ఉద్యోగమంటే ఏంటో తెలుసా ? ● మాపైన సైతం ఐటి దాడులు ● కర్నాటకలో ఒక్క జాబ్ నోటిఫికేషనైనా ఇచ్చారా ? ● బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాజాసింగ్‌లను ఓడిస్తాం : మంత్రి కేటీఆర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఉద్యోగాల విషయంలో కర్ణాటక రాష్ట్ర నేతలు చేస్తున్న వ్యాఖ్యలను రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తీవ్రంగా ఖండించారు. దమ్ముంటే తాను సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు.కర్ణాటక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటి వరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా ఇచ్చిందా అని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీకి అసలు ఉద్యోగం అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తరువాత అసలు ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా విడుదల చేశారా అని ఆయన అంటూ ఇది హామీల ఉల్లంఘన కాదా అని పేర్కొన్నారు. ఐటీ రైడ్ లు కాంగ్రెస్ నాయకులపై మాత్రమే కొనసాగుతున్నాయని చెప్పడం వాస్తవం కాదని అన్నారు. రాష్ట్రానికి స్వీయ పాలనే శ్రీరామ రక్ష అని మంత్రి తెలిపారు. వచ్చే నవంబర్ 29వ తేదీన దీక్షా దినాన్ని ఘనంగా జరువుకుంటామని తెలిపారు. సీఎం కేసీఆర్ దీక్షతోనే నవంబర్ 29న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కీలక ప్రకటన చేసిందని చెప్పారు.ఆ రోజు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎక్కడి వారు అక్కడ ఈ దీక్షా దినాన్ని జరువుకోవాలని మంత్రి కేటీఆర్ కోరారు. హాస్పిటల్స్ లో పేషంట్లకు పండ్లు పంపిణీ చేయాలని, ఇతర సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని పిలువునిచ్చారు. కోరుట్లలో ధర్మపురి అరవింద్, గోషామహల్ లో రాజా సింగ్ ,కరీంనగర్ లో బండి సంజయ్ లను ఆయా నియోజకవర్గాల్లో ఓడిస్తామని ప్రకటించారు .అక్కడ కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని ఆయన ఆరోపించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి బీజేపీ అంటే ప్రేమ అని అన్నారు.గోషామహల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్ ఓడిస్తుందని మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రైతుబంధు ఇప్పుడే కొత్తగా మొదలుపెట్టిన పథకం కాదని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే ఈ పథకం కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే అమల్లో ఉన్న స్కీమ్ లకు ఎన్నికల కోడ్ వర్తించదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది అనుభవ రాహిత్యమని మంత్రి కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఆయన ఎప్పుడైనా జాబ్ చేశారా అని ప్రశ్నించారు. అసలు అప్లయ్ కూడా చేయలేదని అన్నారు. రాహుల్ గాంధీకి ఉద్యోమంటే ఏంటో కూడా తెలియదని తెలిపారు. తాను పోటీ పరీక్షలు రాశానని, జాబ్ కూడా చేశానని అన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో రెండు లక్షల జాబ్ లకు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు.

# కాపుల అభ్యున్నతికి పెద్దపీట

**● బిఆర్ఎస్ సర్కార్ చొరవ ● బిఆర్ఎస్ ఎపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాలలో అత్యధిక జనాభాగా ఉన్న తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కావు, కావు కులస్థులు ఏకతాటి పైకి వచ్చి అన్ని రంగాల్లో వురోభివృద్ధి సాధించాలని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కుతుబుల్లావూర్ లో కావు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. వనసమారాధనకు జంట నగరాల్లోని కావు, కావు అనుబంధ కులాల వారు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంతో పోల్చితే కావులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక వురోభివృద్ధి సాధించారన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి,వ్యాపార రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించారన్నారని కొనియాడారు.కావుల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. కావులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కావు కమ్యూనిటి భవన నిర్మాణానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి సౌత్ ఇండియా సెంటర్ ఫర్ కావు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు హైటెక్ సిటీ సమీపంలోని ఖానామెట్ లో 700 కోట్ల విలువైన 7ఎకరాలు ప్రభుత్వ భూమిని కేటాయించారని గుర్తు చేశారు . న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా క్యాబినెట్ మంత్రి మండలి ఆమోదంతో ప్రత్యేక జిఓ ద్వారా కావుల కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించి కేసిఆర్ కావుల పట్ల తనకు న్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు . లోయర్ ట్యాంక్ బండ్ లో నిర్మితమౌతున్న కావు భవనానికి బిఆర్ఎస్ సర్కార్ 10కోట్ల రూపాయలు కేటాయించి తన వంతు సహకారం అందించిందన్నారు. బిహెచ్ఈఎల్ సమీపంలో కావు సంక్షేమ భవన్ కు మరో రెండు వేల గజాల స్థలాన్ని కేటాయించారన్నారు. అన్ని సామాజిక వర్గాలతో పాటుగా మున్ను రు కావులకు సంక్షేమ భవన్ ఏర్పాటుకు కోకాపేట సమీపంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించిన ఘనత సీఎం కేసీ ఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణాను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న కేసీఆర్ లాంటి దార్శనీకుడికి కావులతో పాటుగా అన్నివర్గాల వారు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. మున్నూరు కావులకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ వారికి 10 సీట్లు కేటాయించగా కాంగ్రెస్ పార్టీ మున్నురు కావులకు నామమాత్రంగా కేవలం నాలుగు స్థానాలే కేటాయించి చేతులు దులువుకుందని ఎద్దేవా చేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించనున్నారన్నారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేసిఆర్ చేపట్టిన పలు అభివృద్ధి పనులు స్థానిక ప్రజలకు వివరిస్తూ తోట చేపట్టిన ఎన్నికల ప్రచా రానికి విశేష స్పందన లభించింది .ఈ కార్యక్రమంలో కుతుభుల్లాపూర్ శాసన సభ్యులు వివేకానంద్ గౌడ్,మండలి విప్,ఎమ్మెల్సి సంభీపూర్ రాజు ,కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, వాసు, కావు సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ప్రగతి పథంలో తెలంగాణ

**● ఆ ఘనత బిఆర్ఎస్‌దే ● మంత్రి హరీశ్ రావు**

తెలంగాణా బ్యూరో ప్రతినిధి : కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రూపు రేఖలే మారాయని మంత్రి హరీశ్ రావు అన్నారు.ఈ ఎన్నికలలో బి. ఆర్.ఎస్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఆదివారం రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక బెంగళూరులో కరెంట్ కోతలు పెరిగినయని,కర్ణాటక మోడల్ అని కాంగ్రెసోళ్లు ఊదరగొడుతున్నరాన్నారు. అంటే తెలంగాణలో కరెంట్ కోతలు పెడతారా? మంచి నీళ్లు కట్ చేస్తారా? అని ఆయన పేర్కొన్నారు.మణికొండ మారిందా, లేదా అని ఆయన చెప్పారు.గతంలో మంచినీళ్లకు ఇబ్బంది పడేవాళ్లం,అపార్టుమెంటులో ఉండేవాళ్లు నీళ్ల ట్యాంకర్లకు డబ్బులిచ్చి తెచ్చుకునేటోళ్లు, కానీ రాష్ట్రం వచ్చాక నల్లా బిల్లు మాఫీ చేసి ఉచితంగా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్ ది అని మంత్రి తెలిపారు.డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న మహారాష్ట్రలో 4 రోజులకు ఒకసారి నల్లా వస్తుందని,మన దగ్గర కాంగ్రెస్ ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధుల ముందు ఖాళీ నీళ్ల బిందెలు పట్టుకొని వచ్చి నిలదీసేవారని ,జల మండలి దగ్గర ధర్నాలు చేసేవారని,కానీ కేసీఆర్ వచ్చిన తర్వాత అసెంబ్లీలో విపక్ష నేతలు కూడా ఏ ఒక్క రోజు నీళ్ల సమస్య గురించి మాట్లాడలేదన్నారు.మారుమూల తండాలు, గూడేలలో గతంలో కిలోమీటర్ల నుంచి నీళ్లు తెచ్చుకునేవారని ,ఆ బాధను తప్పించిన నాయకుడు కేసీఆర్ అని,మహిళలు ఆలోచించాలని ,మంచినీళ్ల కష్టం తీర్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు పెట్టుకోవాలన్నారు.నీళ్ల కోసం వెయిట్ చేసి పనికి ఆలస్యంగా వెళ్లిన రోజులు పోయాయని, హైదరాబాదులో కరెంట్ కష్టాలు ఉండేవని, ఏ దుకాణంలో చూసినా జనరేటర్లు ఉండేవని, పరిశ్రమలకు పవర్ హాలిడేలు ఉండేవి కానీ కేసీఆర్ అందరికి 24 గంటల కరెంట్ ఇచ్చిండు అని ఆయన అన్నారు.బెంగళూరులో రోడ్లు బాలేక ట్రాఫిక్ విపరీతంగా ఉంటుందని,హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య తీరిందని,అనేక ఫ్లై ఓవర్లు కట్టుకున్నాం అని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో కరువు లేదు, హైదరాబాదులో కర్ఫ్యూ లేదన్నారు.సీసీ కెమెరాలు పెట్టి మంచి పోలీసింగ్ తో శాంతిభద్రతలు కాపాడుకుంటున్నాం. కాంగ్రెస్ వస్తే కరువు, కర్ఫ్యూ రెండూ వస్తాయి. మూడు సార్లు గెలిచిన ప్రకాశ్ గౌడ్ సాదాసీదాగా ఉంటడు. అస్సలు గర్వం ఉండదు. ప్రజలకు ఏం కావాలన్నా చేసి పెట్టే వ్యక్తి. మొత్తం హైదరాబాదు పరిధిలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెల్వదు. 2018లో కూడా కాంగ్రెస్ గెలుస్తదని డప్పు కొట్టిర్రు కాంగ్రెసోళ్లు. గెలవకపోతే గడ్డం గీకనని ఉత్తం కుమార్ రెడ్డి, రాజకీయ సన్యాసం తీసుకుంటానని రేవంత్ అన్నరు. ఓడిపోయినంక మాట మీద నిలబడకుండా పారిపోయింర్రు. కన్న కొడుకు చూడకపోయినా నా పెద్ద కొడుకు కేసీఆర్ ఉన్నాడనే భరోసా ఇచ్చిండు కేసీఆర్. కేసీఆర్ మహిళా పక్షపాతి. నీళ్ల కష్టం తీర్చిండు. పెళ్లికి కల్యాణ లక్ష్మి ఇచ్చిండు. న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, గృహ లక్ష్మి ఇచ్చిండు. ఈ సారి గెలవంగనే మూడు కొత్త వరాలు వస్తున్నాయి. సౌభాగ్య లక్ష్మి కింద 3 వేలు, గ్యాస్ సిలిండర్ 400 రూపాయలు, సన్న బియ్యం వంటి పథకాలు రాబోతున్నాయి. ఈ పథకాలు కావాలంటే 30 వ తారీకు నాడు కారుకు గుద్దాలి. కాంగ్రెస్ లో అందరూ సీఎం క్యాండిడేట్లే. ఓడిపోయేటోడు, పోటీ చేయనోడు కూడా నేను సీఎం అంటడు.రాహుల్ గాంధీకి దమ్ముంటే బెంగళూరులో నిరుద్యోగులతో మీటింగ్ పెట్టగలడా? ఆ ధైర్యం ఉందా? వంద రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు అని మోసం చేసి ఇక్కడ ఏం చేద్దామని వచ్చావు? నిరుద్యోగ భృతి అన్నావు. ఒక్కరికైనా ఇచ్చినవా? ఇస్తే పేరు, ఫోన్ నెంబర్ చెప్పు నేను మాట్లాడతా? అని ఆయన అన్నారు.

# జనసేనను తెలంగాణలో పటిష్టం చేస్తాం

**● జన్మనిచ్చిన భరతమాతకు జేజేలు ● నిజాంతో పోరాటం చేసిన షోయబ్ ఉల్లాఖాన్ ఆదర్శం ● ఎందరో తెలంగాణ అమరవీరుల తల్లులకు సలాం ● తెలంగాణ తల్లి భారతావనికి ముద్దుబిడ్డ ● తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి ఖాయం ● 26 కులాల వారికి తెలంగాణ మాతృభూమి ● బీసీ ముఖ్యమంత్రి హయాంలోనే 26 కులాలకు న్యాయం ● జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని రక్షించుకుంటామని జనసేన అధినేత సినీ నటుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. భరతవానికి వందనం తెలంగాణ తల్లికి అభివందనం అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం కూకట్ పల్లిలోని మెట్రో హుడా పార్క్ గ్రౌండ్ లో జరిగిన భారీ బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన గొప్ప యోధుడు శోయబుల్లాఖానని ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా జనసేన భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పోటీ చేస్తున్నారని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీలో మూడు దశాబ్దాలుగా కార్యకర్తల నాయకులుగా కొనసాగుతున్నారని తెలిపారు కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లాంటి నాయకులు భారతీయ జనతా పార్టీ ప్రోత్సాహమే అన్నారు. భారతీయ జనతా పార్టీని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో జనసేన ను పటిష్టం చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సీమాంధ్ర ప్రాంత వాసులే ఎక్కువగా ఉంటారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్రకు చెందిన 26 కులాలను తెలంగాణ రాష్ట్రంలో ఓసి కొల్లాల చేర్చడం దురదృష్టకరమన్నారు ఈ విషయమై మూడు నాలుగు సార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి 26 కులాల బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పన్నాల హరిచంద్ర రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యారావు, అద్వానీ సూర్యారావు, నారాయణపేట జిల్లా బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మాజీ కార్పొరేటర్ కావ్య హరీష్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బిజెపి నాయకులు వై పద్మయ్య, గంధం ఏసు రాజు, బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్, జనసేన నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, పివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీరాముడి దర్శనం ఉచితం

**ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అయోధ్యలో శ్రీరామ చంద్ర మూర్తి దర్శన భాగ్యం ఉచితంగా కల్పిస్తామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఆదివారం నాడు యోగి మహబూబ్ నగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి మాట్లాడుతూ... అమరవీరుల ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణను బీఆర్ఎస్ మాఫియా మాయం చేసింది. మిగులు రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులమయంగా చేశారు. మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా మార్చటం కోసమే వచ్చాను. యూపీలో మాఫియాను బుల్డోజర్‌తో అణిచివేశాం. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే పార్టీలు. యూపీలో ఆరేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణలో మాత్రం పేపర్ లీక్‌లతో నిరుద్యోగులను మోసం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో సరిహద్దు ప్రశాంతంగా ఉంది. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కాంగ్రెస్ వల్ల అయ్యేదా అని యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనమే

**● కేసీఆర్‌ను గద్దె దించబోతున్నాం ● కాంగ్రెస్ మాజీ మంత్రులు ఆంజనేయులు, మారెప్ప**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని కర్ణాటక రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాజీ మంత్రి మరియు సీనియర్ నేత హెచ్ .ఆంజనేయులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మూలింటి మారెప్ప తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సరళిని పరిశీలించామని, సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఆందోల్ వంటి ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం పర్యటించి ప్రజల నాడి తెలుసుకున్నామని తెలిపారు. ప్రజలలో బలమైన మార్పు కనిపిస్తున్నదని, అధికారంలో ఉన్న కేసీఆర్ ను గద్దె దించడం ఖాయమైపోయిందని వారు ఆదివారం నాడు ఇక్కడ మా ప్రతినిధికి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి తాము కూడా మళ్లీ వస్తామని మాజీ మంత్రి ఆంజనేయులు స్పష్టం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని మాజీ మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఆ పార్టీ నేతలు కర్ణాటక పథకాలపై చేస్తున్న విమర్శలు శుద్ధ అబద్ధమని కొట్టిపారేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఆదివారం పథకాల వివరాలను స్పష్టంగా వివరించి అమలు చేస్తున్న తీరును తేదీల తో సహా ప్రకటించారని మాజీ మంత్రి తెలిపారు. 10 కిలోల బియ్యం , ప్రతి మహిళ హెడ్ కు రెండువేల రూపాయల పథకం జన రంజకంగా మారినట్టు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. భాగ్యలక్ష్మి పథకంతో కోటి మందికి పైగా లబ్ధి పొందుతున్నారని కూడా వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా తెలంగాణలో అధికార పక్షం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. వారి ఆటలు సాగవు అని హెచ్చరించారు.

# పచ్చని తెలంగాణలో చిచ్చుపెట్టే కుట్ర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : మోసవూరితమైన విధానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. అవసరానికి హామీలు ఇవ్వడం, అవసరం తీరాక రాష్ట్రాన్ని పట్టించుకోకపోవడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. అవసరమైనప్పుడల్లా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకించి గాంధీ కుటుంబానికి అండగా నిలిచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఆదివారం ఆమె బోధన్ తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చుట్టవు చూవులా బోధన్ వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్లి బిర్యానీ, పాన్ తిని ఢిల్లీకి వెళ్లిపోతారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు ఎద్దేవా చేశారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 27 నవంబర్ 2023

suryaeditpage@gmail.com

## మేలుకో..ఓటరూ!



ఐదేళ్ళకాలం రానేవచ్చింది
గత స్మృతుల వ్యథలు
గత జ్ఞాపకాల బాధలు
గడిచిన కాలపు వేదనలు
జరిగిన ఆకలి రోదనలు
గుర్తుతెచ్చుకో.. ఓటరూ!

మీ బంధువునంటూ
మీ స్నేహితుడంటూ
మీ కులపోడంటూ
మీ బిడ్డనంటూ
కపట ప్రేమకు పడిపోకు

తాయిలాలకు
తహ,తహలాడితే
తనువంతా పుండవతుంది
భరణాలకు ఆశ పడితే
భవితవ్యం బరువవుతుంది
మద్యానికి చిందులేస్తే
భవిష్యత్ భారమవుతుంది
ముక్కు పుడకలకు మోజుపడితే
జీవనం మోడవుతుంది

విజ్ఞతతో వ్యవహరించు
తెలివిగా ఆలోచించు
అభివృద్ధికి ఓటు వెయ్యి
సుస్థిర పాలనకు చోటు ఇయ్యి

—కయ్యూరు బాలసుబ్రమణ్యం
7780277240

## ఓటు ఒక మహాశక్తి



ఎన్నికల బరిలోకి
దిగితే దిగినారు
నీతి గల వారైతే
మీకు తిరుగులేదయ్యా
ఆశ పెట్టి ఓటరును
రొంపిలోకి లాగకండి
సామాన్య జనావళికి
ధనం దండ లేయకండి
ఓటు ఒక మహాశక్తి
ప్రజాస్వామ్య వ్యవస్థకి
జనం పడే అవస్థలు
తీర్చేందుకు వారధి
నాయకులై గెలిచాక
ప్రజలగోల పట్టదుగా
నేతలైన మరుక్షణమే
మాటతీరు మారిపోయే
ఓటరన్న గుర్తుంచుకో
నీతిగలవాన్ని దక్కించుకో

– బొమ్మిదేని రాజేశ్వరి,
9052744215

## సరళ హరాత్మక చలనం



నిన్న పొద్దున్నే పలకరించాడు
ఇవాళ లేడు
పేపర్ చదువుతూ అలాగే వాలిపోయాడు
ఒక మనిషి ఇక లేడు
మాట్లాడడు పలకడు కలవడు
కనిపించడు
తన ముఖం మాత్రం ముద్రించిపోయాడు
తలుచుకోగానే అంతరాళంలో వర్షం
కురిపిస్తడు
ఇప్పుడు తను అనేకుడు
ఎవరెవరి కళ్ళలోనో తడియారని
జ్ఞాపకమై...
తను లేని స్థలం మోడుబారుతది
తన వస్తువులు కళావిహీనమవుతయి
జీవం ఆశ గొలుపుతది
గొప్ప ధైర్యాన్నిస్తది
ఊపిరి నింపుతది
అన్నీ చేయిస్తది
కాలం ఎంపికనిస్తది
ఏ దారులు ఏ సావాసాలు
ఏ జ్ఞాన పొరలు ఏ మకిలి అరలు
నీ నుంచే అన్నీ...
నువ్వు ఎన్నుకున్న తలంపై నుండే రేఖలు
నిన్ను ముంచేత్తేవో
పురోగమించేవో
అధోగమించేవో
ఉషస్సుల ద్వారాలనుకుంటావో
దారాలల్లుకుంటావో
ప్రమాదాల పంచన చేరుతావో
వికారాల కంచెలో ఇరుక్కుంటావో
బతుకు గింజల తోట వేసుకుంటావో...
జీవితాన్ని మాత్రం మరణంలోకి తోయకు
నిర్వర్తించి ఆస్వాదించి ఆవిష్కరించి
కాఫీ తాగుతూ అలా ఒకానొక రోజు
సాఫీగా నిష్క్రమిస్తే చాలు సరళంగా..!!

– వగ్గు రఘువీర్
9603245215

## ప్రేమ మూర్తి భగవాన్ సత్యసాయిబాబా



షిరిడీ సాయిబాబా కు మరో అవతారంగా అవతరించిన కారణజన్ముడు, దైవాంశ సం భుతుడు అయిన భగవాన్ సత్య సాయి బాబావారి 98 వ జయంతి నేడు.తాను జీవించినంత కాలం 'మానవసేవే మాధవసేవ ' అనే నామ దేయానికి గొప్ప సార్థకత చేకూర్చ డమే కాదు అధ్యంతం మత సామరస్యం,సకల ప్రాణుల పట్ల ప్రేమ భావం మానవాళిలో పెంపోదించేందుకు ఆవిరళ కృషి సల్పిన మహానుభావుడు, చారిత్రిక పురుషుడు మన భగవాన్ సత్యసాయి.సరిగ్గా ఈ రోజు అంటే నవంబర్ 23,1926 వ సంవ త్సరంలో ఈ భువి మీద మానవరూపంలో సాక్షాత్క రించిన భగవాన్ సత్యసాయిబాబా వారు దాదాపు 84 సంవత్సరాల పాటు అంటే ఏప్రిల్ 24,2011 వ రోజున శివైక్యం పొందేవరకు కూడా మానవాళిలో ఆధ్యాత్మికత, సేవా భావం వెల్లివిరిసేలా తన శక్తి మేరా విశేష కృషి చేశారు. అందులో భాగంగా భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు ఉచిత విద్య, వైద్య సదు-పాయాలు కల్పించే నిమిత్తమై తన స్వంత ప్రాంతమైన పుట్టపర్తి లో సత్యసాయి విద్యాసంస్థలు, సత్యసాయి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ను దీన జన ప్రజానీకం శ్రేయస్సు కోరి మరీ స్థాపించారు. అలాగే తన మాతృమూర్తి ఈశ్వరమ్మా అభ్యర్తన మేరకు పుట్టపర్తి గ్రామాన్ని విడిచి ఎక్కడికి వెళ్ళకుండా తన తల్లి గారి ఆశయాల మేరకు అక్కడ విద్య, వైద్య సదుపాయలు ఉచితంగా మానవాళికి కల్పించడం తో పాటు, అనంతపురం జిల్లా ప్రజల యొక్క నీటి దాహార్తి తీర్చి జలదాత గా ప్రసిద్ధి నొందారు మన బాబా వారు. అంతే కాదు 'ధర్మసంస్థాపనార్తాయ సంభవాని యుగే యుగే ' అంటారే ఆ విధంగా అధర్మ, అన్యాయ పంథాలో సాగిపోతున్న ఈ సమాజాన్ని ఉ ద్దరించేందుకు తాను అవతరించానని స్వయంగా ప్రకటించుకున్న సత్యసాయిబాబా వారు చివరకు శివైక్యం పొందేవరకు కూడా అదే మాట మీద నిలబడ్డ నిఖారసైనా ఆధ్యాత్మిక వేత్త, మహా నుభావుడు ఈ భగవాన్ సత్యసాయిబాబా వారు. ముఖ్యంగా ఎల్లవేళలా మానవాళికి ఆయన ఇచ్చిన సందేశం ఒక్కటే ' ఆకలితో అలమటించిన వారికి ఆధ్యాత్మిక ప్రభోధలు చేయకండి, అన్నం పెట్టండి అన్నమే దైవ స్వరూపం అని ఉద్బోదించారు. అంతేగాకుండా తాను ఈ లోకం నుంచి శాశ్వత నిష్క్రమణ తీసుకున్న తన ఆశయాలు కొనసాగేలా సత్యసాయి సేవా సమితిలను స్థాపించి వారు ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలతో దిగ్విజయంగా సాగిపోయేలా మంచి తర్ఫిదును ఇవ్వడం మూలాన ఇప్పటికి 39 సంవత్సరాలుగా ఆ సేవా సమితిలు ఆపదలో ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తూనే వున్నాయి. అందులో భాగంగా కరోనా మహమ్మారి మన దేశంలో విరుచుకుపడినప్పుడు సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు, సభ్యులు అయా రాష్ట్రాలలో ప్రజల కనీస అవసరాలైన తిండి, బట్ట, గూడు వంటివి తీర్చి నభూతో న భవిష్యత్ అన్న విధంగా సామాన్య ప్రజలకు సేవలు అందించారు. అంతేగాకుండా భగవాన్ సత్యసాయిబాబా వారు ఎంతో ముందు చూపుతో దీన జనులకు, నిరుపేదలకు, సామాన్యులకు సేవలు అందించి వారిని ఆదుకునే నిమిత్తమై 1960 లో నే సామాజిక సేవా కార్యక్రమాలకు స్వీకారం చుట్టి, మన దేశంతో పాటు పలు దేశాలలో సత్యసాయి మందిరాలను, సేవా సమితి లను ఏర్పాటు చేసి తన జీవితానికి ఒక గొప్ప ధన్యత చేకూర్చుకున్నారు సాక్షాత్తు దైవాంశసంభుతుడు అయిన భగవాన్ సత్యసాయిబాబా వారు.

ఏదిఏమైన అన్ని మతాల సారాంశం కూడా మానవాళి ధర్మబద్దంగా జీవించమనే చెబుతాయని,అందరి దేవుళ్ళు ఒక్కటేనని సబ్ కా మాలిక్ ఏక్ హై అని,(హిందూ, ముస్లిం,క్రిస్టియన్స్, సిక్కులు,బౌద్ధ) మతస్తులు అందరూ కూడా బాయ్ బాయ్ అనుకుంటూ భావిస్తూ జీవించాలని భగవాన్ పలు సందర్భాలలో ఉద్బోదించి మానవాళిలో మత సామరస్యం వెల్లివిరిసేందుకు, సమాజంలో అన్ని మతస్తులు ఎలాంటి అలజడులు లేకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో కొనసాగుతూ శాంతియుత పథం లో ముందుకు సాగాలని మనసా, వాచ, కర్మణ ఆకాంక్షించారు కారణజన్ముడు అయిన మన భగవాన్ సత్యసాయిబాబా వారు.ఏమైనా సత్యసాయిబాబా వారు నేడు మన మధ్యలేకపోయినా ప్రేమ, దయ, శాంతి,కరుణ, సేవ, సర్వమానవకళ్యాణం, సర్వేజనా సుఖినోభవంతు వంటి ఆయన వేసిన బలమైన పునాదులకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా మనమంతా నడుచుకుంటే అదే ఈ రోజు సత్యసాయిబాబావారి 98 వ జయంతి ని పురస్కరించుకొని ఆ మహాపురుషుడికి,కారణజన్ముడికి,ప్రేమమూర్తికి మనమంతా అర్పించే నిజమైన,ఘనమైన, గొప్ప నివాళి!బొలో భగవాన్ సత్యసాయిబాబా కీ జై!

– బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

### కాశీ హిందూ విశ్వవిద్యాలయం

# తెలుగుశాఖ సందర్శనం అపూర్వమైన అనుభవం

## (కాశీ, గయ యాత్రానుభవాల సమాహారం-మూడవ, చివరి భాగం)



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

ఇటీవల వారణాశి చేరుకున్న మొదటి రోజున (అక్టోబర్ 30, 2023) దైవ దర్శనం, బ్రహ్మస్వ భవనం ఆశ్రమంలో భోజనం, గంగానదిలో బోటు షికారు, గంగా హారతి దర్శనం, మర్నాడు (అక్టోబర్ 31 న) గయకు వెళ్లి పిండ ప్రదానం కార్యక్రమం ముగించుకుని, రాత్రికి వారణాశి చేరుకోవడం, చివరిరోజున (నవంబర్ 1, 2023) బ్రహ్మస్వ భవనంలో సంతృప్తిగా ఉదయం పలహారం పూర్తి చేసుకుని, దర్శనమ్ శర్మ గారి సూచన మేరకు, మా ఐదుగురు బంధు మిత్ర బృందం (డాక్టర్ మనోహర్ రావు, డాక్టర్ భరత్ బాబు, విజయ్ శంకర్, దర్శనమ్ శర్మ, నేను) బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని తెలుగుశాఖ భవనాన్ని సందర్శించాం. తొలుత పూర్వ శాఖాధిపతి ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి, ఆ తరువాత ప్రస్తుత శాఖాధిపతి ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు, వారి రీసెర్చ్ స్కాలర్లతో కూడి, మా బృందాన్ని సాదరంగా ఆహ్వానించి, వారి, వారి కార్యాలయాలలో గుణాత్మక సమయాన్ని మాకొరకు వెచ్చించి, విశ్వవిద్యాలయానికి, తెలుగుశాఖకు సంబంధించిన అనేకానేక విషయాలను ఆసక్తికరంగా తెలియచేశారు. వారిరువురుకీ మరీ, మరీ ధన్యవాదాలు.

భారతీయ విద్యావేత్త, రాజకీయవేత్త, భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న సమరయోధుడు మదన్ మోహన్ మాలవీయ మదిలో మెదిలిన ఆలోచనకు అనుగుణంగా, పవిత్ర గంగాతీరం వారణాశి పుణ్యక్షేత్రంలో వంద సంవత్సరాల క్రితం స్థాపించినదే బనారస్ హిందూ విశ్వవిద్యాలయం. దీని స్థాపనలో పండిట్ మదన్ మోహన్ మాలవీయకు, అన్నీ బెసెంట్, రామేశ్వర్ సింగ్, ప్రభు నారాయణ్ సింగ్, ఆదిత్య నారాయణ్ సింగ్‌లు తోడ్పడ్డారు. ఇది ప్రజల కృషి ఫలితంగా భారతదేశంలో (ఆసియా లోనే) స్థాపించబడిన మొదటి అతిపెద్ద రెసిడెన్షియల్ కేంద్రీయ విశ్వ విద్యాలయం.

1916 ఫిబ్రవరి 4న వసంత పంచమి రోజున అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ హార్డింగే విశ్వవిద్యాలయపు ప్రధాన క్యాంపస్‌కు పునాది వేశారు. విశ్వవిద్యాలయానికి అవసరమైన 1300 ఎకరాల సువిశాల స్థలాన్ని కాశీ రాజు నరేష్ కేటాయించాడు, ఆయనే మొదటి ఉపకులపతి. మాలవీయ విజ్ఞప్తి మేరకు, నాటి హైదరాబాద్ నిజాం, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కూడా విశ్వవిద్యాలయం కోసం భూరి విరాళం ఇచ్చారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ దగ్గరికి మాలవీయ విరాళం కోసం కలిసినప్పుడు, ఆయన తొలుత ఆసక్తి కనపరచలేదని, ఆయన దగ్గరున్న ఏదైనా వస్తువును ఇస్తే దాన్ని వేలం వేసి, వచ్చిన మొత్తాన్ని విరాళంగా తీసుకుంటానని, నమ్రతగా చెప్పిన మాలవీయ నిబద్ధతకు అచ్చెరువొందిన నిజాం, భూరి విరాళం ఇచ్చారని చెప్పుకుంటారు. విశ్వవిద్యాలయ విస్తరణను ప్రోత్సహించడానికి, మాలవీయ ఆహ్వానం మేరకు మహాత్మా గాంధీ, జగదీష్ చంద్ర బోస్, సీవీ రామన్, ప్రఫుల్ల చంద్ర రే, సామ్ హిగ్గిన్ బాటమ్, పాట్రిక్ గెడ్డెస్, బెసెంట్ లు 'యూనివర్శిటీ ఎక్స్‌టెన్షన్ లెక్చర్స్' ను పునాది వేసిన మర్నాటి నుండి 4 రోజులు వరుసగా అందించారు. విశ్వవిద్యాలయపుపూర్వ ప్రముఖ విద్యార్థులలో విశ్వ విఖ్యాత భౌతిక శాస్త్ర వేత్త జయంత్ విష్ణు నర్లేకర్బీ భారత విద్యుత్తు రంగ నిపుణుడు నార్ల తాతారావుబీ భారతదేశ అణు శాస్త్రవేత్త, ఈసిఐఎల్ వ్యవస్థాపకుడు, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత ఏఎస్ రావుబీ భారతదేశపు ఆర్థిక వేత్త, భారతీ-య రిజర్వ్ బాంక్ మాజీ గవర్నర్ ఎల్ కె ఝాబీ అమితాబ్ బచ్చన్ తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్‌బీ వేద పండితులు, మహామహోపాధ్యాయ శ్రీభాష్యంఅప్పలాచార్యులు లాంటి ఎందరో, ఎందరో మహానుభావులు వున్నారు.

బనారస్ విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగం, తెలుగు భాష, సాహిత్యం మీద ప్రధానంగా దృష్టి సారిస్తూనే, ఇతర భారతీయ భాషలతో సంబంధం వుండేలా, ఆధునిక పద్ధతులకు అనుగుణంగా కృషి చేయడం అభినందనీయం. ఒకానొక రోజుల్లో విద్యార్థులు స్వయంగా అధ్యయనం చేసుకుంటూ, తమంతట తామే చదువుకొనే పద్ధతిన, బిఎ లో తెలుగు ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉండేది. అప్పట్లో మెట్రిక్యులేషన్, రెండేళ్ల ఇంటర్మీడియట్, రెండేళ్ల బిఎ లో మాత్రమే తెలుగుభాష ఒక అంశంగా పాఠ్యప్రణాళికలో వుండేది కాని, బోధనకై ప్రత్యేకంగా ఉపాధ్యాయులెవరూ లేరు. 1960వ సంవత్సరంలో నిబద్ధతత, పట్టుదల, తెలుగు భాష మీద ఎనలేని గౌరవం, విశేష ప్రావీణ్యం, ప్రజ్ఞా పాటవాలున్న బివి సూర్యనారాయణ అధ్యాపకుడిగా నియామకం జరిగింది. '%ాఖిశ్రీశ్రీ అం దీఖుబ్ఱటబశ్రీ%' అన్న ఆంగ్ల సామెతకు అనుగుణంగా, ఆయన పట్టుదలతో, కేవలం ఒకే ఒక విద్యార్థిని, ఇద్దరు విద్యార్థులతో బిఎ తెలుగు విద్యాబోధనకు అంకురార్పణ జరిగింది.




తెలుగు, తమిళం, బెంగాలీ, మరాఠీ భాషలతో 1961లో భారతీయ భాషా విభాగం ఏర్పాటైంది. అధ్యాపకుడు సూర్యనారాయణ ఒత్తిడితో క్రమంగా తెలుగు భాష అభ్యసించదానికి వివిధ శాఖలలో అవకాశం కల్పించింది విశ్వవిద్యాలయం. హిందీ ఎంఏ, బిఏ లలో తెలుగు భాష ఐచ్ఛిక విషయంగా (**Optional Paper**) చేర్చడం జరిగింది. దరిమిలా, 1968లో భారతీయ భాషల విభాగం ఒక శాఖగా గుర్తించింది విశ్వవిద్యాలయం. దానికి అప్పట్లో రీడర్ పదవిలో ఉన్న బివి సూర్యనారాయణ అధ్యక్షులయ్యారు. 1973లో మరొక అధ్యాపకురాలు బి రత్నావళి చేరారక్కడ. నిరంతరం విశ్వవిద్యాలయాధికారులతో, వైస్ ఛాన్సలర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో విన్నపాలు, వివాదాలు, వాగ్వాదాలు, కష్టనష్టాలు భరించి అలసిపోని పోరాటం సలిపి బివి సూర్యనారాయణ 1977లో తెలుగులో ఎంఏ, పి హెచ్ డి చేసే అవకాశాలు సాధించారు. 1981లో వారి పోరాటం ఫలించి 'తెలుగు శాఖ' స్వతంత్ర శాఖగా (డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగుగా) ఆవిర్భవించింది. ఎంట్రన్స్ టెస్ట్ ఆధారంగా బిఏ, ఎంఏ, పీహెచ్ డి, తెలుగు బ్రిడ్జి కోర్సు, డిప్లమో కోర్సు, బిఏ హానర్స్ లాంటి కోర్సులు చేసే అవకాశాలున్నాయి ఇక్కడ.

1980లో ప్రఖ్యాత తెలుగు కవి కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిని విశ్వ విద్యాలయానికి ఆహ్వానించి, వారి ద్వారా పురస్కారాలు జరిపించడం విశ్వవిద్యాలయం చరిత్రలో ప్రప్రథమం. అదే సంవత్సరం నలుగురు మొదటి బ్యాచ్ విద్యార్థులకు పి హెచ్ డి పట్టాల ప్రదానం జరిగింది. ఇంతవరకూ ఈ విశ్వవిద్యాలయం తెలుగు పి హెచ్ డి పట్టాలను 56 మంది పొందారు. వీరిలో పదవీ విరమణ చేసిన ఎస్వీయు తెలుగు ఆచార్యులు జీ దామోదర్ రావు, బీ హెచ్ యులో పదవీ విరమణ చేసిన ఆచార్య బి విశ్వనాథ్, బీ హెచ్ యులో ప్రస్తుతం పనిచేస్తున్న పూర్వ శాఖాధిపతి ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి, రాజమండ్రి పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ డీన్ ఆచార్య డి భాస్కర్ రావు, డాక్టర్ ఇ పద్మావతి, పదవీ విరమణ చేసిన వైజాగ్ సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ చామర్తి అన్నపూర్ణ తదితరులు వున్నారు.

పి హెచ్ డి పరిశోధన అంశాలలో కొన్ని చెప్పుకోవాలంటే: తెలుగు హిందీ సాహిత్యాల్లో 19 వ శతాబ్ది వరకు పొందిన గద్య వికాసంబీ తెలుగులో అవధానకవిత, చాటుకవితబీ జంధ్యాల పాపయ్య శాస్త్రి రచనలుబీ వ్యాస పోతనల భాగవత దశమ స్కందాలుబీ విశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షం, అవాల్మీకాలుబీ శ్రీరామదాసు, త్యాగరాజు జీవితం, సంకీర్తనలు తెలంగాణా స్త్రీవాద నవలల్లో సాంఘికోద్యమమ0బీ, తెలుగు సాహిత్యంపై శ్రీకాకుళ ఉద్యమం ప్రభావంబీ చలం నవలల మీద విమర్శనాత్మక పరిశీలన లాంటివి వున్నాయి. విశ్వవిద్యాలయంలో భారతీయ భాషావిభాగాలన్నీ వున్న కారణాన తెలుగు భాషకు, ఇతర భారతీయ భాషలకు మధ్యన తులనాత్మక అధ్యయనం చేయడానికి అవకాశాలు ఎక్కువ. అందువల్లే, ఇక్కడి తెలుగు శాఖకు చెందినవారు, సంస్కృతం, హిందీ, కన్నడం, తమిళ్ మొదలైన ఇతర భాషలతో తెలుగు భాషకున్న తులనాత్మక అధ్యయనానికి సంబంధించిన అనేక సిద్ధాంతవ్యాసాలు రాశారు. మరికొందరు ఆ పరంపరను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఏడెనిమిది మంది దాకా వివిధ అంశాల మీద పి హెచ్ డి పొందేందుకు ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి, ఆచా ర్య బూదాటి వెంకటేశ్వర్లు గైడెన్స్ కింద ఇక్కడ అధ్యయనం చేస్తున్నారు.

క్రమేపీ, ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సు, రెండు సంవత్సరాల యుజి (Under Graduation), పిజి (Post Graduation), డిప్లమో కోర్సులు ప్రారంభిం చడం జరిగింది. ఇక్కడ ఇంతవరకు ఎంఏ తెలుగు పూర్తిచేసిన 62 మందిలో ఎపి సాంఘిక సంక్షేమ పాఠ శా లల సహాయ కమీషనర్‌గా పనిచేసిన శేషతల్పశాయి, ఖమ్మం ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అట్లూరి వెంకట రమణ, రంగారెడ్డి జిల్లాలో గ్రేడ్ ఒకటి తెలుగు పండిట్ గా పనిచేస్తున్న కె సాయిబాబా తదితరులు వున్నారు. రీడర్ సూర్యనారాయణకు ఆచార్యుడి (%ాతీశీటవంంశీతీ%) గా పదోన్నతి ఇచ్చింది విశ్వవిద్యాలయం. మిగిలిన కోర్సుల లాగానే తెలుగు బోధనా తరగతులు కూడా నిర్విరామంగా ఉదయం నుండి సాయంకాలం వరకు నిర్వహించసాగారు. సుదూర ప్రదేశాల నుండి విద్యాభ్యాసానికి వచ్చే విద్యార్థులందరికీ, విశ్వవిద్యాలయంలో హాస్టల్ వసతి కల్పించారు. తెలుగు మాతృభాష కాని వారెందరికో తెలుగు విభాగంలో తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడం జరిగింది. అలా, అలా ఉత్తర భారతదేశంలో ఉన్న ఏకైక స్వతంత్ర తెలుగు శాఖ 1985 లో రజతోత్సవాన్ని జరుపుకుంది.

తెలుగు శాఖా గ్రంథాలయంలో పరిశోధక విద్యార్థులకుపకరించే 6000 పైగా విలువైన పుస్తకాలు, అదనంగా విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీలో 4000 పైగా పుస్తకాలు వున్నాయి. ఎంతో విలువైన 'భారతి' సాహిత్య మాస పత్రికలు, సంవత్సరాల వారీగా 12 పత్రికలు ఒకే వాల్యూంగా, చాలా సంవత్సరాలవి ఇక్కడ లభ్యం కావడం విశేషం. ఆచార్య బివి సూర్యనారాయణ పదవీ విరమణ అనంతరం ఆచార్య జోస్యుల సూర్య ప్రకాశరావు, ఆచార్య ఎన్ త్రివిక్రమయ్య, ఆచార్య భమిడిపాటి విశ్వనాథ్, ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి, శారద సుందరి, ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లుల సారథ్యంలో తెలుగు శాఖ అభివృద్ధి పథంలో సాగుతోంది. బనారస్ విశ్వవిద్యాలయములో తెలుగు శాఖ ఒక సర్వ స్వతంత్ర ప్రతిపత్తిగల దక్షిణాది భాషా శాఖగా స్థానాన్ని సంపాదించు కున్నది. ప్రస్తుతం తెలుగు శాఖాధిపతిగా వున్న ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లుకు ఇటీవలే అక్టోబర్ 31, 2023 న విశ్వవిద్యాలయం డి లిట్ ప్రదానం చేసింది.

విశావిద్యాలయంలో తెలుగు శాఖ వికాసానికి పూర్వ శాఖాధిపతి ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి, ప్రస్తుత శాఖాధిపతి ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు అవిరళంగా కృషి చేస్తున్నారు. వీలైనన్ని సెమినార్స్ నిర్వహించడం, ఇతర విశ్వవిద్యాలయాల ఆచార్యులను ఆహ్వానించి, సాహిత్య ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నారు. 2017 ఫిబ్రవరిలో తెలంగాణా ప్రభుత్వం, ఉస్మానియా విశ్వవిద్యాలయాలతో ఉమ్మడిగా నిర్వహించిన తెలుగు శాఖ జానపద సాహిత్యం చర్చలతో బాటు 'జానపద కళా రూపాల ప్రదర్శన' అపూర్వమైన ఆదరణ పొందింది. తెలుగువారి ఒగ్గుకథ, తోలు బొమ్మలాట, తప్పెటగుళ్ళు, చిందు భాగవతుల కథలు వంటివి కేవలం తెలుగువారినే గాక ఉత్తర భారతీయులను గూడ ఆనంద పరవశంలో ముంచెత్తాయి.

బనారస్ విశ్వవిద్యాలయం తెలుగు విభాగాన్ని సందర్శించిన దేశ, విదేశ ప్రముఖుల్లో, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, మంగళంపల్లి బాలమురళికృష్ణ, సి నారాయణరెడ్డి, పీవీ పరబ్రహ్మశాస్త్రి, భద్రిరాజు కృష్ణమూర్తి, దివాకర్ల వెంకటావధాని, తూమాటి దోణప్ప, జీవీ సుబ్రహ్మణ్యం, రవ్వా శ్రీహరి, నాయని కృష్ణకుమారి, ముదిగొండ వీరభద్రయ్య, కొలకలూరి ఇనాక్, బేతవోలు రామబ్రహ్మం, మాడుగుల నాగఫణిశర్మ, మేడసాని మోహన్, గొల్లపూడి మారుతీరావు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కాత్యాయని విద్మహే, ఎన్ గోపి తదితరులు వున్నారు.

2018 మార్చి నెల మొదటి వారంలో, 'భారతీయ ఆధ్యాత్మిక శాస్త్రవేత్తల సమాఖ్య,' విశ్వవిద్యాలయం తెలుగు విభాగాలు కలిసి '29వ భారతీయ శాస్త్రజ్ఞుల మహా సమ్మేళనం' నిర్వహించడం జరిగింది. శ్రీలంక, మలేషియా, కౌలాలంపూర్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, నేపాల్, భూటాన్ వంటి దేశాల నుండే కాకుండా భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుండి సుమారు 5000 మంది ప్రతినిధులు ఆ సమ్మేళనంలో పాల్గొన్నారు. వారంతా బనారస్ విశ్వవిద్యాలయం తెలుగుశాఖను గూర్చి తెలుసుకుని ఆశ్చర్యపడ్డారు. ప్రస్తుతం ఇక్కడ తెలుగు శాఖలో ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు, ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి, ఇతర అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పనిచేస్తున్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా ఎంఏ లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తున్నదని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్మెంట్ సదుపాయం కూడా వున్నదిక్కడ. ఏదేమైనా బీ హెచ్ యు తెలుగు విభాగం ఉభయ తెలుగు రాష్ట్రాలలో వున్న ఏ విశ్వవిద్యాలయం తెలుగు విభాగాలకు తీసిపోని విధంగా భవిష్యత్తులో ఎదగాలని ఆశించుదాం. **(అయిపోయింది)**

## బ్రతుకు భయం క్షణాల్లోంచి పుట్టిన నవల




ప్రపంచ చరిత్రలో 2020, 2021 కరోనా కల్లోలం కుదిపేసి లక్షలమందిని పొట్టనపెట్టుకున్న సంవత్సరాలు. ఆ కల్లోలం ఒక పీడకలలా అందుకు సాక్షీభూతమైన ప్రతిఒక్కరినీ వెంటాడుతూనేవుంది. అది మనిషికి ఎన్నో జీవిత పాఠాలను నేర్పింది. అనుబంధాలను ఛిన్నాభిన్నం చేసింది. మనిషిని భయకంపితుడిని చేసిన ఆ కల్లోలం ఆ భయంలోంచి ఎన్నెన్నో వైపరీత్యాలను వెలికితీసింది. ఆ వైపరీత్యాలు ఎన్నో కరోనామరణాలకు తోడయ్యాయి. అయితే మరోప్రక్క మానవతావాదులు ధైర్యంగా ముందడు గేసి ఎంతోమందిని కరోనాబారినుంచి రక్షించా రు. ఇది మరో కోణం. మానవమనస్తత్వచిత్రణకు కరోనాకల్లోలాన్ని ఒక తిరుగులేని ఇతివృత్తంగా భావించవచ్చు. అందుకే సాహిత్యంపైనా దాని ప్రభావం బాగానే పడింది. ముఖ్యంగా కవితాప్రక్రియ కరోనాకల్లో లంలోని ఎన్నో కోణాల్ని వెలికితీసింది. కరోనావైరస్ ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఎం. జె. ఎడ్వర్డ్స్ అనే రచయిత్రి వెలువరించిన 'కిస్సింగ్ ద కరోనావైరస్' అనే నవల వైద్యశాస్త్రాన్ని అవహేళన చేసే దిశగా సాగి విమర్శలకు గురైనా ఆ నవల ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారిపోవడం విశే షం. తెలుగులో నవలాసాహిత్యమూ, కథాసాహిత్యమూ కరోనాకల్లోలాన్ని కొంతవరకు స్పృశించాయని చెప్పవచ్చు. శాంతినారాయణ (అసలు స్వరూ పాలు), కోటకొండ మనోహర్(అద్వైతం), కుప్పిరెడ్డి హరనాథరెడ్డి (రాలిన గెలలు), వెల్దండి శ్రీధర్(కాసెపుల్ల) వంటి కొద్దిమంది రచయితలు కరోనా నేపథ్యంలో కథలు వెలువరించారు. ఇప్పుడు కరోనానేపథ్యంలోనే తాజాగా వెలువడింది టీ.ఎస్.ఏ కృష్ణమూర్తి రచించిన 'భయం లేని బ్రతుకు' నవల. కరోనాకల్లోలానికి సంబంధించి రచయిత అనుభవాల నేపథ్యంలోంచి రెండేళ్లపాటు మనిషిని గడగడలాడించిన పలు ఉద్వేగభరిత సంఘటనలు ఈ నవలలో చోటుచేసుకున్నాయి. ఒకానొక దశలో మనిషికి ఇల్లే క్వారంటైన్ అయిపోయి 'స్నేహాలూ, పరిచయాలూ, బంధుత్వాలూ అన్నీ ఫోన్ మీదే జరగడం, పలకరించడం, బాగోగులు కనుక్కోవడం మొదలైనవన్నీ ఫోన్లమీదే జరగడం' ఈ నవలలో కనిపిస్తుంది. కరోనా విపత్కరసమయంలో మానవత్వం చాటుకున్న మనుషులూ, బాధితుల్ని నిర్దాక్షిణ్యంగా వదలివెళ్లిన అయినవాళ్లూ కనిపిస్తారు. మొదటి, రెండవదశల కరోనా మిగిల్చిన చేదు విషాదాల్ని ఈ నవల ఏకరువు పెట్టింది.

ఈ నవలకు కేంద్రబిందువు మారుమూలగ్రామమైన ఘటో త్కచపురం. అక్కడి ఒక కాలనీలో రిటైర్డు జాయింట్ కలెక్టర్ రాజారావుతో బాటు మరికొంతమంది విశ్రాంత ఉద్యోగుల కుటుంబాల చుట్టూ ఈకథ తిరుగుతుంది. వారంతా సాయం త్రాలు టెర్రస్ లో సమావేశమై పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ వుంటారు. 2019 చివరి అంకంలో చైనాలోని వూహాన్ నగరంలో ప్రారంభమైన కరోనావైరస్ నెలల వ్యవధిలోనే దేశాలు దాటి అక్కడ అడుగుపెడుతుంది. దాంతో అక్కడి జీవితాలు ఛిన్నాభిన్నమైపోతాయి. సమావేశాలు ఆగిపోతా యి. బ్రతుకు భయం ప్రతిఒక్కరినీ వెంటాడుతుంది. అందరి జీవితాల్లో ఉద్వేగభరిత వాతావరణం చోటుచేసుకుంటుంది. ఈ కథ అంతా రాజారావు స్వగతంలో సాగుతుంటుంది. కరోనా వేగంగా ప్రబలి రాజా రావు స్నేహితులూ, బంధువులూ పలువురు మృత్యువాతపడతారు. డేవిడ్, సదాశివరెడ్డి, ఖాజాహుస్సేన్, రజియా, భీమారావు ..చూస్తుండగనే ఇలా ఒకరి తరువాత ఒకరు కరోనాతో మృత్యువాతపడడం, వారితో వున్న అనుబంధాల్ని తలచుకుంటూ ఆ ఉద్విగ్న క్షణాలను పాఠకులతో పంచు కుంటాడు రాజారావు. ఇంతటి వైపరీత్యంలోనూ వైద్యం పేరుతో దోపిడీకి పాల్పడే కార్పొరేట్ ఆస్పత్రుల స్థితిగతుల్నీ, అయినవాళ్లు వున్నా బాధితులు అనాథశవాలుగా అంత్యక్రియలు జరుపుకోవడాన్నీ ఈ నవల దాటిపోలేదు. కరోనా కల్లోలంలో రాజారావు స్వగతంలో మనిషిలో భయం ఎలా చోటుచేసుకుంటుందంటే... 'భార్యకు జ్వరం వస్తే భర్తకు భయం, బిడ్డకు జ్వరం వస్తే తల్లిదండ్రులకు భయం, భర్తకు జ్వరం వస్తే ఇంటిల్లిపాదికీ భయం. జ్వరం వచ్చిన వాళ్లను తాకడానికి అయినవాళ్లకు, ఆత్మీయులకు కూడా భయం. వాళ్లు ఉపయోగించిన కంచాన్ని, మంచాన్ని తాకడానికి జంకు. చివరికి వాళ్లు పీల్చి వదిలిన గాలి సోకుతుందేమోనని కూడా భయమే'... కరోనావిపత్కర సమయంలో భార్యాబిడ్డల నిర్లక్ష్యానికి గురై ప్రాణంమీదికి తెచ్చుకున్న కరోనాబాధితుడు విజయశేఖర్ వంటి పాత్రల్ని కరోనాకల్లోలకాలంలో ఎంతోమందిని చూశాము. కుచేలయ్య, కన్నయ్య వంటి ఆత్మవిశ్వాసం గల పాత్రలూ ఈనవలలో కనిపిస్తాయి. అదే సమయంలో కోవిడ్ బారిన పడకుండా బంధువర్గాలైన కుటుంబాలను ఆదుకొని వారి బాగోగులు చూసే కుటుంబాలు కూడా కనిపిస్తాయి. ముఖ్యంగా పాజిటీవ్ అన్నప్పుడూ, కరోనా ట్రీట్ మెంట్ అయిపోయిన తరువాత నెగిటీవ్ అన్నప్పుడు మనుషుల్లో చోటుచేసుకునే భావోద్వేగాలను ఈ నవలలో చాలాచోట్ల చూడగలం. కరోనాకల్లోలం మానవసంబంధాల్ని ఎలా విచ్ఛిన్నం చేసిందో కూడా ఈ నవల చిత్రీకరించింది. ఈ నవలలో చోటుచేసుకున్న ఎన్నో భావోద్వేగాల మధ్య రాజారావు, డేవిడ్, రజీయాల స్నేహబంధం రజియా కరోనామరణం నేపథ్యంలో కన్నీళ్లు పెట్టించే భావోద్వేగాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి.

రానురానూ మనిషి జీవితంలో వేగానికి అలవాటు పడడాన్ని ఆ నవల పదేపదే హెచ్చరిస్తుంది. అతడు తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడాన్ని తూర్పారబడుతుంది. రాజారావు తన స్వగతంలో 'కనీసం హుం దాగా కూర్చొని నాలుగు గోడల మధ్య వీలైనంత ఎక్కువకాలం గడపడానికి కూడా ప్రయత్నించలేకపోతున్నారు ఎక్కువమంది పురుషులు' అనుకుంటాడు. ఎందరి జీవితాల్లోనో విషాదాల్ని మిగిల్చిన కరోనాకల్లోలంలో ఎన్నో ఆర్ద్రమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నవలలో రచయిత తీసుకున్న కాన్వాసు చిన్నదే అయినా తన పరిధిలో తనకు ఎదురైన అలాంటి అనుభవాల్లోని కొన్ని సంఘటనలకు నాటకీయతను ఆపాదించి వాటికి సంబంధించిన ఉద్విగ్నక్షణాలను నవలీకరించడంలో కృతకృత్యులయ్యారనే చెప్పవచ్చు. మనిషి మానసిక పరిణామాల నేపథ్యంలో కరోనాకల్లోల విషాదాల్ని పుక్కిటపట్టుకొని మానవ సమాజంలోని పలుకోణాల్ని ఆవిష్కరించి మనిషిని అప్రమత్తతవైపుకు మళ్లించే మంచి నవల ఇది.

– డాక్టర్ కొత్వాలు అమరేంద్ర ( 9177732414)

భయంలేని బ్రతుకు(నవల), రచన.. టీ ఎస్ ఏ కృష్ణమూర్తి, పేజీలు 120 వెల.. రూ. 160, – 9347298942, అమెజాన్ లో కూడా పుస్తక ప్రతులు లభిస్తాయి

# బిజినెస్

## స్వల్పంగా పెరిగిన బంగారం ధర..

ఢిల్లీ: అసలే పెళ్లిళ్ల సీజన్.. ఆపై మగువలకు ఎంతో ఇష్టం.. అదేనండీ బంగారం. ఇవాళ బంగారం( ) ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ నెల తొలి వారంలో ధరలు పెరుగుతూ వెళ్లాయి. నవంబర్ 17 తరువాత 10 గ్రాముల బంగారం ధర రూ.1000 పెరిగింది. ఆ తరువాత స్థిరంగా కొనసాగాయి. నాలుగు రోజుల నుంచి బంగారం ధరల్లో అంతగా పెరుగుదల కనిపించట్లేదు. ఇవాళ 10 గ్రాముల గోల్డ్ రూ.30 పెరిగింది. హైదరాబాద్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,800 పలుకుతుండగా.. 24 క్యారెట్ల గోల్డ్ ప్రైస్ తులానికి రూ.61,970 పలుకుతోంది

దిల్లీలో 22 క్యారెట్లు రూ.57,250 కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ప్రైస్ రూ.62,440 గా ఉంది. ముంబయిలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.57,100 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ రూ.62,290గా ఉంది.



## ఫిన్టెక్ సంస్థ ఏర్పాటుపై ఎల్ఐసీ ఫోకస్




ఇప్పుడంతా డిజిటల్ చెల్లింపులే జరుగుతున్నాయి. యుటిలిటీ బిల్లుల నుంచి రుణ బకాయిల వరకూ అన్నీ ఆన్ లైన్ లావాదేవీలే.. డిజిటలైజేషన్ తర్వాత ఫిన్ టెక్ సంస్థలు వచ్చాయి. అదే బాటలో దేశీయ బీమా రంగ దిగ్గజం- భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. డిజిటల్ ఫైనాన్స్ రంగంలోకి అడుగు పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. కొత్త ఫిన్ టెక్ సంస్థ డెవలప్మెంట్ అవకాశాలను పరిశీలిస్తున్నామన్న మొహంతి.. అది ప్రస్తుతం ప్రాథమిక దశలో ఉన్నందున ఆ వివరాలేమీ చెప్పలేమని పేర్కొన్నారు. అందులో భాగంగా సంస్థను పూర్తిగా డిజిటలైజేషన్ చేసేందుకు డిజిటల్ ఆవిష్కరణ మరియు విలువ వృాఎద్ధి ప్రాజెక్టును అమలులోకి తేనున్నట్లు పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎల్ఐసీ చైర్మన్ సిద్ధార్థ్ మొహంతి తెలిపారు. ఇందుకోసం ఒక కన్సల్టెన్సీ సంస్థను నియమించామన్నారు.

మా కస్టమర్లు, మధ్యవర్తులు, మార్కెటింగ్ ప్రతినిధులు, స్టేక్ హోల్డర్లు అందరూ డైవ్ ద్వారా డివజిటల్ లావాదేవీల్లోకి అడుగు పెట్టాల్సిందే అని సిద్ధార్థ్ మొహంతి తెలిపారు. తొలి దశలో డిజిటలైజేషన్ ద్వారా కొత్త పాలసీదారులను చేర్చుకుంటామన్నారు. ప్రస్తుతం ఏజెంట్లు, బ్యాంకులు, ప్రత్యక్ష విక్రయాలతో కొత్త ఖాతాదారులను జత చేసుకుంటున్నట్లు చెప్పారు. క్లయిమ్ సెటిల్మెంట్ రేషియో, రుణాలు, ఇతర సర్వీసుల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడతామన్నారు. ఇంటి దగ్గర నుంచే కస్టమర్లు తమ మొబైల్ ఫోన్ల ద్వారా సర్వీసులు పొందేలా విధి విధానాల్లో మార్పులు చేర్పులూ చేస్తున్నట్లు తెలిపారు.

## ఏటా రూ. 12 లక్షలు ఆర్జిస్తున్న భారత గేమర్లు



న్యూఢిల్లీ : భారత్లో గేమింగ్ పరిశ్రమ గత రెండేండ్లలో గణనీయంగా వృాఎద్ధి చెందడంతో పలువురు యువకులు గేమింగ్ కెరీర్ను ఎంచుకుంటున్నారు. ప్రొఫెషనల్ గేమర్లు ఏటా రూ. 6 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకూ ఆర్జిస్తున్నారు. గేమర్లు స్ట్రీమింగ్, కంటెంట్ క్రియేషన్ ద్వారా కూడా పెద్దమొత్తంలో రాబడి పొందుతున్నారు.

భారత్ గేమింగ్ పరిస్థితిపై ఇటీవల హెచ్పీ చేపట్టిన అధ్యయనంలో ఈ వృాఎత్తిని సీరియస్గా తీసుకున్న వారిలో దాదావు సగం మంది రూ. 6 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకూ ఏటా ఆర్జిస్తున్నారని వెల్లడైంది. 3500 మంది ఈ సర్వే పలుకరించగా వీరిలో 70 శాతం మంది పీసీ యూజర్లు కాగా, 30 శాతం మంది మొబైల్ గేమర్లు. ఇక వీరిలో 75 శాతం మంది పురుషులు, 25 శాతం మంది స్త్రీలుగా ఉన్నారు.

గేమింగ్ మెరుగైన కెరీర్ ఎంపికగా పలువురు భావిస్తున్నట్టు ఈ అధ్యయనం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 2023లో భారత గేమర్లలో సగం మంది ఏటా రూ. 6 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకూ సంపాదిస్తున్నారు. స్పాన్సర్షిప్స్, ఈ-స్పోర్ట్స్ టోర్నమెంట్స్ పెరుగుదల వల్ల కూడా గేమింగ్ పరిశ్రమలోకి గణనీయంగా పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతున్నదని ఈ అధ్యయనం వెల్లడించింది. మరోవైపు యువత పెద్దసంఖ్యలో గేమింగ్ను సీరియస్ కెరీర్గా ఎంచుకునే ట్రెండ్ పెరుగుతున్నదని తేలింది.

## తయారీ కంపెనీల్లో మూర్తి పెట్టుబడి!



న్యూఢిల్లీ, నవంబర్ 25: ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణ మూర్తికి చెందిన వెంచర్ క్యాపిటల్ సంస్థ కాటమారన్ తన పెట్టుబడుల పరిమితిని మరిన్ని రంగాలకు విస్తరించబోతున్నది. తయారీ కంపెనీలకు సంబంధించిన స్టార్టప్లో సైతం పెట్టుబడులు పెట్టేయోచనలో ఉన్నట్టు కంపెనీ చైర్మన్ ఎండీ రంగనాథ్ తెలిపారు.మంచి ఆలోచనలు, మంచి వ్యాపార మాడళ్లు పెట్టుబడులను ఆకట్టుకుంటున్నాయన్నారు. ఇప్పటికే సంస్థ స్పేస్ ఎక్స్, డీప్-టెక్ ఎనర్జి, లాగ్ 8, బీ2బీ ఈ-కామర్స్ సంస్థ ఉడాన్, ఎడ్యుటెక్ ఉడేమీ వంటి స్టార్టప్లో పెట్టుబడులు పెట్టారు.

## స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు సెబీ శుభవార్త

ముంబయి : ఒకప్పుడు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియగా ఉండేది. కానీ, ఇప్పుడు చాలా సులభంగా మారిపోయింది. దీనితో లక్షల మంది నిత్యం ట్రేడింగ్ చేస్తున్నారు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సౌలభ్యం కోసం స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్చేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కొత్త కొత్త సౌకర్యాలను అమలుతోకి తీసుకువస్తోంది. ఇన్వెస్టర్ల రక్షణతో పాటు వారికి మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అనేక కీలక మార్పులు చేపడుతోంది. షేర్ల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన సెటిల్మెంట్ సమయాన్ని మరింత తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. లావాదేవీలు జరిగిన రోజే సెటిల్మెంట్ పూర్తయ్యే సమయం దగ్గరలోనే ఉందని సూచించింది. షేర్లు కొనుగోలు చేసే వారికి ఇది శుభవార్త అని చెప్పవచ్చు. 2024 మార్చి నాటికి దేశీయ స్టాక్ మార్కెట్లలో నిర్వహించే ట్రేడ్లను అదే రోజు సెటిల్మెంట్ పూర్తి చేసేందుకు రోడ్మ్యాప్ రూపొందించినట్లు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్ వెల్లడించారు. శనివారం జరిగిన సెబీ బోర్డు సమావేశం తరువాత ముంబయిలో విలేకరులతో మాట్లాడారు మాధబీ పూరీ బచ్. ట్రేడింగ్ జరిగిన రోజే సెటిల్మెంట్ పూర్తి చేసేందుకు మార్కెట్ మౌలిక సదుపాయాలు, బ్రోకరేజీలకు అధునాత సాంకేతికత అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. దీని తరువాత సెబీ తక్షణ సెటిల్మెంట్ వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. 'స్టాక్ మార్కెట్లలో ఉన్న వారు ప్రస్తుతం టి+0 ప్రారంభించాలని, ఆ తరువాత తక్షణ సెటిల్మెంట్ వైపు వెళ్లాలని సూచిస్తున్నారు. అయితే, తక్షణ సెటిల్మెంట్ అందుబాటులోకి రావటానికి మరొక ఏడాది సమయం పడుతుంది. 2025లో పెట్టుబడిదారులు మరింత వేగవంతమైన సెటిల్మెంట్ వ్యవస్థ చూస్తారు' అని సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్ తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచే ఇండియన్ స్టాక్ మార్కెట్లలో సెటిల్మెంట్ పద్ధతి టి+1కి మారింది. అంటే ట్రేడింగ్ జరిగిన మరుసటి రోజే ట్రాన్సాక్షన్ల సెటిల్మెంట్ పూర్తి అవుతుంది. సేమ్ డే ఈక్విటీ మార్కెట్ ట్రేడ్ల సెటిల్మెంట్ను అనుమతించే మార్కెట్ రెగ్యులేటర్ ప్రణాళిక ఆఫ్షోర్ పెట్టుబడిదారుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనితో ట్రేడింగ్ ఖర్చు పెరుగుతోంది. ఎందుకంటే అదే రోజులో లావాదేవీలు జరిపి, వ్యాపారాన్ని సెటిల్ చేయడానికి ఒక విదేశీ పెట్టుబడిదారుడు ట్రేడ్కు ఒక రోజు ముందర నిధులను భారతీయ రూపాయిలలోకి మార్చవలసి ఉంటుంది.

## టయోటా కిర్లోస్కర్ మోటర్ - కర్ణాటక ప్రభుత్వం అవగాహన



బెంగళూరు : మేక్ ఇన్ ఇండియా నిబద్ధతకు కట్టుబడి, అందరికీ మాస్ హ్యాపీనెస్ తీసుకురావాలనే లక్ష్యం తో , టయోటా కిర్లోస్కర్ మోటర్ కర్ణాటక ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. తాజా పెట్టుబడుల ద్వారా దేశంలో ప్రస్తుత కార్యకలాపాలను మరింతగా విస్తరించనుంది. దాదావు రూ. 3,300 కోట్ల పెట్టుబడులు ఈ ఎంఓయు లో భాగంగా పెట్టనున్నారు, ఈ కొత్త ప్లాంట్ ఏర్పాటుతో తమ సామర్థ్యాన్ని పెంచుకోవటం తో పాటుగా అందరికీ మొబిలిటీని సృాఎష్టించడానికి కొత్త సాంకేతికతలను పరిచయం చేయడంతో స్థానిక ఉత్పాదక పర్యావరణ వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుంది. ఇది భారతదేశంలోని కంపెనీ యొక్క మూడవ ప్లాంట్, ఇది కర్ణాటకలోని బెంగుళూరు సమీపంలోని బిడాడిలో ఉంది.

కర్ణాటక ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై ఈరోజు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మసకాజు యోషిమురా, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టయోటా కిర్లోస్కర్ మోటార్ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రెంబి. పాటిల్, కర్ణాటక ప్రభుత్వ, భారీ మరియు మధ్య తరహా పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాల అభివృాఎద్ధి మంత్రి , స్వప్నేష్ ఆర్ . మారు , ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్, 0 విక్రమ్ గులాటి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సుదీప్ శాంత్రమ్ దాల్వి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్, మరియు టయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క ఇతర టాప్ ఎగ్జిక్యూటివ్లు పాల్గొన్నారు.

## ఫెర్టిలిటీ సదస్సు నిర్వహిస్తోన్న నోవా ఇవిఎఫ్




విజయవాడ, : భారతదేశంలోని అతిపెద్ద ఫెర్టిలిటీ చైన్ల హాస్పిటల్లో ఒకటైన నోవా ఇవిఎఫ్ ఫెర్టిలిటీ, ఏపిఆర్సిఓజి ట్రస్ట్ మరియు విజయవాడ ఒబెస్ట్రిక్ గైనకాలజికల్ సొసైటీ సహకారంతో, వంధ్యత్వంతో పోరాడుతున్న జంటలకు ప్రయోజనం చేకూర్చేందుకు సహాయక పునరుత్పత్తి పద్ధతుల (అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నిక్స్) లో నూతన ప్రక్రియలు మరియు అధ్యయనాలను అన్వేషించడానికి అంకితమైన సంతానోత్పత్తి సదస్సును నిర్వహించింది. నవంబర్ 26, 2023న విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఫెర్టిలిటీ కాన్ఫరెన్స్ లో భాగంగా జరిగిన సెషన్స్లో, నిపుణులు పదేపదే గర్భస్రావం కావడంలో జన్యుశాస్త్రం యొక్క పాత్ర మరియు ఈ జంటలకు ప్రీఇంప్లాంటేషన్ జన్యు పరీక్ష వంటి పరీక్షలు ఎలా కీలకమో చర్చించారు, పురుషులలో వంధ్యత్వం, విటమిన్ డి మరియు వంధ్యత్వంలో దాని ప్రాముఖ్యత , ఐవిఎఫ్ చికిత్సలలో పురోగతి తదితర అంశాలను సైతం ఇక్కడ చర్చించారు.

అందుబాటులో ఉన్న తాజా నమూనా నమోదు వ్యవస్థ 2020 ద్వారా సమర్పించబడిన డేటా ప్రకారం, జాతీయ సగటు సంతానోత్పత్తి రేటు 2.3. అయితే, ఆంధ్రప్రదేశ్లో ఇది అతి తక్కువగా 1.7గా ఉంది. విజయవాడలోని నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీకి చెందిన ఫెర్టిలిటీ నిపుణులు పిఓఎస్ పెరుగుదల, ఊబకాయం మరియు తక్కువ అండాశయ నిల్వలు సంతానోత్పత్తి సమస్యలను కలిగిస్తున్నట్లు గమనించారు.

విజయవాడలోని నోవాఐవిఎఫ్ ఫెర్టిలిటీ సదస్సులో లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ వై. స్వప్న మాట్లాడుతూ ఫెలోషిప్ ఇన్ అసిస్టెడ్ కాన్సెప్షన్, షెఫీల్డ్, వారు మాట్లాడుతూ పెరుగుతున్న వంధ్యత్వ సమస్యల గురించి మరింత మాట్లాడటం మరియు అవగాహనను వ్యాప్తి చేయడం ఎంత ముఖ్యమో ఆమె వెల్లడించారు, ఇది నిపుణులను సంప్రదించడానికి ఎప్పుడు సరైన సమయమో వ్యక్తులు అర్థం చేసుకోవడానికి మరియు తెలుసుకోవడంలో కూడా సహాయపడుతుంది. ఉ స్త్రీ గర్భవతి అయిన తర్వాత, నిరంతర పర్యవేక్షణ అవసరం. స్త్రీ జననేంద్రియ నిపుణుల ( గైనకాలజిస్ట్ ) సలహాలు మహిళలు తమ ఆహారం మరియు మొత్తం ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది... అని అన్నారు.

## ఇక తక్కువ ధరకే టెస్లా ఈవీ కార్లు




ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాల అమ్మకాలు జోరు మీద ఉన్నాయి. ఊహించని అనూహ్య డిమాండ్ మేరకు టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకూ ఈవీ వాహనాలను రిలీజ్ చేస్తున్నాయి. అయితే ప్రీమియం కార్ల కస్టమర్లకు టెస్లా కంపెనీ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా టాప్ 10 కార్ల ఉత్పత్తి సంస్థల్లో టెస్లా కూడా ఒకటి. అయితే తాజాగా పలు నివేదికల ప్రకారం టెస్లా భారతదేశంలో ఈవీ కార్ల యూనిట్ నెలకొల్పనుందని పేర్కొంటున్నారు. టెస్లా ఈవీ కార్ల దిగుమతి సమస్యకు పరిష్కారం చూపుతూ ఎట్టకేలకు టెస్లా భారతదేశంలో తయారీ యూనిట్ను నెలకొల్పనుంది. దాదావు రెండేళ్ల తర్వాత టెస్లా భారతదేశంలో ఉత్పత్తి యూనిట్ను ఏర్పాటు చేయనున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. వచ్చే ఏడాది జరగనున్న వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్లో ఈ మేరకు ప్రకటన రానుందని తెలుస్తుంది. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలు టెస్లా ఉత్పత్తి యూనిట్ను ఉంచే రేసులో పాల్గొంటాయని భావిస్తున్నారు. టెస్లా తయారీ యూనిట్ను గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

టెస్లా ఎలక్ట్రిక్ కార్లు యూనిట్ కోసం అధిక ప్రమాణాలతో దేశంలో ఉత్పత్తి యూనిట్ను స్థాపించడానికి కనీసం 2 బిలియన్ల యూఎస్ డాలర్లు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. టెస్లా 15 బిలియన్ల యూఎస్ డాలర్ల విలువైన భాగాలను స్థానికంగా సోర్స్ చేయగలదని నివేదికలు సూచిస్తున్నాయి. టెస్లా తన ఈవీ కార్ల ధరను తగ్గించడానికి దేశీయంగా బ్యాటరీ ప్యాక్లను ఉత్పత్తి చేస్తుందని మునుపటి నివేదికలు పేర్కొన్నాయి. ఈ చర్యలతో టెస్లాకు సంబంధించిన మొదటి మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తి ధర రూ. 17 లక్షలు మాత్రమే అని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.

భారత ప్రభుత్వం, బ్రాండ్ మధ్య సంబంధాలు కూడా మెరుగుపడినందున టెస్లా ప్రవేశం ఇప్పుడు కచ్చితంగా ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల కేంద్ర వాణిజ్య మంత్రి యూఎస్ఏలోని టెస్లా ఫ్యాక్టరీని సందర్శించారు. ఎలోన్ మస్క్ అనారోగ్యంతో పీయూష్ గోయెల్ను కలవలేకపోయినందున అతను తర్వాత సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్లో క్షమాపణలు చెప్పాడు. మంత్రి పీయూష్ గోయెల్ అత్యాధునిక తయారీ యూనిట్ను సందర్శించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

## గూగుల్ పే యూజర్లకు షాక్..




భారతదేశంలో 2016లో చేసిన నోట్ల రద్దు తర్వాత డిజిటల్ పేమెంట్స్ విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా ఎన్పీసీఐ లాంచ్ చేసిన యూపీఐ చెల్లింపుల ద్వారా ఎక్కువ మంది లావాదేవీలు చేస్తున్నారు. యూపీఐ సర్వీసుల లాంచ్తో వివిధ యాప్లను ఉపయోగించి లావాదేవీలు చేస్తున్నారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్లు యూపీఐను ఉపయోగించి చేసే చెల్లింపుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే గత కొంత కాలంగా ఈ యాప్స్ యూపీఐను ఉపయోగించి చెల్లించే బిల్లులకు కొన్ని చార్జీలు వసూలు చేస్తున్నాయి. ఈ చార్జీలు వసూలు చేయడంలో పేటీఎం ముందు ఉంది. అయితే తాజాగా గూగుల్ పే కూడా యూపీఐను ఉపయోగించి చేసే చెల్లింపులపై చార్జీలను వసూలు చేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ పే యాప్ను ఉపయోగించి తమ మొబైల్ ఫోన్లను రీఛార్జ్ చేయాలనుకునే వినియోగదారులు ఇప్పుడు మూడు రూపాయలు చార్జీ కట్టాల్సి ఉంటుంది.

గూగుల్ పే ద్వారా ప్రీపెయిడ్ ప్లాన్లను కొనుగోలు చేసినప్పుడు ఈ రుసుము వర్తిస్తుంది. గూగుల్ పే తీసుకున్న ఈ నిర్ణయం ఫోన్ పే, పేటీఎం వంటి సంస్థల దారిలోనే గూగుల్ పే వెళ్తుందని అర్థం అవతుంది. అయితే గూగుల్ పేలో ఈ చార్జీలు వసూలు చేస్తున్నా ఈ రుసుము గురించి గూగుల్ అధికారికంగా ఇప్పటి వరకూ స్పందించలేదు. ఇటీవల ఓ వినియోగదారుడు రూ.749 జియో రీచార్జ్ చేసినప్పుడు ఈ అదనపు చెల్లింపును గమనించారు. అయితే గూగుల్ రూ.100 లోపు రీచార్జ్లపై ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదు.రూ.100 నుంచిరూ. 300 లోపు రీచార్జ్లను రూ.2, రూ.300 కంటే ఎక్కువ రీచార్జ్లపై రూ.3 చార్జీలను వసూలు చేస్తుంది.

గూగుల్ ఇటీవల భారతీయ వినియోగదారుల కోసం తన సేవా నిబంధనలను నవీకరించింది. అయితే ఈ జోడింపు నవంబర్ 10 నవీకరణలో భాగమా? అనేది అస్పష్టంగానే ఉంది. లావాదేవీని పూర్తి చేయడానికి ముందు వర్తించే ఫీజుల గురించి వినియోగదారులకు తెలియజేయజేస్తామని నిబంధనలు పేర్కొంటున్నాయి. కంపెనీ ఇష్టానుసారం ఫీజులను నిర్ణయించవచ్చని నిబంధనలు కూడా పేర్కొన్నాయి. అయితే వినియోగదారులు రీచార్జ్ను ఆయా కంపెనీ యాప్ల నుంచి గూగుల్ పే ద్వారా చేస్తే మాత్రం అదనపు చార్జీలు వర్తించడం లేదు.

## భారత్లో స్పేస్ ఎకానమీ దూకుడు



న్యూఢిల్లీ : 2040 నాటికి భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ ఏకంగా రూ.3.2 లక్షల కోట్లకు ఎదుగుతుందని అప్పటికి శాస్త్రవేత్తలకు కూడా మెరుగైన పని వాతావరణం నెలకొంటుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక, అణు ఇంధన, అంతరిక్ష శాఖ మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.ఏకేడీ వంటి కొన్ని విదేశీ సంస్థలు 2040 నాటికి 100 బిలియన్ డాలర్లకు భారత స్పేస్ ఎకానమీ ఎదుగుతుందని అంచనా వేస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం మన స్పేస్ ఎకానమీ కేవలం 80 లక్షల డాలర్లుగా ఉందని అన్నారు.విదేశీ శాటిలైట్ లాంచ్లతో మనం భారీగా ఆర్జించే అవకాశం ఉందని సింగ్ పేర్కొన్నారు. ఇస్రో రాకెట్ లాంఛ్ 60వ వార్షికోత్సవాల నేపథ్యంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా తరహాలో జాతీయ పరిశోధనా ఫౌండేషన్ అనుసంధాన్ ఏర్పాటుతో భారత్లో అంతరిక్ష పరిశ్రమ మెరుగైన వృాఎద్ధి సాధిస్తుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు.

## 19 ఏళ్లకే బిలియనీర్..

### ఎవరీ క్లెమెంటే డెల్ వెచియో?



ప్రతి ఏటా మాదిరిగానే ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాను విడుదల చేసింది. సాధారణంగా బిలియనీర్స్ కాబితాలో ఎక్కువగా సీనియర్ పారిశ్రామిక వేత్తలు ఉంటారని అందరికి తెలుసు. కానీ ఈ ఏట మాత్రం అందరి దృాఎష్టి 'క్లెమెంటే డెల్ వెచియో పై పడింది. ఇంతకీ ఇతడెవరు? ఇతని సంపద ఎంత అంటే క్లెమెంటే డెల్ వెచియో వయసు కేవలం19 సంవత్సరాలు మాత్రమే. కానీ ఇతడు బిలియనీర్ల కాబితాలో చేరిన అతి పిన్న వయస్కుడిగా రికార్డ్ క్రియేట్ చేసాడు. నిజానికి క్లెమెంటే తండ్రి ఇటాలియన్ బిలియనీర్ 'లియోనార్డో డెల్ వెచియో'. ఇతడు ప్రపంచంలోనే అతిపెద్ద ఐ-గ్లాసెస్ (కళ్లద్దాలు) సంస్థ మాజీ చైర్మన్. ఈయన గతేడాది జూన్లో 87వ ఏట కన్నుమూశారు. ఆ తరువాత ఇతని ఆస్తి (25.5 బిలియన్ డాలర్లు) అతని భార్య, ఆరుగురు పిల్లలకు సంక్రమించింది. తండ్రి ఆస్తిలో సుమారు 12.5 శాతం వాటాను వారసత్వంగా పొందిన క్లెమెంటే డెల్ వెచియో తన 18 సంవత్సరాల వయస్సులో బిలియనీర్ అయ్యాడు. ఫోర్బ్స్ ప్రకారం.. ఇతని సంపద 4 బిలియన్ డాలర్లుగా ఉంది (భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ. 30వేల కోట్ల కంటే ఎక్కువ). క్లెమెంటే డెల్ వెచియో ప్రపంచ ధనవంతుల జాబితాలో ఒకరుగా ఉన్నప్పటికీ.. చదువు మీద ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆసక్తి ఉన్న ఇతడు రాబోయే రోజుల్లో ఈ రంగంలోనే ముందుకు వెళ్లాలని యోచిస్తున్నట్లు సమాచారం.క్లెమెంటే డెల్ వెచియో ఇటలీలో అనేక విలాసవంతమైన ఆస్తులను కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో లేక్ కోమోలోని విల్లా, మిలన్లోని అపార్ట్మెంట్ వంటివి ప్రధానంగా చెప్పుకోదగ్గవి.

### ఎస్ఎమ్ఈల కోసం

## బీఎస్ఈ కొత్త మార్గదర్శకాలు




బీఎస్ఈ లోని ఎస్ఎమ్ఈ ప్లాట్ఫామ్ నుంచి ప్రధాన బోర్డుకు మారాలనుకుంటున్న చిన్న, మధ్య తరహా సంస్థల కోసం బీఎస్ఈ కొత్త మార్గదర్శకాల్ని జారీ చేసింది. వచ్చే ఏడాది నుంచి తాజా మార్గదర్శకాలు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. తాజా మార్గదర్శకాల ప్రకారం.. బీఎస్ఈ ప్రధాన బోర్డుకు మారాలనుకుంటున్న ఏ సంస్థ అయినా మూడు సంవత్సరాల పాటూ ఎస్ఎమ్ఈ ప్లాట్ఫామ్లో ఉండాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండేళ్ల పాటూ మెరుగైన నిర్వహణ లాభాలను నమోదు చేయాలి. గడిచిన రెండు సంవత్సరాల్లో సంస్థ నికర విలువ రూ.15 కోట్లుగా ఉండాలి. కంపెనీ పెయిడ్-అప్ మూలధనం రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఉండాలి. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.25 కోట్లు ఉండాలి. అలాగే 250 మంది వాటాదారులను కలిగి ఉండాలి. జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ వద్ద ఎటువంటి దివాలా పిటిషన్ ఉండకూడదు. గత మూడు సంవత్సరాలుగా సదరు ఎస్ఎమ్ఈపై కానీ, కంపెనీ ప్రమోటర్లకు వ్యతిరేకంగా గానీ ట్రేడింగ్ నిలిపివేయటం వంటి నియంత్రణ చర్యలు తీసుకొని ఉండరాదు. ఈ కొత్త మార్గదర్శకాలు 2024 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని బీఎస్ఈ ప్రకటించింది. ఇప్పటివరకు బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కింద 464 కంపెనీలు లిస్ట్ అవ్వగా.. అందులో 181 సంస్థలు ప్రధాన బోర్డుకు మారాయని పేర్కొంది.

## టీవీఎస్ నుంచి వరుస ఎలక్ట్రిక్ టూవీలర్లు



దిల్లీ: వచ్చే ఏడాది వ్యవధిలో తమ విద్యుత్ ద్విచక్ర వాహన పోర్ట్ఫోలియోను విస్తరిస్తామని టీవీఎస్ మోటార్ తెలిపింది. వివిధ ధరల శ్రేణితో కస్టమర్లకు చేరువవుతామని పేర్కొంది. ప్రస్తుతం ఈ కంపెనీ రెండు ఇ-స్కూటర్లను విక్రయిస్తోంది. రాబోయే రోజుల్లో విక్రయ మౌలిక వసతులను సైతం విస్తరిస్తామని తెలిపింది. ఓ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ను కూడా అభివృాఎద్ధి చేస్తున్నట్లు వెల్లడించింది.వచ్చే ఏడాది వ్యవధిలో 5- 25 కిలోవాట్ల మధ్య శ్రేణిలో వరుస స్కూటర్లను విడుదల చేస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ డైరెక్టర్ సీఈఓ కె.ఎన్.రాధాకృాఎష్ణన్ తెలిపారు. ఇప్పటికే మార్కెట్లో ఉన్న తమ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్ కు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని పేర్కొన్నారు. దీంతో నెలవారీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 25 వేల యూనిట్లకు పెంచినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దీన్ని మరింత పెంచుతామని పేర్కొన్నారు.ప్రస్తుత త్రైమాసికంలోనే టీవీఎస్ తమ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ టీవీఎస్ ఎక్స్ విక్రయాలను ప్రారంభించనుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తమ ఇ-స్కూటర్ల కోసం 400 టచ్పాయింట్లు ఉన్నాయని రాధాకృాఎష్ణన్ తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త ఉత్పత్తుల వరుస విడుదల నేపథ్యంలో మౌలిక వసతులను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు.మరోవైపు ఎగుమతుల గురించి మాట్లాడుతూ.. వచ్చే రెండు, మూడు త్రైమాసికాల్లో ఐక్యూబ్ చాలా మార్కెట్లలోకి విస్తరిస్తుందని రాధాకృాఎష్ణన్ తెలిపారు. ఐరోపా మార్కెట్లోకీ ప్రవేశిస్తామన్నారు. స్పష్టమైన వ్యూహం, ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని.. దశలవారీగా ఇతర మార్కెట్లకూ విస్తరిస్తామని పేర్కొన్నారు. దేశీయ, విదేశీ విపణుల్లో టీవీఎస్ ఎక్స్ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.




# ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

● ఉగ్రవాదం అణచివేతకు ఏమాత్రం వెనుకాడడం లేదు ● మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ
● విదేశాల్లో పెళ్లిళ్ల ట్రెండ్‌పై మోడీ ఆవేదన ● భారత్‌లోనే పెళ్లి వేడుకలు జరుపుకోవాలి
● దేశంలోని సొమ్ము పరాయి ప్రాంతానికి వెళ్లరాదు ● పెళ్లి షాపింగ్ సమయంలో దేశవాళీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలి ● ప్రధాని మోడీ పిలుపు



న్యూఢిల్లీ : ముంబయి ఉగ్ర వాడి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తన 'మన్ కీ బాత్'లో ఉగ్రవాదం గురించి ప్రస్తావించారు. ఇదే రోజు (నవంబర్ 26న) భారత్ అత్యంత కిరాతక దాడి ఎదుర్కొన్నదని, కాని ఆ మారణకాండ ప్రభావం నుంచి దేశం కోలుకున్నదంటే అది దేశ సత్తాకు నిదర్శనమని మోడీ పేర్కొన్నారు. దేశం ధైర్యంగా 'ఉగ్రవాదాన్ని అణచివేస్తోంది' అని ప్రధాని మోడీ చెప్పారు. ముంబయి దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మోడీ శ్రద్ధాంజలి ఘటించారు. దేశం ఆ సాహస అమరవీరులను స్మరించుకుంటున్నదని ఆయన చెప్పారు. నవంబర్ 26 మరొక కారణంగా కూడా ముఖ్యమైనదని, 1949లో రాజ్యాంగ సభ ఇదే రోజు భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. '2015లో బిఆర్ అంబేద్కర్ 125వ జయంతిని మనం జరుపుకుంటున్నప్పుడు నవంబర్ 26ను రాజ్యాంగా దినోత్సవంగా పాటించాలనే ఆలోచన వచ్చిందని నాకు గుర్తు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అని మోడీ చెప్పారు. ఇది ఇలా ఉండగా, దేశంలోని కొన్ని ఉన్నత కుటుంబాలు విదేశాల్లో వివాహ వేడుకలు చేసుకోవడాన్ని కూడా ప్రధాని మోడీ 'మన్ కీ బాత్' లో ప్రస్తావించారు. ఈ వేడుకలను భారత్‌లోనే చేసుకోవాలని వారికి మోడీ విజ్ఞప్తి చేశారు. అందువల్ల దేశంలోని సొమ్ము దేశాన్ని వీడి వెళ్లదని ప్రధాని అన్నారు. వివాహాల కోసం షాపింగ్ చేసేటప్పుడు ఇండియాలో తయారైన ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. 'పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. ఈ సీజన్‌లో రూ. 5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని కొన్ని వాణిజ్య సంస్థలు అంచనా వేస్తున్నాయి. పెళ్లిళ్ల కోసం షాపింగ్‌కు వెళ్లినప్పుడు దేశవాళీ ఉత్పత్తుల కొనుగోలుకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వండి' అని మోడీ సూచించారు. 'వివాహాల అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు ఒక అంశం నన్ను చాలా కాలంగా ఇబ్బంది పెడుతోంది. నా మనసులోని ఆవేదన నా కుటుంబ సభ్యులకు కాకుండా ఎవరికి చెబుతాను? ఒక్కసారి ఆలోచించండి. ఇవాళ ఒక కొత్త ట్రెండ్ నడుస్తోంది. కొందరు పెద్ద కుటుంబాల వారు విదేశాలు వెళ్లి అక్కడ వివాహాలు చేసుకుంటున్నారు. అంత అవసరం ఉందా?' అని మోడీ అన్నారు. అదే ఇండియాలోనే వివాహ సంబరాలు చేసుకుంటే దేశ ప్రజల మధ్య చేసుకున్నట్లుఉంటుందని, దేశంలోని సొమ్ము దేశంలోనే ఉంటుందని ప్రధాని అన్నారు. ఇక్కడి ప్రజలకే సేవల రూపంలో కానీ, మరొక రూపంలో కానీ అవకాశాలు ఇచ్చినట్లు కూడా ఉంటుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. పేద ప్రజలు కూడా మీ వివాహాల గురించి తమ పిల్లలకు గొప్పగా చెబుతారని, వోకల్ ఫర్ లోకల్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లినట్లు అవుతుందని ఆయన అన్నారు. తన ఆవేదన తప్పనిసరిగా ఉన్నత కుటుంబాల వారు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు మోడీ చెప్పారు. గత నెల ఫెస్టివ్ సీజన్‌లో 'వోకల్ ఫర్ లోకల్' ప్రాధాన్యం గురించి తాను చెప్పానని, ఆ తరువాత కొన్ని రోజులకే దీపావళి, రాఖీ, ఛాత్ పండుగల్లో రూ. 4 లక్షల కోట్లు విలువ చేసే స్వదేశీ ఉత్పత్తుల వ్యాపారం జరిగిందని ప్రధాని వివరించారు. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరిచారని ఆయన తెలిపారు. ఇవాళ మన పిల్లలు సైతం షాపులో ఏదైనా కొనుగోలు చేసినప్పుడు ఆ వస్తువు ఇండియాలో తయారైందా లేదా అని దానిపై చూసి కొనుగోలు చేయడం మొదలైందని ఆయన చెప్పారు. అభివృద్ధి భారత– అభ్యుదయ భారతానికి 'వోకల్ ఫర్ లోకల్' అనేది చాలా కీలకమని ఆయన అన్నారు. ఇది బలపడితే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ఉపాధికి గ్యారెంటీ ఉంటుందని, ఇది దేశాభివృద్ధికి దారి తీస్తుందని మోడీ సూచించారు.

# వోట్లు వేసుకుంటూ సెల్ఫీలు

● సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన పోస్టులు ● వారిపై చర్యలకు సిద్ధమైన ఎన్నికల అధికారులు



జైపూర్ : శనివారం రాజస్థాన్‌లో శాసనసభ ఎన్నికల సందర్భంగా వోటింగ్ జరుగుతుండగా, పలు ప్రాంతాల్లో చెదురుమదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. పురుషులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే, కొంత మంది యువకులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించించారు. అంతే కాకుండా, వోటు వేసేటప్పుడు వారి ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వారిపై చర్యలకు ఎన్నికల అధికారులు సిద్ధమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో, పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్‌లను తీసుకువెళ్లి, వోటు వేసేటప్పుడు వారి ఫోటో తీసి, ఆపై సోషల్ మీడియాలో షేర్ చేసే చాలా మంది కార్యకర్తలు, వోటర్లు ఉన్నారు. ఈ ఘటన తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. రాజస్థాన్‌లోని కోటాలో అటువంటి పోలింగ్ బూత్‌లు చాలా ఉన్నాయి. వోటర్లు తమ వోటు వేసేటప్పుడు ఫోటోలను క్లిక్ చేసి వాటిని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఎవరైనా వోటరు ఇలా చేస్తే ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించినట్లే అని అన్నారు. మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ వోట్లు వేస్తూ ఫోటోలు క్లిక్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేసిన వోటర్లు చాలా మంది ఉన్నారు. ఆ తరువాత ఆ వోటర్లు అందరిపై మళ్లీ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల లోపల మొబైల్ ఫోన్లను నిషేధించారు. అయినప్పటికీ, చాలా మంది వోటర్లు ఈ సూచనలను పట్టించుకోలేదు. ఈవీఎం మెషీన్ల నుండి వోటు వేసేటప్పుడు ఫోటోలు తీయడమే కాకుండా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో బాధ్యతారహితంగా పంచుకున్నారు. ఇలా చేయడం వల్ల వోట్ల గోప్యత ఉల్లంఘించినట్లు అవుతుంది. పోలింగ్ కేంద్రాలకు చేరుకునే వోటర్లు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించేలా సంబంధిత అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. తద్వారా పోలింగ్ కేంద్రం వెలుపల ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలనూ అడ్డుకోవచ్చు. కానీ యువకులు ఏకంగా ఇవిఎంల దగ్గరకు వెళ్లి వోట్లు వేస్తూ వీడియోలు తీసుకోవడం పట్ల కూడా ఎన్నికల అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు మొబైల్ ఫోన్‌ను తీసుకువెళ్లకూడదని, ఒకవేళ ఎవరైనా దానిని తీసుకువెళితే పోలింగ్ బూత్ బృందం సీజ్ చేసి చర్యలు తీసుకోవచ్చని ఏడీఎం సిటీ బ్రిజ్‌మోహన్ బైర్వా తెలిపారు. ఈ ఘటన మాత్రం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ప్రజల సర్కార్ ఎలా ఉంటుందో చూపిస్తాం

● కాళేశ్వరంలో జరిగి దోపిడీని కక్కిస్తాం ● ఆ ప్రాజెక్ట్ భూమిలో కుంగిపోతోంది
● ఇందులో కేసీఆర్ లక్ష కోట్ల దోపిడీ చేశారు ● ఇసుక, మద్యంతో పాటు వ్యాపారాలు కేసీఆర్ కుటుంబం చేతిలో ఉన్నాయి
● పేదల నుంచి 20 లక్షల ఎకరాల భూమిని లాక్కున్నారు ● ఆరుగాలం కష్టపడి విద్యార్థులు పరీక్షలు రాస్తే పేపర్ లీక్ అవుతోంది ● దళిత బంధు స్కీమ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొకరి దగ్గర మూడు లక్షలు దోచుకున్నారు
● మాది దళిత ఆదివాసి, పీడిత పాలిత సర్కార్ ● సంగారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం కేసీఆర్ దోచుకున్న డబ్బులను ప్రజల బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు రాహుల్ గాంధీ జోగిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బహిరంగ సభలో మాట్లాడుతూ... దొరల సర్కార్‌కు ప్రజల సర్కార్ మధ్య పోటీ జరుగుతుంది. ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన హైదరాబాద్‌ని కూడా కాంగ్రెస్ పార్టీ అభివృాఎద్ధి చేసింది. కేసీఆర్ కాళేశ్వరంలో ఎంత దోపిడీ చేశారో అంత కక్కిస్తాను. కాళేశ్వరం ప్రాజెక్ట్ భూమిలో కుంగి పోతుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ లక్ష కోట్ల దోపిడీ చేశారు. ఇసుక, మద్యంతో పాటు వ్యాపారాలు కేసీఆర్ కుటుంబం చేతిలో ఉన్నాయి. మీ చేతిలో ధరణి ఉంది. పేదల నుంచి 20 లక్షల ఎకరాల భూమిని లాక్కున్నారు.ఆరుగాలం కష్టపడి విద్యార్థులు పరీక్షలు రాస్తే పేపర్ లీక్ అవుతోంది. దళిత బంధు స్కీమ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొకరి దగ్గర మూడు లక్షలు దోచుకున్నారు. మాది దళిత ఆదివాసి, పీడిత పాలిట సర్కార్. మీది దొరల సర్కార్ అయ్యింది. ప్రజల సర్కార్ అంటే ఎలా ఉంటాదో నేను చెబుతా అని రాహుల్‌గాంధీ తెలిపారు.ఎప్పుడైతే కాంగ్రెస్ సర్కార్ వస్తుందో మొట్టమొదటగా ఆరు అంశాల మీద మా మొదటి నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్యాస్‌తో పాటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్, ఎవరికైతే ఇళ్లు లేవో వారికి 5 లక్షల రూపాయలు, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, ప్రతి మండలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. తెలంగాణలో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను కాంగ్రెస్ తొక్కి పడేసింది. బీజేపీ, బీఆర్ఎస్ , ఎంఐఎం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటయ్యాయి నాపై కేంద్రప్రభుత్వం 24 కేస్‌లు పెట్టింది. బీఆర్ఎస్ నేతలపై ఈడీ, ఐటీ దాడులను మోదీ సర్కార్ చేయట్లేదు. మోదీ పూర్తి మద్దతు కేసీఆర్‌కు ఉంది. లోక్‌సభలో మోదీకి కేసీఆర్ మద్దతు. ఇక్కడ కేసీఆర్ మోదీకి మద్దతు ఉంటుంది అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

## రాష్ట్ర సంపదను కేసీఆర్ కుటుంబం పంది కొక్కుల్లా మెక్కింది



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృ ఎతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం మర్లపాడులో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సత్తుపల్లి శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాగమయి దయానంద్ ప్రజా సేవ చేసిన నాయకులని అన్నారు. కొంతమంది పారిశ్రామికవేత్తలు సంచులతో డబ్బులు వెదజల్లి బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా చేస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలలో మాత్రమే ఇక్కడ అభివృాఎద్ధి జరిగిందని, గత పది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ హయాంలో ఇక్కడ ఒక్క అభివృాఎద్ధి పని జరగలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పందికొక్కుల్లాగా దోపిడి చేసి తెలంగాణ సంపదను దోచుకున్నారని భట్టి విక్రమార్క ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరూ భారీ మెజారిటీతో గెలుపొందనున్నాని, కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు కాబోతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా రుణమాఫి చెయ్యని కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి ఉందా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి రైతుకు ఎకరానికి రూ.15000 ఇస్తామని హామీ ఇచ్చారు. రైతు కూలీలకు రూ.12000 వేలు ఇస్తామని చెప్పారు. ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు అందజేస్తామని, నిరుద్యోగం లేకుండా చేస్తామని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఎలా సాధ్యమవుతుందని కేసీఆర్, కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని, ఈ విషయంలో వారికి సిగ్గుండాలని భట్టి విక్రమార్క మండిపడ్డారు. తెలంగాణలో సంపద బాగా ఉందని, అయితే కేసీఆర్ కుటుంబం పంది కొక్కుల్లా మెక్కారు.

# కేసీఆర్ లక్ష కోట్లు దోచాడు

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీఎం కేసీఆర్.. బక్కోడు అయితే బుక్కెడు బువ్వ తినాలి కానీ లక్ష కోట్లు,10వేల ఎకరాలు దోచాడని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవ చేశారు. ఆదివారం నాడు నారాయణపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ మాట్లాడుతూ...నారాయణపేట గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా. 60 ఏళ్ల కళ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి కాంగ్రెస్ రుణం తీర్చుకుంది. రాష్ట్రం వస్తే అభివృాఎద్ధి జరుగుతుందని నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష కానీ అది తీరలేదు. ఒకప్పుడు రాజేందర్‌రెడ్డిని నన్ను లవకుశలు అనే వారు. కానీ ఇప్పుడు ఆయన నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచాడు. అభివృద్ధి కోసం పార్టీ ఫిరాయించి ఉంటే ఎందుకు రైల్వేన్ మంజూరు కాలేదు. కొడంగల్ – నారాయణపేట పథకం పూర్తి కాలేదు. ఇక్కడ సాగునీరు అందించి రైతుల కాళ్లు కడుగుతా అన్న నువ్వు, మీ సీఎం ఎందుకు నీరు ఇవ్వలేదు. మీహయాంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయం ఎందుకు ఏర్పాటు కాలేదు. రాష్ట్రంలో తొలి మున్సిపాలిటీ ఉంటే ఎందుకు అభివృాఎద్ధి జరగలేదు. ఈ ఎమ్మెల్యే చవట దద్దమ్మ కాబట్టి ఈ ప్రాంతం వెనుకబడింది. చిట్టెం కుటుంబం రక్తంలోనే సేవ చేసే లక్ష్యం ఉంది అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నారాయణపేట ఎత్తిపోతల పథకం చేపట్టాలని నర్సిరెడ్డి కళ. జీవో 69 ద్వారా 8.5 టీఎంసీల నీటితో ఈ ప్రాజెక్ట్ కట్టి ప్రతి ఎకరాకు నీరు అందించి అన్ని చెరువులు నింపాలని ఆ జీవో తీసుకువచ్చాం. కానీ ఆ పథకాన్ని కేసీఆర్ ఆటకెక్కించారు. రెండుసార్లు బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో ఈ నియోజకవర్గం అభివృాఎద్ధి జరగలేదు. కొడంగల్‌ని ఎలా అయితే అభివృాఎద్ధి చేస్తానని చెప్పానో అలా నారాయణపేటను



అభివృాఎద్ధి చేసే బాధ్యత నాది. కొత్త మండలాలు ఏర్పాటు నా దృా ఎష్టికి వచ్చాంది.. ఆ మండలాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తాం అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈనియోజకవర్గ ఎమ్మెల్యేను రాయచూర్కు పంపుదాం.. ఆయన బాస్‌ను ఫార్మ్ హౌస్‌కు పంపుదాం. ఇద్దరి కోరిక వారం రోజులల్లో నెరవేరుతాయి. కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చలేదు. కేసీఆర్ అంటున్నాడు నేను బక్కోన్ని నన్ను కొట్టడానికి కాంగ్రెస్ వారు గుంపులుగా వస్తున్నారని కానీ ఆయన లక్ష కోట్లు దోచేశారు. కేసీఆర్‌ని ఖచ్చితంగా విడిచిపెట్టం. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేసీఆర్‌కి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం కట్టిస్తాం. ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ ప్రకటించింది వాటిని అమలు పరుస్తాం. ప్రతి మహిళకు ఒకటో తేదీన 2500 రూపాయలు మీ అకౌంట్లలో వేస్తాం, 500కు సిలిండర్ అందిస్తాం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మీలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలి అని నిర్ణయం తీసుకున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఫామ్‌హౌస్ సీఎం తెలంగాణకు అవసరమా?

● తన కొడుకు సీఎం కావాలని కేసీఆర్ తహతహ ● రాష్ట్ర ప్రజల భవిష్యత్ గురించి పట్టించుకోని సీఎం ● ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతల్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎదగనివ్వలేదు ● బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై ప్రధాని మోడీ విమర్శలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నిర్మల్ బీజేపీ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. ఫామ్‌హౌస్ సీఎం.. తెలంగాణకు అవసరమా? అని ప్రధాని ప్రశ్నించారు. తన కొడుకు సీఎం కావాలని కేసీఆర్ తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతల్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎదగనివ్వలేదని ఆరోపించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శించారు. నమ్మద్రోహం తప్ప బీఆర్ఎస్ చేసిందేమి లేదని, కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి చింత లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసువు బోర్డు ఏర్పాడు చేస్తామని కేంద్రం ఇప్పటికే ప్రకటించిందని మోదీ తెలిపారు. 10 ఏళ్లలో 4 కోట్ల మందికి పక్కా ఇళ్లు ఇచ్చామని తెలిపారు. నిర్మల్‌లో బొమ్మల పరిశ్రమను బీఆర్ఎస్ పట్టించుకోలేదని మండిపడ్డారు.

## బీఆర్ఎస్, బీజేపీ నేతలది అబద్ధపు ప్రచారం

● ఎన్నికల కోసం కేసీఆర్ అబద్ధాలు చెప్తున్నారు
● కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు తాజ్‌కృాఎష్ణా హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...కర్నాటకలో సమస్య ఉంటే హైదరబాద్‌లో ప్రొటెస్ట్ చేస్తారా. కర్ణాటక రైతుల పేరుపై తెలంగాణలో నిరసన చేసేవాళ్లు కర్ణాటక రైతులు కాదు. సీఎం కేసీఆర్‌ని కర్ణాటకకు రమ్మని ఓపెన్ ఛాలెంజ్ చేశాను. కానీ రాలేదు. ఈరోజు కూడా కేసీఆర్‌ని కర్ణాటక రమ్మని ఆహ్వానిస్తున్నాను. కేసీఆర్ కర్ణాటక వచ్చి అక్కడి ప్రభుత్వ పాలన చూడాలి. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కర్నాటక వచ్చి ఆ రాష్ట్ర అభివద్ధిని చూడాలని కోరుతున్నాను. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుంది. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు అవుతాయి. కర్ణాటకలో మేం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు అని సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్, కేటీఆర్, బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధం. గ్యారెంటీ స్కీంల అమలు కోసం మేం ప్రమాణస్వీకారం చేసిన రోజే కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటకలో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారు. ఎన్నికల కోసం కేసీఆర్ అబద్ధాలు చెప్తున్నారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటీ పథకాలు కర్ణాటక రాష్ట్రంలో అమలవుతున్నాయి. ఇంకో గ్యారెంటీ పథకాన్ని కర్ణాటక రాష్ట్రంలో జనవరిలో మొదలు పెడతాం. గ్యారెంటీ పథకాలకు బడ్జెట్ కేటాయిస్తాం.కర్ణాటకలో మా కంటే ముందున్న బీజేపీ ప్రభుత్వం 600 హామీలు ఇచ్చి, కనీసం 10 శాతం కూడా హామీలను కూడా అమలు చేయలేకపోయింది. కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేరని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. బిల్డర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నామని మంత్రి కేటీఆర్ చేస్తున్న ప్రచారం అబద్ధం. మాజీ సీఎం యాద్యురప్ప అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. కర్ణాటకలో గత బీజేపీ ప్రభుత్వం 40% కమీషన్ తీసుకుందని కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆరోపించింది అని సిద్ధరామయ్య పేర్కొన్నారు

## ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవి



● బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు భూకబ్జాలకు పాల్పడ్డారు
● ప్రజాప్రతినిధులు ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే పార్టీ విధానంగా మారింది ● కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చింది
● కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఈ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ పదేళ్ల పాలన పూర్తిగా అవినీతిమయమైందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేలు, మంత్రులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే ఆ పార్టీ ఎమ్మెల్యేల విధానంగా మారిందని మండిపడ్డారు.బీజేపీ గెలిస్తే మక్తల్, నారాయణపేటలలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అవినీతి వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా బీఆర్ఎస్‌కు వేసినట్లే అవుతుందని, వారు కేసీఆర్‌కు అమ్ముడుపోతారని ఆరోపించారు



# అది బేవర్స్ బస్సు యాత్ర

## బుద్ధా వెంకన్న

నరసావురం, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం, జనసేన కూటములు అధికారంలోకి వస్తే నాలుగున్నరేళ్లలో వైసీపీ విపక్షాలపై పెట్టిన అక్రమ కేసులన్నింటిని ఎత్తివేస్తామని, అధికారంలోకి రాగానే మొదటి సంతకం దీనిపైనేనని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా నరసావురంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ చేపడుతున్నది బీసీ యాత్ర కాదని, బేవర్స్ బస్సు యాత్ర అని విమర్శించారు. బస్సుల్లో మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు ఫుల్.. సభలకు జనం నిల్ అంటూ ఎద్దేవా చేశారు. జగన్ మంత్రివర్గంలో ఉన్న వారంతా పని లేని మంత్రులని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఇంతవరకు ఎవరికీ టిక్కెట్లు కేటాయించలేదని, ఒకవేళ ఎవరైనా పార్టీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నా అది అవాస్తవమని బుద్ధా వెంకన్న అన్నారు. చంద్రబాబు మళ్లీ జనంలోకి వస్తే రాష్ట్రంలో జన సునామీనేనని, పొత్తులపై చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానికి పార్టీ శ్రేణులంతా కట్టుబడి ఉంటామన్నారు.

సోమవారం నుంచి రాజోలు నియోజకవర్గంలో జరిగే నారా లోకేష్ యాత్రలో టీడీపీతో పాటు జనసేన కూడా పాల్గొంటుందన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రభావం ఆంధ్రప్రదేశ్పై ఉండకపోవచ్చని బుద్ధా వెంకన్న వ్యాఖ్యానించారు.

# వెంకన్న సన్నిధిలో ప్రధాని మోడీ

- ప్రత్యేక విమానంలో తిరుపతికి రాక
- స్వాగతం పలికిన ఏపీ గవర్నర్, సిఎం
- నేటి ఉదయం వెంకటేశ్వరుని దర్శించుకోనున్న నరేంద్ర మోడీ





తిరుపతి.... తెలంగాణ ప్రచారంలో బిజీబిజీగా ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం, తిరుపతి చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ప్రయతేక విమానంలో తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారుజ ప్రదాని మోడీకి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఏపి సిఎం జగన్లు ఆహ్వానం పలికారు. . అక్కడి నుంచి నుంచి నేరుగా తిరుమల చేరిన ప్రధాని రాత్రి బస చేపి 27వ తేదీ ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు.

ఇందుకు సంబంధించిన అనంని ఏర్పాట్లను అధికారులు చేసారు. అనంతరం తిరుపతికి చేరుకొని.. అక్కడి నుంచి హైదరాబాద్కు బయలుదేరి వెళతారు.కాగా, ప్రధాని మోడీ, సీఎం జగన్ పర్యటనల నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోడీ విమానాశ్రయం నుంచి తిరుమల కొండపైకి చేరుకునే రోడ్డు మార్గం వెంబడి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే తిరుమల అంతటా భద్రత కట్టుదిట్టం చేపిన ఎస్పిజి బలగాలు అతిథి గృహాలను తమ ఆధీనంలోకి తీసుకున్న విషయం విదితమే.

# జగన్ సీఎం అయ్యాక రూ.4లక్షల కోట్ల ప్రజాధనం లూటీ

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని సీఎం జగన్ మోహన్రెడ్డి రూ.లక్షల కోట్లు సంపాదించారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు పేదరికంలో ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబం దోపిడీతో రూ.5లక్షల కోట్లు ఆర్జించింది. 2003లో వైఎస్ కుటుంబం రూ.9.19 లక్షలకు ఐటీ రిటర్న్లు దాఖలు చేసింది. 2004 ఎన్నికల సమయంలో డబ్బులు లేక అవస్థలు పడింది. ఆ సమయంలో వారికి ఉన్న ఒకే ఒక ఇల్లు అమ్మేందుకు సిద్ధపడ్డారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ పాదయాత్ర చేసి ప్రజలను మభ్యపెట్టారు. 2004లో వైఎస్ అధికారంలోకి వచ్చాక జగన్ రూ.లక్ష కోట్లు సంపాదించారు. క్విడ్ప్రోకో కింద సీబీఐ 11 కేసులు నమోదు చేసింది. 8 ఛార్జిషీట్లు దాఖలు చేసి రూ.45 వేల కోట్ల ఆస్తులను సీబీఐ అధికారులు సీజ్ చేశారు. ఆ తర్వాత ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి జగన్ అధికారంలోకి వచ్చారు. జగన్ సీఎం అయ్యాక రూ.4లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. దేశంలోనే అత్యంత సంపన్నుడిగా ఆయన మారారు. ప్రజల ధనం దోపిడీ చేసి ఈ స్థాయికి వచ్చారు. జగన్ దోపిడీపై పిల్ వేస్తే హైకోర్టు నోటీసులు కూడా ఇచ్చింది. రూ.లక్షల కోట్లు దోచిన జగన్రెడ్డి పదేళ్లుగా బెయిల్పై ఉన్నారు. డబ్బు, అధికారం అండతో వ్యవస్థలను ఆయన మేనేజ్ చేస్తున్నారు. పిక్ పాకెట్ కేసులో కూడా కోర్టుకు వెళ్లకుంటే వారెంట్ ఇస్తారు. కానీ లక్షల కోట్లు దోచుకున్న జగన్ మాత్రం సంవత్సరాల తరబడి కోర్టుకు వెళ్లడం లేదు. దోపిడీ సొమ్ముతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ ఏ సభకు వెళ్లినా తాను అత్యంత పేదవాడిని అని మాట్లాడుతున్నారు. 20 సంవత్సరాల క్రితం పేదవాడిగా ఉన్న వైఎస్ఆర్, జగన్ నేడు కోట్లకు పెడిగెలెత్తారు. 2003లో వైఎస్ఆర్ కుటుంబం కడు పేదది. అందులో ఎటువంటి సందేహం లేదు. 2003లో వైఎస్ఆర్ ఫ్యామిలీ ఐటీ రిటర్న్ చూస్తే అర్థమౌతుంది. జగన్ అన్ని దుర్మార్గాలు చేసి ఈ స్థాయికి వచ్చాడు. 2003లో వైఎస్ కుటుంబ ఐటీ రిటర్న్ల ప్రకారం ఆస్తి రూ.9,19,951 మాత్రమే. అధికారంలోకి వచ్చాక ప్రజానీకానికి సేవ చేయాలిగానీ.. జగన్ లాగ మోసం చేయకూడదు. ప్రజా ప్రతినిధులు ఎప్పుడూ సంక్షేమం కోసం పనిచేయాలి గాని సంక్షోభం సృష్టించకూడదు. ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోరాలి. జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి, తన అధికారాన్ని ఉపయోగించుకొని కోట్లు వెనకేసుకున్నారు. జగన్ అవినీతిని చట్టబద్దత చేస్తూ ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో జగన్ కోట్లాది రూపాయలు దిగమింగారు. సహజ వనరులను కూడా దోచుకు తింటున్నారు. లక్ష కోట్లు దోచుకున్నట్లు సాక్షాధారాలు చూపినా.. ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పినా వైసీపీ నాయకులు నోరు మెదపరు. నాలుగున్నర సంవత్సరాల్లో జగన్, జగన్ కుటుంబం, శ్రేయోభిలాషులు దోచుకున్నదానిపై హైకోర్టులో పిల్ వేస్తే హై కోర్టు మీకు నోటీసులు సర్వ్ చేసింది. దీనికి సమాధానం చెప్పే ధైర్యం వైసీపీ నాయకులకు ఉందా? పదేళ్లుగా జగన్ బెయిల్ పై తిరుగుతున్నారు. నేడు అధికారం, డబ్బు ఒకటయ్యాయి. ఎవరైనా సరే చిన్న పిక్ పాకెట్ దొంగ కేసు నమోదైనా అతనికి వెంటనే వారంట్ ఇచ్చి జైల్లో వేస్తున్నారు. అయితే జగన్ విషయంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని నాలుగు లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు. బెయిల్ పై పది సంవత్సరాల నుంచి తిరుగుతూ కోర్టుకు వెళ్లకుండా వ్యవస్థలను మెనేజ్ చేస్తున్నారు. జగన్ హయాంలో రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అరాచకాలు జరుగుతున్నాయి, ఇసుక, మద్యం దోపిడీ యదేచ్ఛకగా జగన్ అస్మదీయ సంస్థలకు చెందిన కాంట్రాక్టులు ఇచ్చారు. కాంట్రాక్టులన్నీ జగన్ సొంత మనుషులకిచ్చారు. అడిగే నాధుడు లేడు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకున్నారు. రాష్ట్రంలో పంచభూతాలను కూడా వదలలేదు. ప్రకృతి సంపద అయిన ల్యాండ్, శాండ్, మైన్ లను కొల్లగొడుతున్నారు. అక్రమ కేసుల్లో ఉన్న ముఖ్యమంత్రితో సహ నిందితుడు విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు రాష్ట్రంలో పడి దోచుకుంటున్నారు. క్విట్ ప్రోకో విధానం ద్వారా దోచుకుంటున్నారు. విశాఖపట్నం భూములు యదేచ్ఛగా దోచుకుంటున్నారు. బే పార్కు ఇలా దేన్నీ వదలడంలేదు. దేశంలోనే అత్యంత అవినీతి అనకొండగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తయారయ్యాడు. రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా లేదు. జగన్ అధికారాన్ని ఉపయోగించుకొని పెట్రేగిపోతున్నారు.

# అవుకు టన్నెల్ ప్రారంభోత్సవ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెండో సొరంగం పనులు పూర్తి
- సీఎం చేతుల మీదుగా 'గాలేరు-నగరి' కాలువ ద్వారా 20వేల క్యూసెక్కుల తరలింపే తరువాయి
- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : అవుకు రెండో టన్నెల్ సీఎం చేతుల మీదుగా ఈ నెల 30వ తేదీన ప్రారంభమవుతుందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. గాలేరు-నగరి సుజల స్రవంతి పథకం వరద కాలువలో అంతర్భాగమైన అవుకు టన్నెల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. శ్రీశైలానికి వరద వచ్చే 15 రోజుల్లోనే గాలేరు-నగరి వరద కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ ను నింపడానికి ఈ టన్నెల్ ఉపయోగపడుతుందని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. రాయలసీమలో సాగునీటి సౌకర్యాలను మరింత మెరుగు పరచడానికి ఈ ప్రాజెక్టు కీలకం కానుందన్నారు. శ్రీశైలనికి వరద వచ్చే రోజుల్లో రోజుకు 20వేల క్యూసెక్కుల చొప్పున 30 రోజుల్లో 38 టీఎంసీలను తరలించడమే లక్ష్యమన్నారు.

తద్వారా ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు, 640 గ్రామాల్లోని 20 లక్షల మందికి తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ఆయన పేర్కొన్నారు. గోరుకల్లు నుంచి 20వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 60 కి.మీ పొడవున వరద కాలువ, కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఫాల్ట్ జోన్ లో సొరంగానికి 165 మీటర్ల మేర సిమెంట్ కాంక్రీట్ తో లైనింగ్ చేసినట్లు జలవనరుల శాఖ అధికారులు మంత్రికి ఈ సందర్భంగా వివరించారు.

అసాధ్యమనుకున్న అవుకు రెండో టన్నెల్ తవ్వకం పనులు పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా 30వ తేదీన ప్రారంభమవుతుందన్నారు. అందులో భాగంగా ఆదివారం అరకు టన్నెల్ వద్ద హెలిప్యాడ్ నుంచి టన్నెల్స్ వరకు రహదారిని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు.సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని కూడా మంత్రి పరిశీలించి వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం

- దెందులూరు మండలం కొవ్వలి ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ, భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన హోమ్మంత్రి తానేటి వనిత
- ఎమ్మెల్సీ పండుల రవీంద్ర, ఎమ్మెల్యే కోఠారు అబ్బయ్య చౌదరి, జిల్లాపరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ పాల్గొన్నారు



దెందులూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్. అంబేద్కర్, డా. బాబూ జగ్జీవన్ రామ్ వారి ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం కోసం జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం కొవ్వలి గ్రామం దళితవాడలో ఎమ్మెల్సీ పండుల రవీంద్ర బాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణకు, గ్రామ కచేరి చావడి ప్రారంభోత్సవాలకు హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం రోజున డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ తమ చేతులమీదుగా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవంబర్ 26న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుగుతుంటే కొవ్వలి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణతో రెండు పండుగలు జరుగుతున్నాయన్నారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడం కోసం డా. బీఆర్ అంబేద్కర్, డా. బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు అహర్నిశలు కృషిచేశారన్నారు.

అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం రూపుదిద్దుకుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు కూడా పొందిదన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులతోనే దళితులకు, బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయం ఇలా అన్ని రంగాల్లో అవకాశాలు లభించాయన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారన్నారు. దళిత మహిళలైన తమకు రాష్ట్ర హోంమంత్రి పదవి ఇచ్చారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలు అని ముఖ్యమంత్రి జగన్ దళిత, బలహీన వర్గాలకు సముచిత రాజకీయ స్థానం కల్పించారన్నారు. మహిళలకు కూడా చేయూత వంటి పథకాలతో మహిళా సాధికారత వైపు పయనిస్తున్నారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంతగా ప్రతి వర్గానికి అండగా ఉంటూ దళిత వర్గాల ఉన్నతికి జగనన్న ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో 70 శాతం మందిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే కేబినెట్ లో ఐదుగురు దళితులకు స్థానం కల్పించారని, కీలకమైన ఉప ముఖ్యమంత్రి పదవి (కె. నారాయణస్వామి), శాసన మండలి ఛైర్మన్ (కొయ్యే మోషేన్ రాజు), హోంమంత్రి (మేకతోటి సుచరిత, తానేటి వనిత), పురపాలక శాఖ మంత్రి (ఆదిమూలపు సురేష్), రవాణా (పినిపే విశ్వరూప్), సాంఘిక సంక్షేమ శాఖ (మేరుగు నాగార్జున), ఎక్సైజ్ వంటి శాఖలను దళితులకు కేటాయించారని తెలిపారు. దళితులకు, బడుగు బలహీనవర్గాలకు తోడుగా నిలిచిన ముఖ్యమంత్రికి వారంతా అండగా ఉండాలని ఆమె కోరారు. భవిష్యత్ లో కూడా ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని హోంమంత్రి తానేటి వనిత కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా కొవ్వలి గ్రామంలో గాంధీనగరం పెట్రోల్ బంక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి హోంమంత్రి తానేటి వనిత పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో దాదావు 2 కి.మీ. మేర బైక్ ర్యాలీతో డప్పులతో, బాణా సంచాతో హోంమంత్రికి ఘనస్వాగతం పలుకుతూ దళితవాడకు తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ పండుల రవీంద్ర తమ దృష్టికి తీసుకొచ్చిన గ్రామ సమస్యలపై తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హోంమంత్రి తానేటి వనిత హామీ ఇచ్చారు.



# బీఆర్ఎస్, బీజేపీ కుయుక్తులను తిప్పి కొట్టాలి

- ముషీరాబాద్ ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ

పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీ ఆర్ ఎస్ తో పాటు దానికి లోపాయకారిగా సహకరిస్తున్న బీజేపీ కుయుక్తులను తిప్పి కొట్టాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపు నిచ్చారు. తెలంగాణ లోని ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అంజని కుమార్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్య, సీ డబ్ల్యు సీ సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరా రెడ్డితో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కర్ణాటకలో కొలువు దీరిన సిద్ధి రామయ్య ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందని, అదేవిధంగా తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు అసలైన సంక్షేమ, అభివృద్ధి పాలన అందిస్తామని ఆయన అన్నారు.

దీనిని ఓర్వలేని బీ ఆర్ ఎస్, బీజేపీ, ఎమ్ఐఎం నేతలు పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి కర్ణాటక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు, ప్రచారం చేస్తున్నారు అని మండి పడ్డారు. ప్రజల కోసం ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే కేసిఆర్ కుటుంబం.. దొరల పాలనతో సామాన్యులకు బంగారు తెలంగాణాను దూరం చేసింది అన్నారు. అన్ని వర్గాలకు, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు, దళిత, మైనార్టీ, మహిళలకు మేలు జరగాలంటే తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. హైద్రాబాద్ నగరంలో ఎంతో కీలకమైన ముషీరాబాద్ నియోజకవర్గంలో హస్తం గుర్తుకు ఓటేసి అంజన్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఈ సందర్భంగా పిలువునిచ్చారు. కార్యక్రమంలో ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎచ్చెర్లలో సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలి

### పార్టీ శ్రేణులకు కృష్ణదాస్ పిలుపు



నరసన్నపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎచ్చెర్లలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పిలువునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లే సదుద్దేశమే సామాజిక సాధికార బస్సు యాత్ర లక్ష్యమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్ ఎంతో మేలు చేస్తున్నారని, వారందరినీ కలుసుకునేందుకు ఈ బస్సు యాత్ర దోహదపడుతుందన్నారు. ఈ యాత్రకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని, పార్టీ శ్రేణులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని చిలకపాలెం లో జరిగే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున జన సమీకరణకు బాధ్యతలు పంచుకోవాలని కృష్ణ దాస్ కోరారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉంది

### మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా టీడీపీ నేత, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు ఆదివారం గుంటూరు లాడ్జి సెంటర్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని సీఎం జగన్ నిట్టనిలువునా పాతరేశారని విమర్శించారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయని, సీఎం తన పదవిని కాపాడుకునేందుకు వ్యవస్థల్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. వైవైసీపీ పాలనలో దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలపై దాడులు హెచ్చుమీరాయని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు.

## శ్రీవారి ఆలయంలో కార్తీక పర్వదీపోత్సవం

# నేడు పౌర్ణమి గరుడసేవ



తిరుమల మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారి ఆల యంలో ఆదివారం సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా తిరుమల శ్రీవారి అలయంలో కార్తీకమాసంలో కార్తీకదీపోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగానే శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం కనులుపండుగ జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపు గా విమాన ప్రదక్షిణం చేస్తూ, ఆనందనిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భా లయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజ స్వామి సన్నిధి, వకుళామాత, బంగారుబావి, కల్యాణమండపం, సభేర, తాళ్లపాకవారి అర, భాష్యకారుల సన్నిధి, శ్రీయోగనరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, క్షేత్రపాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, శ్రీ బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలు వెలిగిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవను టీటీడీ రద్దు చేశారు.

**నేడు పౌర్ణమి గరుడసేవ**

పౌర్ణమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం గరుడసేవ జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.




# హోరా హోరీ పోరులో నల్గొండ జిల్లా




## మిర్యాలగూడ మహారాజు ఎవ్వరో?



**బీఆర్ఎస్ : నల్లమోతు భాస్కర్ రావు :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిస్వార్ధంగా సేవ చేస్తున్నా.. మరోమారు ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రచారం చేస్తున్నారు. లంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతే మిర్యాలగూడ పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. గత పదేండ్లుగా ముందెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని, అనేక మంది సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిపొందారన్నారు. అభివృద్ధిని ఇక ముందు కూడా కొనసాగించడానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేలా ప్రజలంతా ఆశీర్వదించాలని, అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం సాగిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భరోసా ఇస్తున్నారని, రాబోయే రోజుల్లో మరింత భరోసా కోసం బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరుతున్నారు.



**బీజేపీ : సాధినేని శ్రీనివాస్ :** భారతీయ జనతా పార్టీ(బిజెపి) మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సాధినేని శ్రీని వాసరావు ను గెలిపించాలని కేంద్ర మంత్రులే స్వయంగా ప్రచారం చేస్తున్నారు. బిజెపి తరపున ఏకంగా ప్రధాని మోడీ, అధ్యక్షుడు నడ్డా, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాలు తెలంగాణలో ప్రాచారం చేస్తున్న తీరు ప్రజలను ఆకర్షిసస్తోందని, ప్రధానంగా మోడీపై జనంలో ఉన్న అభిమానం ఓట్ల రూపంలో తనని గెలిపించ బోతున్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు శ్రీనివాసరావు.



**కాంగ్రెస్ : బత్తుల లక్ష్మారెడ్డి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి అభ్యర్థి కావటంతో కేడర్‌లో కొత్త ఉత్సాహం వచ్చిందనే చెప్పాలి. మిర్యాలగూడ అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తానని, .నియోజకవర్గ ప్రజలకు ఉపాధి కల్పన అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం,ఇక్కడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు

## దేవరకొండ దేవర ఎవరు?



**బీఆర్ఎస్ : రమావత్ రవీంద్ర కుమార్ :** సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ధీమాగా ఉన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలంటూ తన ప్రచారం చేస్తున్నారు. పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇచ్చామని అవే తనని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీలో అసమ్మతి ఆతన్ని వెంటాడుతోంది. దీనిని ఎంతవరకు పరిష్కరించుకుంటారన్న దానిపైనే గెలుపు ఆధార పడి ఉంది.



**బీజేపీ : కేతావత్ బాలు నాయక్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతున్నా సీఎం కేసీఆర్‌కు చీమకు ట్టినట్లుగా కూడా లేదని, తమ బిజేపిప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలకు పరిష్కారం చూపిస్తామని ప్రచారం చేస్తున్నారు. కేంద్ర పథకాలే తనని గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారాయన.



**కాంగ్రెస్ : నేనావత్ బాలు నాయక్ :** బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రచారం హెూరెత్తిస్తున్నారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రవీంద్రనాయక్‌కు ఆస్తులు పెంచుకోవడంలో ఉన్న ధ్యాస నియోజకవర్గ అభివృద్ధిపై లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో బీఆర్ఎస్ నేతలకు చెమటలు పడుతున్నాయని విమర్శించారు.

## నాగార్జున సాగర్ లో తేలేదెవరు?





**బీఆర్ఎస్ : నోముల భగత్ :** మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో 2014 నుంచి 2018 వరకు ఎలా ఉంది పరిస్థితి, 2018 నుంచి 2023 వరకు పరిస్థితులు ఎలా ఉందనేది గిరిజనులు ఆ లోచించాలన్నారు. తండాలను పంచాయ తీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని కొనియాడారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు ప్రగతిబాట పట్టాయని, . రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయే అని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని,. కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేస్తే రైతుబంధు ఎకరాకు రూ.16 వేలను అందించనున్నామని హామీలు ఇస్తున్నారు. .



**బీజేపీ : కంకణాల నివేదిత రెడ్డి :** సాగర్ ఆడబిడ్డగా ఒక్క అవకాశమివ్వాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి ప్రచారం చేస్తున్నారు. 2014 నుంచి నాగార్జున సాగర్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ, నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటు. ప్రజలకు ఏదైనా సమస్య వచ్చిందంటే వెంటనే అక్కడికి వెళ్లి తనవంతు సాయం చేస్తున్న ఆమెకు టిక్కెట్ దక్కడం విశేషం. పార్టీ పట్ల అంకితభావంతో ఉంటూ బీజేపీని అన్ని గ్రామాల్లో బలోపేతం చేసేందుకు కృషి చేసారనటంలో సందేహంలేదు. స్పిన్నింగ్ ఫ్యాక్టరీని నిర్మించి, దాదాపు వెయ్యి మందికి పైగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చేయూతనివ్వటం తో పాటు మోడీ పథకాలు తనని గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారామె.

**కాంగ్రెస్ : కుందూర్ జయవీర్ రెడ్డి :** గిరిజన రిజర్వేషన్‌తో పాటు అటవీహక్కుల కల్పన, తండాల్లో మౌలిక వసతుల కల్పన తదితర గిరిజన అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని కాంగ్రెస్ అభ్యర్థి కుందూర్ జయవీర్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను అన్నివిధాల మోసం చేసిందని , ముఖ్యంగా గిరిజన రిజర్వేషన్‌ల పెంపు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని పాటించకపోవడంతో విద్యా ఉద్యోగ రంగాలలో వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక శాసన సభ్యులుగా ,మ ంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన జనారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప 9ఏండ్ల కాలంలో ఈ ప్రాంతానికి వారు చేసిందేమీ లేదని అన్నారు. మీ అందరి అండ ఆశీస్సులతో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే జానారెడ్డి తనయుడిగా, మీ బిడ్డగా మీకు అన్ని విధాల అండగా ఉంటూ ఎన్నో ప్రజా రంజక పథకాలు ముఖ్యంగా గిరిజన అభివృద్ధి కొరకు పాటు పడతుందన్నారు.

## నల్గొండ ఎగిరే జెండా ఎవరిది?



**బీఆర్ఎస్ : కంచర్ల భూపాల్ రెడ్డి :** నల్లగొండ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో సాగును పండుగలా మార్చారన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదన్నారు. సీఎం కేసీఆర్‌అన్ని సామాజిక వర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ ఐలాలను ఇంటి ఇంటికి అందిస్తున్నారని అన్నారు. మండలంలో 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి చేసింది. ఏమి లేక పోగా మరోక్క అవకాశం ఇవ్వమని అడుగుతున్నాడని అలాంటి వారిని నమ్మి ఓటు వేస్తే అభివృద్ధి అగిపోదన్నారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత హామీలు గుప్పిస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.



**బీజేపీ : మాదగోని శ్రీనివాస్ గౌడ్ :** నల్గొండలో బీజేపీ గెలుపే లక్ష్యంగా 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళ్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి , బిజెపి అభ్యర్థి మాదగోని శ్రీనివాస్ గౌడ్ ప్రచారం చేస్తున్నారు. కేంద్రం పథకాలను తామే ప్రవేశ పెట్టామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తోందన్నారు. మాయ మాటలు చెప్పే పార్టీల మోసాలను ప్రజలు పసిగట్టి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు



**కాంగ్రెస్ : కోమటి రెడ్డి వెంకటరెడ్డి :** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కాంగ్రెస్ తరపున శాససనసభ్యుడిగా పోటీఉన్న కొమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమంటూ ప్రచారం చేస్తున్నారు. తొలి సంతకం రూ.2లక్షల రుణమాఫీ పైనే చేస్తామని . అలాగే, నాలుగు వేల పింఛన్ అందిస్తామని హామీ ఇస్తూ ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉంది.. ఎన్నికల్లో గెలుస్తుందనే నమ్మకం ఉంది. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదు. 24 గంటల కరెంట్‌పై కేసీఆర్ ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్దాలే. లాగ్ బుక్స్‌తో అన్నీ బయటపెట్టాను. మరోసారి సబ్ స్టేషన్ దగ్గర ధర్నాకు దిగుతాను. దెబ్బకు కేసీఆర్ దిగి రావాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంట్ ఇస్తాం. విచ్చలవిడిగా భూములు అమ్మేస్తున్నారు. 50వేల కోట్లు మద్యం అమ్మకాల మీదే వస్తున్నాయి. ఆ పైసలన్నీ ఎటుపోతున్నాయి' అని ప్రశ్నించారు.

## మునుగోడు మగాడెవ్వరో?



**బీఆర్ఎస్ : కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి** : బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలన్నీ సస్యశ్యామలంగా మారాయని బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన ఏడాది కాలంలోని రూ.570 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ అధికారంలో రాగానే మ్యానిఫెస్టో ప్రకారం ప్రజలకు రేషన్‌కార్డు పై సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డు ఉండి గుంట భూమి లేని ప్రతి ఒకరికీ సీఎం కేసీఆర్ బీమాతో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రూ.5 లక్షలు ,రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ .3 వేల భృతి తదితర పథకాలు అమలు కానున్నట్లు చెప్పారు.



**బీజేపీ : చలమల్ల కృష్ణ రెడ్డి :** మునుగోడు గడ్డపై కమలం జెండా ఎగరేస్తామని బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఇద్దరికీ ప్రజలు అవకాశం ఇచ్చారని, తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ అభ్యర్థికి కాంట్రాక్టులు తప్ప ప్రజల సమస్యలు పట్టవని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల అసమర్థ ఎమ్మెల్యేనని, మునుగోడు ప్రాంత అభివృద్ధి కోసం అసెంబ్లీలో ఏనాడు మాట్లాడే ధైర్యం చేయలేదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త రేషన్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, ఇంటి స్థలం తో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.



**కాంగ్రెస్ : కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :** గులాబీ బాస్ కేసీఆర్‌ను గద్దె దించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కోమటిరెడ్డి సోదరుల కలయికతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీట్లన్నీ కాంగ్రెస్ కైవసమేనన్నారు. రాష్ట్రంలో 90 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మునుగోడులో కాంగ్రెస్ గెలిస్తే సిద్దిపేట, సిరిసిల్ల మాదిరిగా అభివృద్ధి చేస్తానని రాజగోపాల్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ వచ్చింది కేసీఆర్ కుటుంబం కోసం కాదని, తెలంగాణ ప్రజల బాగు కోసమన్నారు. కేసీఆర్ ను గద్దె దించేవరకు తాను విశ్రమించనని శపథం చేశారు.

## నకిరేకల్‌లో ముఖా ముఖి పోరు



నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ముఖా ముఖి పోరు జరగనుంది. ఇక్కడి నుంచి బీఎస్పీ, బీజేపీ తదితర పార్టీలు పోటీలో ఉన్నా, ప్రధాన పోటీ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్యనే కొనసాగనుంది. గత ఈ ఎన్నికల్లో తలపడుతున్న అభ్యర్థుల పార్టీలు మారినా, పాత ప్రత్యర్థులే పోటీలో ఉన్నారు సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకే బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో, బీఆర్ఎస్ లో చివరికంటా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వేరు దారి చూసుకోవాల్సి వచ్చింది. బీఆర్ఎస్ లో టికెట్ వచ్చే అవకాశం లేకపోవడంతో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ తరపున పోటీలో నిలిచారు. 2018 ఎన్నికల్లో తలపడిన ప్రత్యర్థులే ఈ ఎన్నికల్లోనూ పోటీ పడుతున్నా వారి పార్టీలు మాత్రం తారుమారయ్యాయి. బరిలో నాలుగు పార్టీలు ఉన్నా.. పోటీ మాత్రం ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ లమధ్యే కనిపిస్తోంది. బీజేపీ, బీఎస్పీ నామమాత్రపు పోటీకే పరిమితం కానున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



**బీఆర్ఎస్ : చిరుమర్తి లింగయ్య :**2014లో ఎమ్మెల్యేగా గెలిచిన వేముల వీరేశం తన పనితీరు, వ్యవహారాలతో కొంత వివాదాస్పదం అయ్యారు. అందుకే కాంగ్రెస్ లోని ఒక సెక్షన్ లోపాయికారిగా తనకు సహకరిస్తుందన్న అంచనాలో బీఆర్ఎస్ అభ్యర్థి ఉన్నారు. మొత్తానికి ఎవరికి లెక్కలు వారికి ఉన్నాయి.సాధారణ జనాభిప్రాయం, నిఘా వర్గాల నివేదికలు సైతం కాంగ్రెస్ మొగ్గు ఉందని చెబుతుండడంతో బీఆర్ఎస్ నాయకత్వం ఈ నియోజకవర్గ ఎన్నికను సవాలుగా తీసుకుంది. ఆ పార్టీ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ ఇప్పటికే ఒక సారి బహిరంగ సభలో పాల్గొని వెళ్ళగా, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు.

**బీజేపీ : నకిరేకంటి మొగులయ్య :** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండల కేంద్రం కొండకిందిగూడెంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య బుధవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.



**కాంగ్రెస్ : వేముల వీరేశం** : 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన వేముల వీరేశం చివరి నిమిషం వరకు బీఆర్ఎస్ టికెట్ వస్తుందని ఎదురు చూసినా ఫలితం లేకపోవడంతో అనివార్యంగా ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోవాల్సి వచ్చింది. మొదటి నుంచి బీఆర్ఎస్ లో బలమైన వర్గమంతా వీరేశంతోనే కొనసాగింది. కాంగ్రెస్ నుంచి వచ్చి తమ పార్టీలో చేరిన ఎమ్మెల్యే చిరుమర్తితో వీరు కలిసిపోలేక పోయారు. ఇపుడు ఈ వర్గమంతా వీరేశంతో కాంగ్రెస్ లోకి మారిపోయింది. ఇప్పటికే బలంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులతో వీరు కలిసిపోవడంతో తమ గెలుపు ఖాయమన్న ధీమాలో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి తరపునా ఆ పార్టీ నాయకులు జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ముఖా ముఖి పోటీలో చివరకు ఎవరు విజయం సాధిస్తారో అన్న ఉత్కంఠ నకిరేకల్ నియోజకవర్గంలో నెలకొని ఉంది.






# హుజూర్ నగర్‌లో ప్రధాన పార్టీల మధ్యే పోటీ





హుజూర్నగర్లో సిట్టింగ్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అధికార పార్టీ, కాంగ్రెస్ నుంచి స్టార్ క్యాంపెయినర్, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీజేపీ తరపున శ్రీలతరెడ్డి ఎన్నికల్లో నిలపడ్డారు. పార్టీ సంక్షేమ పథకాలు, నాలుగేళ్లలో చేసిన అభివృఎద్ధిని ప్రచారంలో సైదిరెడ్డి ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న ఉత్తమ్కుమార్ రెడ్డి వరుస విజయాలు సొంతం చేసుకున్నారు. ఉత్తమ్ స్కెచ్ వేస్తే.. ప్రత్యర్ధి ఎంతటి వారైనా చిత్తవ్వాల్సిందే. నియోజకవర్గంలో విస్తతంగా తిరగకపోవడం, ఓట్లరని కలవలేకపోవటం ప్రతికూలాంశం.

**బీఆర్ఎస్ : శానంపూడి సైదిరెడ్డి**

క్కడ పుట్టిన వాడిని కాబట్టే.. ఇక్కడ సమస్యలు తెలుస్తాయని హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం సాగుతోంది. . చిన్నప్పటినుండి ఈ ప్రాంతంలో వుట్టి పెరిగినవాడిని కాబట్టి ఇక్కడ ప్రాంత సమస్యలు తనకు తెలుసునని ఎక్కడో వుట్టి పెరిగి ఇక్కడికి వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ ప్రాంత సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. గతంలో సామాన్యులు ఎవరైనా ఎమ్మెల్యే దగ్గరకు ఎప్పుడైనా వెళ్ళారా, అన్నా అంటూ కలిసారా.. కనీసం ప్రజలకు కనిపించారా అని అన్నారు. ఎక్కడో ఢిల్లీలో, హైదరాబాద్లో ఉండేవారు.. కావాలా నిత్యం ప్రజల మధ్య మీ మధ్య ఉండే సైదన్న కావాలో ఆలోచించి ఓటు వేయాలి. ఈ ప్రాంతంలో గత నాలుగేళ్లుగా ఎంతో అభివృఎద్ధి చేశానని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులు ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడింది ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం అంటూ ప్రచారం సాగుతోంది.

**బీజేపీ : చల్లా శ్రీలత రెడ్డి**

కొన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీకి ఆమె కౌన్సిలర్ వైస్ చైర్మన్ పదవికి కూడా రాజీనామా చేసి బిజేపి లో చేరారు అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్నగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా చల్లా శ్రీలత రెడ్డి కే పార్టీ అధిష్టానం టికెట్ కన్ఫర్మ్ చేసింది. తెలంగాణ యువతకు ఉద్యోగాలు రావాలంటే ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రచారం చేస్తున్నారు. యువతకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శిం చారు.

**కాంగ్రెస్ : నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఈ నియోజకవర్గం 2008లో ఏర్పాటు అయినప్పటి నుంచి టీపీసీసీ మాజీ అధ్యక్షుడు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వరుసగా పోటీచేసి గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా కూడా పని చేశారు. 2018 ఎన్నికలలో హుజూర్నగర్ నుంచి ఉత్తమ్ గెలుపొందారు. ఆ తర్వాత కొన్ని రాజకీయ సమీకరణ వలన ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపీగా పోటీచేసి గెలుపొంది ఎమ్మెల్యేగా రాజీనామా చేసి జాతీయ రాజకీయలలోకి వెళ్లారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తెచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే ప్రవేశ పెట్టబోయే పథకాలను వివరిస్తు ప్రజలకు దగ్గరైందుకు యాత్రను చెపడుతున్నారు.

# కోదాడ కొట్లాటలో విజేత ఎవరో?





కోదాడలో ద్విముఖ పోరు నెలకొంది. గులాబీ పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ నుంచి పద్మావతిరెడ్డి, జనసేన తరవున సతీశ్రెడ్డి బరిలో ఉన్నారు. బీసీ నినాదంతో ప్రచారంలోకి వెళుతున్నా మల్లయ్య యాదవ్కి సొంత పార్టీ నేతలే సహకరించని పరిస్థితి నెలకొంది. కీలక నేతలు కాంగ్రెస్ పంచన చేరడం కొంత ప్రతికూలాంశం. కోదాడ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్తమ్కుమార్రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి గెలువు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**బీఆర్ఎస్ : బొల్లం మల్లయ్య యాదవ్**

నేను మీ వాడిని.. మీలో ఒకడిని.. సొంత గడ్డపై మమకారం ఉన్నవాడికే ఈ ప్రాంతాన్ని అభివృఎద్ధి చేయాలని తపన ఉంటుంది. 15 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమై మంచి, చెడు, కష్ట సుఖాల్లో ఓ బిడ్డలా పాలు పంచుకున్నా.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం, ప్రజల అండతో గెలిచి అభివృఎద్ధిలో భాగస్వాముడినయ్యా. నాలుగున్నరేండ్లలో నియోజకవర్గంలో రూ. 1,960 కోట్ల పనులు చేపట్టాం. సాగర్తోపాటు కాళేశ్వరం నీళ్ల రాకతో పంటలు వుష్కలంగా పండుతున్నాయి. నమ్మకంతో సీటు ఇచ్చిన సీఎం కేసీఆర్కు ధన్యవాదాలు. మరోసారి సరిహద్దులో గులాబీ జెండా ఎగురు వేస్తాం అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.

**బీజేపీ : మేకల సతీశ్ రెడ్డి**

కోదాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకల సతీష్ రెడ్డి పేరు మంగళవారం ఖరారైంది. ఈ సందర్భంగా బీజేపీ జనసేన పొత్తు లో భాగంగా కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ జనసేన పార్టీకి లభించింది. దీంతో పవన్ కళ్యాణ్ అభిమానులలో కొత్త ఉత్సాహం లభించింది.

ఈయన ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత పది సంవత్సరాలుగా క్రియాశీలకంగా రాజకీయాల్లో వుంటు. జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంఛార్జిగా 2019 నల్గొండ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా భాద్యతలో ఉన్నారు. 41 ఏళ్ల మేకల సతీష్ రెడ్డి కంప్యూటర్ సైన్స్ లో పీజీ చేశారు. తెలంగాణ రాష్ట్ర నాయకత్వం తో సత్సంబంధాలు కలిగి ఉండటం. లోకల్గా జనసేన పార్టీ కార్యకర్తలు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, మెగా అభిమానులు ఎక్కువగా ఉండటం, ఆర్థికంగా ఉండటం, నియోజకవర్గంగా పరిచయాలకు తోడు బిజేపి నుంచి మద్దతు ఉండటం తన గెలువు షురూ అంటున్నారాయన.

**కాంగ్రెస్ : నల్లమాద పద్మవతి**

రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిసంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారులకే చేరుతుందని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని నలమాద పద్మావతి ప్రచారం చేస్తున్నారు. గత అయిదేళ్లుగా ప్రతి సంక్షేమ పథకంలో పేదలైన లబ్ధిదారుల నుంచి బీఆర్ఎస్ నాయకులు లంచాలు దండుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల విధుల్లో అనవసర జోక్యం చేసుకోనని ఆమె స్పష్టం చేశారు. తన పరిధిలో నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని పద్మావతి విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆలేరు యోధుడెవరో?





ఆలేరులో బీఆర్ఎస్ నుంచి గొంగిడి సునీత, కాంగ్రెస్ తరవున బీర్ల ఐలయ్య, బీజేపీ అభ్యర్థిగా పడాల శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. యాదాద్రి అభివృఎద్ధిలో నిర్వాసితులు, ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు అండగా లేకపోవడం కొంత వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య.. బీర్ల ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టడం లాభిస్తుందని ఆశిస్తున్నారు. పార్టీలో వర్గ విభేదాలు తలనొప్పిగా మారాయి. భువనగిరి అధికార పార్టీ అభ్యర్థిగా పైళ్ళ శేఖర్రెడ్డి, కాంగ్రెస్ నుంచి కుంభం అనిల్కుమార్రెడ్డి, కమలం పార్టీ నుంచి గూడూరు నారాయణ రెడ్డి బరిలో ఉన్నారు.

**బీఆర్ఎస్ : గొంగిడి సునీత**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ఛాన్సే లేదని, మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రభుత్వ విప్, ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కృఎషితో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృఎద్ధి చెందుతుంటే విపక్షాలు ఓర్వలేవని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృఎద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు.కొందరు నేతలు తమ రాజకీయ మనుగడ కోసం పార్టీలు మారుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఆలేరు సహా రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలిచి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

**బీజేపీ : పడాల శ్రీనివాస్**

బీఆర్ఎస్, కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని బీజేపీ ఆలేరు అభ్యర్థి పడాల శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజన తండాల్లో కనీస వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. తెలంగాణ వచ్చాక అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప వారి అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. కేసీఆర్ గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఎన్నికల వేళ వారి ఓట్ల కోసం గిరిజనబంధు అంటున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గిరిజనుల అభివృఎద్ధికి పాటుపడుతున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. వారికి ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ములుగు సమ్మక్క సారలమ్మ పేరుతో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తోందని చెప్పారు. గిరిజన బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు.

**కాంగ్రెస్ : బీర్ల అయిలయ్య**

కాంగ్రెస్ పార్టీతోనే మైనారిటీలకు సరైన న్యాయం జరుగుతుందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల అయిలయ్య ప్రచారం చేస్తున్నారు. మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదైతే.. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ది అని గుర్తుచేశారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు . గెలుపే లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నారు. ఆలేరులో తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరు ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీ సాధిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాన్నన్నారు.

# సూర్యాపేటలో ఏ జెండా ఎగిరేనో?





సూర్యాపేట రాజకీయం హోరాహోరీగా మారింది. సీఎం కేసీఆర్కు సన్నిహితుడైన మంత్రి జగదీశ్రెడ్డి రెండు ఎన్నికల్లోనూ బొటాబొటి మెజార్టీతో గట్టెక్కగా.. ప్రభుత్వ వ్యతిరేకత ఈసారి కొంత ప్రతికూలంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి బయటకొచ్చిన వట్టే జానయ్య బీఎస్పీ అభ్యర్థిగా నిలబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ ఖరారుతో హస్తం పార్టీ విభేదాలు భగ్గుమన్నాయి. టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేశ్రెడ్డి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి నామినేషన్ వేశారు. గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు బీజేపీ నుంచి అదృఎష్టం పరీక్షించుకుంటున్నారు.

**బీఆర్ఎస్ : గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

గత రెండు ఎన్నికల్లోనూ బోటాబోటీ మెజార్టీతో బయటపడ్డ జగదీష్‌రెడ్డి.. ముచ్చటగా మూడోసారి గులాబీ జెండాను ఎగరేసేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. పేద,మధ్యతరగతి ప్రజలకు భరోసా మ్యానిఫెస్టో అని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రచా రం చేస్తున్నారు. మరోసారి గెలిపిస్తే బీమా ప్రతి ఇంటికి ధీమా, అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్ల తో మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలన్ని లభి స్తాయన్నారు. ఇక సూర్యాపేటలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసారు.

**బీజేపీ : సంకినేని వెంకటేశ్వర రావు**

తాను గెలిస్తే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతి ఆరు నెలలకోసారి జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని బీజేపీ సూర్యాపేట అభ్యర్ధి సంకినేని వెంకటేశ్వర రావు హామీలతో జనం ముందుకెళ్తున్నారు. ప్రస్తుత పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఓటర్లను మోసం చేశారని, ఎన్నికలు వచ్చినప్పుడే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గుర్తుకొస్తారని, ఎన్నికల ముగిసిన తర్వాత కన్నెత్తి కూడా చూడరని విమర్శించారు. బీజేపీని ఆదరిస్తే అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత కార్డు, గర్భిణులు, బాలింతలకు రూ. 15వేల ఆర్థిక సాయం చేస్తామని, వృఎద్ధులు, వితంతువులు, దివ్యాంగులతోపాటు చేనేత, కల్లుగీత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ పేషెంట్లకు కూడా పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ : రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి**

అసెంబ్లీ ఎలక్షన్‌లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి మూటముల్లె సర్ది నాగారం పంపడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాంగ్రెస్ గాలి తెలంగాణలో బలంగా వీస్తోందని ప్రస్తుత దశలో తన గెలువు ఖాయం చేసుకోవచ్చని అన్నారు. అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృఎషి చేస్తుండటం ప్రజలలో వచ్చిన మార్పుకు నిదర్శనంగా చెప్పొచ్చన్నారు. కాంగ్రెస్ పార్టీలోనూ ఇంచుమించు ఇబ్బందికర పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సారి సూర్యాపేటలో ఏ జెండా ఎగురుతుందన్న చర్చ జోరుగా సాగుతోంది.

# భువనగిరిని ఏలేదెవ్వరు?





పార్టీ క్యాడర్, ప్రభుత్వం సంక్షేమ పథకాలు మరోసారి గెలిపిస్తాయని పైళ్ల ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్కుమార్రెడ్డి ఇటీవల గులాబీ గూటికి చేరి రెండు నెలల వ్యవధిలోనే సొంత గూటికి చేరారు. అధికారంలో లేకపోయిన ప్రజల్లో ఉంటూ ప్రజల మద్దతు కూడగట్టడం లభించే అంశం. కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వర్గం ఎంతమేరకు సహకరిస్తోందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మిర్యాలగూడలో బీఆర్ఎస్ నుంచి నల్లమోతు భాస్కరరావు, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులుగా బత్తుల లక్ష్మారెడ్డి, సాధినేని శ్రీనివాస్, సీపీఎం నుంచి జూలకంటి రంగారెడ్డి బరిలో ఉన్నారు.

**బీఆర్ఎస్ : పైళ్ల శేఖర్ రెడ్డి**

24 గంటల కరెంట్ కావాలంటే సీఎం కేసీఆర్ ఉండాలని ఆయన ప్రాచం చేస్తున్నారు. ఇప్పకికేఈ శేఖర్ రెడ్డికి మద్దతుగా మంత్రి కేటీఆర్ ప్రచారం నిర్వహించారు. 11 సార్లు గెలిచినా.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఏం చేసిందని,. కాంగ్రెస్ కి మళ్లీ ఒక్క ఛాన్స్ ఇస్తే తెలంగాణ రాష్ట్రం ఆగం అవుతుందని. తెలంగాణ అభివృఎద్ధితో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే.. మరోసారి కేసీఆర్ గారిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం సాగిస్తున్నారు.

**బీజేపీ : గూడురు నారాయణ రెడ్డి**

రజాకార్ సినిమా నిర్మాత బీజేపీ లీడర్ గూడురు నారాయణ రెడ్డి ఇప్పుడు పోటీలో ఉన్నారు. గతంలో పీసీసీ కోశాధికారిగా పనిచేసిన ఆయన ఆ పార్టలో సన్నిహితులు తనకు మద్దదు ఇస్తారని ధీమాగా ఉన్నారు. కాషాయ పార్టీ గేరు మార్చి, దూసుకెళ్లడం ప్రారంభించిందో, అప్పుడే చతికిలపడింది. ఆలస్యంగా నిర్ణయాలు తనని బిజేపి వైపు నడిపించాయం టారాయన. మోడీ పనితీరే ప్రజాకర్షణతో తనని గెలిపిస్తుందని ధీమాగా ఉన్నారు నారాయణ రెడ్డి.

**కాంగ్రెస్ : కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

బిఆర్ఎస్ నుంచి అనూహ్యంగా కాంగ్రెస్లో చేరిన అనీల్కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం శంకుస్థాపనాలకే పరిమితమైందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల రాజ్యం వస్తుందని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భువనగరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు.

# తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం





తుంగతుర్తిలో అధికార ప్రభుత్వ అభ్యర్థి గాదరి కిశోర్కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు, బీజేపీ నుంచి కడియం రామచందర్య్య బరిలో ఉన్నారు. రెండుసార్లు గెలిచిన కిషోర్ హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. అభివృఎద్ధి చూసి ఓటర్లు మరోసారి ఆశీర్వదిస్తారని ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు ఉద్యమకారుడు. బీఆర్ఎస్లో సముచిత స్థానం లేదనే కారణంతో కాంగ్రెస్లో చేరారు. అద్దంకి దయాకర్ కలిసి పనిచేస్తామని చెప్పడం, గులాబీ పార్టీ వ్యతిరేకవర్గం కాంగ్రెస్లోకి రావడం కలిసొచ్చే అంశాలు.

**బీఆర్ఎస్ : గాదరి కిషోర్ కుమార్**

సారు..కారు... మళ్లీ రావాలి సర్కారు.. ఇదే మా నినాదమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో తుంగతుర్తి నియోజకవర్గానికి 95 వేల ఎకరాలకు గోదావరి జలాలు అందించిన ఘనత కేసీఆర్దే. కాంట్రాక్టర్లను బాగు చేసేందుకు ఎస్సారెస్పీ కాలువలు తవ్వారు. 2014కు ముందు 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే బీఆర్ఎస్ పాలనలో 3లక్షల 79వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుంది. ఏ ఊరికి పోయినా అప్పట్లో స్తూపం కనపడేది... ప్రస్తుతం మిషన్ భగీరథ ట్యాంకులు కనిపిస్తున్నాయి. తుంగతుర్తిలో జరిగిన అభివృఎద్ధితోనే మళ్లీ ఈ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేస్తున్నారాయన.

**బీజేపీ : కడియం రాంచంద్రయ్య**

తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి కడియం రామచంద్రయ్య విమర్శిస్తూ ప్రచారం చేస్తున్నారు. స్థానికేతరుల తొమ్మిదేళ్ళ పాలనలో నియోజకవర్గం ఏ ఒక్క రంగంలో కూడా అభివృఎద్ధికి నోచుకోలేదన్నారు. కేవలం మాఫియా రంగంలోనే అభివృఎద్ధి చెందిందన్నారు. అందుకే స్థానికుడినైన నాకు ఒక్క అవకాశం కల్పించి, అసెంబ్లీకి పంపించాలని అభ్యర్థించారు. విద్య, వైద్యం, రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. భారతీయ జనతా పార్టీ పాలనలోనే నియోజకవర్గంలో జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని అన్నారు.

**కాంగ్రెస్ : మందుల సామ్యూల్**

బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన శామ్యూల్ అనూహ్యంగా కాంగ్రెస్ టిక్కెట్ అందుకున్నారు. కోమటి రెడ్డి సోదరుల ఆశీసులు వుష్కలంగా ఉంటడడంతో పాటు కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రచారం, ఎన్నకల ప్రణాళికలు తన గెలువుకు దోహదం చేస్తాయన్న ధీమాలో ఉన్నారాయన

# టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లోకి మోడీ

### భిన్నంగా స్పందించిన సెహ్వాగ్



న్యూఢిల్లీ : ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ ఫైనల్‌లో భారత జట్టు ఓటమి తరువాత ప్రధాని నరేంద్ర మోడీ టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లోకి ప్రవేశించడం విమర్శలకు కారణమైంది. ఓటమికి బాధ పడవద్దంటూ ఆటగాళ్లలో మోడీ స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశారు. అయితే, ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూమ్‌లోకి మోడీ వెళ్లడం ఐసీసీ నిబంధనలకు విరుద్ధమన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విమర్శలపై తాజాగా టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ భిన్నంగా స్పందించాడు. ఒక ప్రధాని ఇలా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చి ఆటగాళ్లను ఓదార్చడం ఇదే తొలిసారి అని, అలా ఎక్కడా జరగలేదని అతను ప్రశంసించాడు. వచ్చే ప్రపంచ కప్‌ను గెలిచేలా మోడీ వారిలో స్ఫూర్తి నింపారని సెహ్వాగ్ కొనియాడాడు.

### కోట్లు పోసి కొంటున్నా ఫలితం లేదాయె

# నిరాశే మిగులుతోంది

- ఆ ఫ్రాంచైజీ రాత ఈసారైనా మారేనా ?
- ఐపీఎల్ మినీ వేలానికి రంగం సిద్ధం
- డిసెంబర్ 19న దుబాయిలో వేలం
- 50 మంది ఆటగాళ్లు అమ్ముడయ్యే ఛాన్స్




ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఇప్పటి వరకు ఒక్క సారి కూడా కప్ గెలవకపోయినా అత్యధిక ఫ్యాన్ బేస్ ఉన్న జట్టు ఏదీ అంటే ఠక్కున గుర్తు వచ్చే టీమ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ). ముంబయి ఇండియన్స్ (ఎంఐ), చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) జట్లు అన్ని సార్లు కప్ గెలుచుకున్నా వాటికి సమానంగా, అంతే స్థాయిలో ఆర్సీబీకి ప్రేక్షకుల మద్దతు ఉంది. ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆడే మ్యాచ్‌లకు ఫ్యాన్స్ పోటెత్తుతుంటారు. సీజన్ ప్రారంభంలో ప్రతిసారి ఈ సాలా కప్ నమదే అంటూ నినాదాలు ఇవ్వడం... ఆ తరువాత ఉసూరుమనిపించడం గత 15 ఏళ్లుగా ఆర్సీబీకి సాధారణమై పోయింది. అయితే, 2024 ఐపీఎల్ సీజన్ దగ్గర పడుతోంది. అదే విధంగా, ఈ సీజన్‌కు సంబంధించిన మినీ వేలం డిసెంబర్ 19న దుబాయిలో జరగనున్నది. ఈ నేపథ్యంలో ఈసారి రాయల్ చాలెంజర్స్ జట్టు ఎవరిని కొనుగోలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇన్ని సంవత్సరాల ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నప్పటికీ ఒక్కరు కూడా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కప్ కలను నెరవేర్చలేకపోతున్నారు. 2021 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రూ. 15 కోట్లు ఖర్చు పెట్టి న్యూజిలాండ్ ప్లేయర్ కైల్ జేమీసన్‌ను కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన జేమీసన్ 9 వికెట్లు పడగొట్టాడు. 65 పరుగులు చేశాడు. సీజన్‌కు ముందు ఇండియాతో జరిగిన మ్యాచ్‌లలో అదరగొట్టిన జేమీసన్ అన్ని కోట్లు పెట్టి కొన్నప్పటికీ ఆర్సీబీకి మాత్రం న్యాయం చేయలేకపోయాడు. ఇక అదే సీజన్‌లోనే గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను సైతం ఆర్సీబీ రూ. 14.25 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. అయితే, తన ధరకు న్యాయం చేసినన మ్యాక్సీ ఆ సీజన్‌లో ఆరు హాఫ్ సెంచరీలు చేశాడు.

మొత్తంగా 513 పరుగులు చేసిన ఆర్సీబీ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. కానీ, కప్‌ను మాత్రం అందించలేకపోయాడు. ఇక 2014 సీజన్ వేలంలో అయితే టీమిండియా ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కోసం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఏకంగా రూ. 14 కోట్లు ఖర్చు చేసింది. ఆ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన యువీ 376 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లోనూ కేవలం ఐదు వికెట్లు పడగొట్టి నిరాశ పరిచాడు. ఇక 2011 సీజన్‌లో ఏబీ డివిలియర్స్ కోసం ఆర్సీబీ ఫ్రాంచైజీ రూ. 11 కోట్లు వెచ్చించింది. ఆ సమయంలో అదే అత్యధిక ధర కావడం విశేషం.

# మట్కా డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ త్వరలో తిరిగి యాక్షన్‌లోకి దిగుతున్నారు. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్‌తో కలిసి తన తొలి పాన్ ఇండియన్ చిత్రం మట్కా రెగ్యులర్ షూట్‌ను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారు. వైర ఎంటర్‌టైన్మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించనున్న ఈ చిత్రం డిసెంబర్ నుండి సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీస్‌తో టీమ్ బిజీగా ఉంది. 1958-1982 మధ్య జరిగే కథ కావడంతో 50, 80ల మధ్య వాతావరణాన్ని రిక్రియేట్ చేయడానికి భారీ సెట్లు రూపొందించారు. యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కనున్న ఈ కథ వైజాగ్ నేపథ్యంలో సాగుతుంది. హైదరాబాద్‌లో ఓల్డ్ వైజాగ్ సిటీని తలపించే భారీ సెట్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలను వుంటాయి. నలుగురు ఫైట్ మాస్టర్లు యాక్షన్‌ని పర్య వేక్షిస్తారు. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్ తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్లలో కనిపించనున్నారు. వరుణ్ తేజ్‌కు హయ్యస్ట్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా ఉండే ఈ సినిమా కోసం వరుణ్ పూర్తి మేక్ఓవర్ అవుతున్నారు. వరుణ్ తేజ్ సరసన నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి హీరోయిన్స్‌గా నటి స్తున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర, కన్నడ కిషోర్ కీలక పాత్రల్లో కనిపిస్తారు.



స్టార్ హీరోగా సక్సెస్ ఫుల్ మూవీస్ చేస్తూ పాన్ ఇండియా వైడ్ ప్రేక్షకుల అభిమానం పొందుతున్నారు విజయ్ దేవరకొండ. ఆయన స్టార్‌గా కొనసాగుతూనే ఫ్యాషన్ పట్ల తనకున్న ఇష్టాన్ని తన సొంత రౌడీ క్లాత్ బ్రాండింగ్ ద్వారా చూపిస్తు న్నారు. రౌడీ క్లాత్ బ్రాండింగ్ ఇప్పటికే యూత్ లో బాగా క్రేజ్ తెచ్చుకుంది. తన ఫ్యాన్స్ ను రౌడీస్ అంటూ విజయ్ ప్రేమగా పలకరిస్తుంటారు. తన క్లాతింగ్ బ్రాండ్ కు ఉన్న క్రేజ్ దృష్టిలో పెట్టుకున్న రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ పేరుతో రీ లాంఛ్ చేస్తున్నారు విజయ్ దేవరకొండ. డిసెంబర్ లో రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ రీలాంఛ్ కాబోతోంది. ఫ్యాషన్ రంగంలో ఇండియన్ ఆధిపత్యాన్ని రౌడీ క్లాత్ బ్రాండింగ్ ముందుకు తీసుకెళ్తుందని గర్వంగా ప్రకటించారు విజయ్ దేవరకొండ. ఈ క్లాతింగ్ బ్రాండ్ రేట్స్, వివరాలు ప్రస్తుతానికి ప్రకటించలేదు. ఎర్లీ యాక్సెస్ చేసుకోవాలనుకునే వారికి రిజిస్ట్రేషన్ కోసం లింక్ ఇచ్చారు.

## రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ రీలాంచ్

# బ్రీత్ పెద్ద విజయం సాధించాలి



నందమూరి జయకృష్ణ బసవతారకరామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం 1గా తన కుమారుడు చైతన్య కృష్ణని హీరో గా పరిచయం చేస్తూ నిర్మించిన సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'. వైద్యో నారాయణో హరి అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'బ్రీత్' ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. డిసెంబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నందమూరి కుటుంబ సభ్యులు ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు. నందమూరి చైతన్య కృష్ణ మాట్లాడుతూ.. నందమూరి అభిమానులందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకు విచ్చేసిన మా కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు. మా తాతగారు నందమూరి తారక రామారావు గారు, మా నాన్నమ్మ బసవతారకం గారు నాకు స్ఫూర్తి. వారి ఒడిలో పెరిగాను. వారి ఆశీస్సులతో బసవతారకరామ క్రియేషన్స్ బ్యానర్ పెట్టి పరిశ్రమలోకి అడుగు పెడుతున్నాను. నాన్నగారు మంచి కథతో సినిమా చేయమని చెప్పారు. దర్శకుడు వంశీకృష్ణగారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. మంచి సందేశంతో సమాజానికి అవసరమైన కథ ఇది. వంశీ గారు అద్భుతమైన కాన్సెప్ట్ తో అన్నీ విషయాల్లో జాగ్రత్త తీసుకొని ఈ సినిమాని తీర్చిదిద్దారు. భవిష్యత్ లో మేము మళ్ళీ కలసి పని చేస్తాం. మా బాబాయ్ బాలకృష్ణ గారు, బి గోపాల్, కోడిరామకృష్ణ గారిది ఎలా హిట్ కాంబినేషన్‌గా నిలిచిందో మాది కూడా తప్పకుండా హిట్ కాంబినేషన్ అవుతుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నాన్నగారికి ధన్యవాదాలు. మార్క్ రాబిన్ ఈ సినిమాకి అద్భుతమైన బీజీఎం ఇచ్చారు. ఈ సినిమా తర్వాత ఆయనకి చాలా మంచి పేరు వస్తుంది. తప్పకుండా ఈ చిత్రం అందరినీ అలరిస్తుంది అన్నారు.



## 2024 లో గీతాంజలి మళ్లీ వచ్చింది

హారర్ కామెడీ జోనర్లో అంజలి ప్రధాన పాత్రధారిగా నటించిన బ్లాక్‌బస్టర్ 'గీతాంజలి'ను అంత తేలిగ్గా ఎవరూ మర్చిపోలేరు. తెలుగు చిత్ర పరిశ్రమలో హారర్ కామెడీ జోనర్‌లో గీతాంజలి మూవీ ఓ ట్రెండ్ సెట్ చేసింది. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి అంటూ గీతాంజలి సీక్వెల్ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. గీతాంజలి మళ్లీ వచ్చింది అనే పేరుతో సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అచ్చ తెలుగు అమ్మాయి అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్లో భారీ బడ్జెట్‌తో హ్యూజ్ రేంజ్ మూవీగా గీతాంజలి మళ్లీ వచ్చిందిని మేకర్స్ నాలుగు భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. గీతాంజలి సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ట్ అవుతుంది. అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్లతో పాటు ఈ సీక్వెల్లో సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే గీతాంజలి మళ్లీ వచ్చింది సినిమాలో మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు రాహుల్ మాధవ్ను టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు పరిచయం చేస్తు న్నారు మేకర్స్. ఇప్పటి వరకు వచ్చిన హారర్ కామెడీ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే గీతాంజలి మళ్లీ వచ్చిందిలో హారర్ కామెడీ వాటన్నింటినీ మించేలా ఉంటుంది. హైదరాబాద్, ఊటీల్లో ఈ సినిమా కథాంశం సాగుతుంది. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఎప్పుడూ ముందుండే కోన ఫిల్మ్ కార్పొరేషన్ ఈ సినిమా ద్వారా తన మార్కు్న చాటుకుంటోంది.

## నేటి సమాజానికి ప్రతిబింబమే

జర్నలిస్ట్‌గా పని చేస్తున్న రోజుల్లో నేను నిర్మాతగా మారతానని, పైగా అవార్డులు అందుకున్న కాలం మారింది వంటి చిత్రాన్ని నిర్మిస్తానని కలలో కూడా ఊహించలేదు. యాభై ఏండ్లుదాటినా నేటికీ ఈ సినిమా తెలుగు చలన చిత్ర కావ్యంగా నిలవడం ఆనందంగా, గర్వంగా ఉంది అని సీనియర్ జర్నలిస్ట్, నిర్మాత వాశిరాజు ప్రకాశం అన్నారు. కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో శోభన్‌బాబు, శారదా జంటగా నటించిన ఈ చిత్రం 1972లో విడుదలై, విశేష ప్రేక్షకాదరణతో శతదినోత్సవం జరుపుకుంది. గాంధీ భావజాలానికి అనుగుణంగా నాటి పరిస్థితుల నేపథ్యంలో సినిమా తీసినప్పటికీ నేటి సమాజానికి ప్రతిబింబంగా నిలిచిన ఈ చిత్రం గురించి నిర్మాత వాశిరాజు ప్రకాశం మాట్లాడుతూ, ఈ కథని నందమూరి తారకరామారావుకి చెప్పటానికి వెళ్తే ఈ సినిమా తీయవద్దని సలహా ఇచ్చారు. ఆ తర్వాత అక్కినేని నాగేశ్వరరావు దగ్గరికి వెళ్తే, పూలరంగడు సినిమాతో బిజీగా ఉన్నానని చెప్పారు. నిరాశ, నిస్పృహలతో ఉన్న సమయంలో ఈ కథ నచ్చి కె.విశ్వనాథ్ తానే డైరెక్ట్ చేస్తానని చెప్పారు. శోభన్‌బాబు, శారదా, గుమ్మడి,




అల్లురామలింగయ్య, చంద్రమోహన్, అంజలి ఇలా అందరూ ఎంతో సహకారం అందించారు. రచయిత బొల్లిముంత శివరామకృష్ణ అందించిన సాహిత్యం నాటికీ నేటికీ ఒక పాఠ్య గ్రంథమే. చెన్నైలోని అశోకా హోటల్లో జరిగిన ఈ సినిమా శతదినోత్స వానికి నాటి తారలందరూ విశేషంగా తరలి వచ్చి ఓ పెద్ద పండగలా జరగడం ఇప్పటికీ నాకు బాగా గుర్తు అని చెప్పారు.



షామా సండే వైబ్స్ సోషల్ మీడియా వినియోగదారులకు షామా శికందర్ పరిచయం అవసరం లేదు. నెట్టింట నిరంతరం ఏదో ఒక కొత్త ఫోటోషూట్ తో ఈ బ్యూటీ అగ్గి రాజేస్తుంటుంది. అలాంటి ఫోటోషూట్లు ఇటీవల తామరతంపరగా చాలా విడుదలయ్యాయి. ఇవన్నీ నెట్ లో వైరల్ గా దూసుకెళ్లాయి. ఇప్పుడు మరోసారి అలాంటి ఓ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది డస్కీ షామా. తాజాగా షామా శికందర్ తన పప్పీతో పాటు ఆరు బయట జాగింగ్ చేస్తున్న వీడియో అంతర్జాలంలోకి వచ్చింది. ఇందులో షామా చిట్టి పొట్టి నిక్కరులో కనిపించింది. పావురాల గుట్టలో పప్పీతో పాటు పరుగులు పెడుతూ హాయిగా నవ్వేస్తోంది. అలా పరిగెత్తుతున్న షామా కురులు గాల్లో ఎగురుతూ ఏదో తెలియని వైబ్ ని క్రియేట్ చేసాయి. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఏం చేసినా కెరీర్ ఖాళీ: ఈ వీడియోకి చాలా సింపుల్ క్యాప్షన్ ఇచ్చింది. ఆదివారం అడుగులు, ఛేజింగ్ వారాంతపు అనుభూతి! అని వ్యాఖ్యను జోడించింది. గాయని కం నటి షామా శికందర్ ఇంతకుముందు విదేశీ తో ప్రేమలో పడ్డాక నిరంతరం విహారయాత్రల్లో కనిపించింది. అతడితో సహజీవనం.. వరుస ఫోటోషూట్లు ఎప్పటికప్పుడు హాట్ టాపిక్స్ గా మారాయి. షామా ఇటీవలే అమెరికా విహారానికి కూడా వెళ్లింది. 'యే మేరీ లైఫ్ హై' ఫేమ్.. టీవీ నటి షామా అమెరికా.. న్యూయార్క్.. ముంబై అంటూ అన్నిచోట్లా షికార్లతో టచ్ లోనే ఉంటోంది. కాబోయే భర్త జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్ లో ఉన్న ఈ బ్యూటీ వెండితెర ప్రయత్నాల్ని మాత్రం విడిచిపెట్టడం లేదు. షామా తదుపరి ఉత్తరాది టీవీ మూవీ రంగాలతో పాటు సౌత్ సినీపరిశ్రమలపైనా దృష్టి సారించిందని తెలిసింది.

## షామా సండే వైబ్స్



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044